12-1Pg1exHMNWJQE.qxd:12-1Pg1exHMNWJQE.qxd 01/01/01 8:36 AM Page 1

సాహితి
గత వారం జిల్లాపై వివిధ్యతత
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 345 పేజీలు: 12 వెల: 8.00


ఎన్నికల వేళ.. ఆప్‌కు 'కాగ్' షాక్

కార్చిచ్చులో బుగ్గిపాలైన వెయ్యికోట్ల భవనం

9లో

# 10 లక్షల కోట్ల 'గ్రీన్ ఎనర్జీ'

## ● భారీగా రానున్న పెట్టుబడులు ● అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ● సౌర విద్యుదుత్పత్తికి కొత్త ప్రణాళికలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు. మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు. గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంట్‌పై రూ.25 వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్ట్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది. బెంగుళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్‌కు డబ్బు చెల్లిస్తారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూరనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు.

**ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించాలి**

ప్రయాణికులకు సంక్రాంతికి రవాణా సౌకర్యాలకు ఇబ్బంది ఉండకూడదని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించు తీసుకోవాలని ఆదేశించారు. సంక్రాంతికి పెద్దసంఖ్యలో పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు ఎపికి తరలివస్తు >>2



శనివారం కర్నూలు జిల్లా పిన్నాపురం ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న డి.సిఎం పవన్

## గ్రీన్‌కో భూవివాదం పరిష్కరిస్తాం

### ఇంటెగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన డిప్యూటీ సిఎం

### వ్యవసాయానికి పనికిరాని భూముల్లోనే పవర్ ప్రాజక్టు: డి.సిఎం పవన్

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రీన్ ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివాదం చిన్న సమస్యే అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో చిన్నచిన్న సమస్యలు సహజమన్నారు. వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, అటవీ భూములంటూ వచ్చిన వివాదంపై కేబినెట్‌కు నివేదిక ఇస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. కర్నూలు జిల్లా పిన్నా పురం వద్ద ఏర్పాటైన ప్రపంచంలోనే అతి పెద్దదైన పిన్నాపురం గ్రీన్‌కో సోలార్ పవర్ ప్రాజెక్టు పవర్ హౌస్‌ను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ఇక్కడ ఒకే ప్రాంతంలో విండ్ పవర్, సౌర విద్యుత్, హైడల్ పవర్ యూనిట్స్ ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టు విజిట్ చేశామని చెప్పారు. సోలార్, హైడల్, జల విద్యుత్.. పొల్యూషన్‌లేని విద్యుత్ ఇక్కడ తయారవుతుందని అన్నారు. అనిల్ చలంశెట్టి, మహేష్ గ్రీన్‌కో ప్రారంభించారని తెలిపారు. దేశంలో లక్షన్నర కోట్లు పెటుబడి పెట్టారు.

ఎపిలో రూ.30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు.. మరో రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. పిన్నపురంలో రూ.10 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు, ఇంకా 14 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు డిప్యూటీ సిఎం చెప్పారు. అటవీ నిబంధనలు ఉల్లగించారంటే చూడ్డానికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. 2800ఎకరాల్లో1700ఎకరాలు కొన్నారు.. రాళ్లు రప్పలు ఉండి వ్యవసాయానికి పనికి >>2



## కోళ్ల చుట్టూ కోట్లు!

### అధికారులు వద్దంటున్నా నేతల అండదండలు

### వివిధ రాష్ట్రాల నుండి భారీ నగదుతో పందెంరాయుళ్లు

### డెల్టాలో బరుల జోరు, మద్యం, గుండాట, పేకాటదే పైచేయి

### భీమవరం కేంద్రంగా భారీ బరులు

**నరసాపురం,జనవరి 11,ప్రభాతవార్త:** సంక్రాంతి అనేసరికి చట్టం గోదావరి జిల్లాల్లో అటకెక్కుతుంది. కోడి పందాలు, గుండాట, పేకాట, కోతాట, మద్యం విచ్చలవిడితనమంతా ఈ నాలుగు రోజులు కనబడుతుంది. బరులు వేసిన ప్రాంతాల్లో మహిళలు బయటకి రావటానికి భయపడతారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, కోనసీమ, కృష్ణజిల్లా తీరప్రాంతాలలో సంక్రాంతి నాలుగు రోజులు కోళ్ల చుట్టు పందెం కోళ్ల ఎగిరినట్లే కోట్లాది రూపాయలు ఎగిరిపోతాయి. భీమవరం, ఉండి, జిత్తుగ, పాలకోడేరు, వీరవాసరం, నరసాపురం, యలమంచిలి, కలగంపూడి, వెంప, ముత్యాలపల్లి, చినగోల్ల పాలెం, పేరుపాలెం, కాజ ప్రాంతాలలో అత్యధికంగా బరులు వేస్తారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో అనధికారికంగా >>2

### తొక్కిసలాట ఘటన

## క్షతగాత్రులకు చెక్కులు అందించిన టిటిడి చైర్మన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ద్వార దర్శనాల ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీలో జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి, తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు శనివారం రాత్రి పరిహారం చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు తీర్మానించిన విషయం విదితమే. శనివారం రాత్రి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న తీవ్రక్షతగాత్రులైన బాధితులు అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం నరసాపురంకు చెందిన ఎస్,తిమ్మక్కకు 5లక్షలు రూపాయలు, విశాఖ జిల్లా గోపాలపట్నంకు చెందిన పి.ఈశ్వరమ్మకు 5లక్షల రూపా >>2

### గిరిజనుల కోసం ప్రత్యేక

## ఆరోగ్య రథాలు

### ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యసేవల కోసం ప్రత్యేక ఆరోగ్యరథాలు ఏర్పాటు చేసామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, మైనింగ్, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయం విజయవాడ తాడిగడపలో ఆరోగ్య రథం వాహనాలను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంధ్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

2017లో ఎపిఎండిసి ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ముఖ్యమంత్రి >>2



అప్లికేషన్ కోసం, మీకు దగ్గరలో ఉన్న ఎల్ ఐ సి బ్రాంచి ఆఫీసుని సంప్రదించండి లేదా www.licindia.inని సందర్శించండి
మమ్మల్ని ఇక్కడ ఫాలో కండి: LIC India Forever | IRDAI Regn No.: 512

## సంక్రాంతి రద్దీపై అధికారులదే బాధ్యత

### - డిజిపి ఆదేశం

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి ప్రయాణికుల అవసరాలరీత్యా నిరంతరం బస్సులు నడిపి ప్రయాణికులను సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ద్వారకా తిరుమల రావు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖ అధికారులతో సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీపై సమీక్ష నిర్వహించారు. రద్దీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. బస్టాండ్లలో ప్రయాణికులు నిరీక్షించకుండా వెంటనే అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఇందుకోసం అవసరమైన చోట్ల ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తీసుకోవాలని అధికారులను ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఈ క్రమంలో ఫిట్‌నెస్, >>2

### సంక్రాంతి కానుకగా

## రూ. 6,700 కోట్ల బకాయిల విడుదలకు సిఎం ఓకే

### ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిల విడుదలకు ఆదేశం

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శనివారం ఉండవల్లిలో ఆర్థిక శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మరియు పెండింగ్ బిల్లుల విడుదలపై సిఎం చంద్రబాబు దాదాపు 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తము రూ.6,700 కోట్ల విడుదల చెల్లింపునకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు అన్నారు. ఇందులో ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిలు మొత్తము రూ .1300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిపిఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టిడిఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్ బకాయిలు రూ.788 కోట్లు, విద్యుత్ శాఖ రాయితీ బకాయలు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ బకాయిలు రూ .400 కోట్లు, డ్రగ్స్ మరియు మెడిసిన్స్ బకాయిలు రూ .100 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

651 ఎమ్మెస్ఎంఇ లకు మరియు మరో 6000 మంది మైక్రోఎంటర్ప్రెన్యూర్లకు లబ్దిచేకూర్చేవిధంగా రూ. 90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానికి, గన్నవరం ఎయిర్పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతుల కౌలు బకాయిలు రూ .241 కోట్ల చెల్లింపుకు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవైపు రూ.10 లక్షల కోట్ల బకాయిలు మరియు వాటిపై ప్రతిరోజూ వడ్డీ చెల్లించడంతో పాటు మరోరూ1.30 వేల కోట్ల బకాయిల >>2

12-1pg2exHMNWJQE.qxd:12-1pg2exHMNWJQE.qxd 01/01/01 8:30 AM Page 1





శనివారం పెండింగ్ బకాయిల విడుదలపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

# బకాయిల విడుదలకు సిఎం ఓకే

>> ఒత్తిడి ప్రభుత్వంపై ఉందన్నారు. వీటికి తోడు గత ప్రభుత్వం 60: 40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి కేంద్ర వాటాను పొంది రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రూ .6000 కోట్లను కేంద్రానికి జమ చేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు మంచి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.భారీ మొత్తాల్లో బకాయిలు చెల్లింపు ఆయన అంగీకరించడం సంతోషదాయకమన్నారు.

**బకాయిలు విడుదలపై ఎన్జీవో సంఘం హర్షం**

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ మరియు పోలీసుల సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపులకు, దిశిళీ బకాయిలు చెల్లింపులకు ప్రభుత్వం కేటాయింపులు చేయటం, సంక్రాంతి పండుగ ముందు ప్రకటించడం హర్షనియమని ఏపీ ఎన్జీజివో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ తెలిపారు. విబిబిపీ సంఘం ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాలన్నిటినీ పూర్తిగా వివరించిందని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం సంతోషదాయకమని, ఇంకా బకాయిలు పెద్ద ఎత్తున ఉన్నందున ప్రభుత్వం వాటిపై కూడా దృష్టి సారించాలని, పిఆర్సి కమిటీ నియామకం, దీతి ల విడుదల తదితర అంశాలపై కూడా ప్రభుత్వం నుంచి త్వరలోనే సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నామని విబిబిపీ నాయకులు తెలిపారు. తిశిబిలి। బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు.

# కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం

## వచ్చే నెల నుంచి వారికి రూ. 2 లక్షల జీతం

**అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం**

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేబినెట్ హోదా కలిగిన వారికి తీపి కబురు చెప్పింది. కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలను పెంచాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం అందనుంది. వేతనంతో పాటు ఆఫీస్ ఫర్నిచర్ ఏర్పాటుకు వన్ టైమ్ గ్రాంట్‌ను కూడా విడుదల చేయనుంది. అలాగే వ్యక్తిగత సహాయ సిబ్బందిని నియమించుకునేందుకు అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కేబినెట్ హోదాలో ఉన్నవారికి నెలకు మొత్తం రూ. 4.50లక్షలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేబినెట్ ర్యాంక్ ఉన్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 10 లక్షల కోట్ల 'గ్రీన్' ఎనర్జీ

>> న్నారు. సొంత గ్రామాలకు వస్తున్న లక్షలమంది ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రయాణికుల రద్దీతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లోని బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే పండగకు వచ్చే ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ప్రైవేట్, స్కూళ్లు, కాలేజీల బస్సులను తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. తద్వారా ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన అందులో వచ్చిన సూచనపై సమీక్షించి వెంటనే ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. తీవ్ర రద్దీగా ఉన్న రూట్లతో ఈ తరహా బస్సులతో కొంత మేర ప్రజలకు సౌకర్యం కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచనలు చేశారు.

# తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు నేటి నుండి పరిహారం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనం కోసం వచ్చి తిరుపతిలో నాలుగురోజుల క్రిందట జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన పరిహారాన్ని అందించేందుకు టిటిడి చర్యలు చేపట్టింది. దీనిపై శుక్రవారం సాయంత్రం టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు అత్యవసర సమావేశం జరిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతులు విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకుచెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రా పురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారి గ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) కుటుంబసభ్యులకుఈ పరిహారం ఆదివారం అందజేయనున్నారు. ఇందుకు ఛైర్మన్ నాయుడు బోర్డు సభ్యులు విశాఖ,నర్సీపట్నంకెళ్లే బృందంలో జ్యోతులనెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎంఎస్‌రాజు,భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు.కేరళకు వెళ్ళి మృతుల కుటుంబాలకు పరిహారం అందించే కమిటీలో సభ్యులు శ్రీరామ మూర్తి, కృష్ణమూర్తి వైద్యనాదన్, నరేశ్‌కుమార్, శాంతారాం,సుచిత్ర ఎల్లా ఉన్నారు. వీరు ఆయా ప్రాంతాల్లోని మృతుల కుటుంబాలను సందర్శించి, స్థానిక ఎంఎల్‌ఎలతో కలసి ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు చెక్కులను అందిస్తారు. ఈ కమిటీలు టిటిడి విద్యాసంస్థల్లో ఉచిత విద్యను,ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించేందుకు కూడా నివేదికలు తయారుచేస్తారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక ఆరోగ్య రథాలు

>> నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఏపిఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు. వీటి ద్వారా ఆరోగ్య సేవలతో పాటు హెల్త్ చెకప్, కార్డియో, రక్త పరీక్షలు, ఈసీజీ తది తర సేవలు అందించటం జరుగుతుందన్నారు. 201924 మధ్యకాలంలో రాష్ట్రంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ ను నాశనం చేసారన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులను దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ కనీసం ప్రజల ఆరోగ్యంపై పెట్టిన దాఖలాలు లేకుండా పోయాయన్నారు. భవిష్యత్తులో ఎక్కడ అవసరం ఉన్నా ఈ సేవలను కొనసాగిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తొలుత ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్ తో కలిసి రెండు ఆరోగ్య రథం వాహనాలను జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించుకుంది.



శనివారం స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఛైర్మన్ బిఆర్ నాయుడు

# చెక్కులు అందించిన టిటిడి ఛైర్మన్

>> యలు పరిహారం అందించారు. అలాగే గాయాలకు గురై స్విమ్స్‌లో ఉన్న అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలంకు చెందిన కె.నరసమ్మ, పి.రఘు, కె.గణేష్, పి.వెంకటేశ్, చిన్నఅప్పయ్య ఉన్నారు. వీరికి 2లక్షల రూపాయలు పరిహారం చెక్కుల రూపంలో అందజేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు నియమితులైన కమిటీ సభ్యుల రవాణా ఇతర ఖర్చులను స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సొంత నిధులు నుండి చెల్లించనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు షాజహాన్(మదనపల్లి), పులివర్తినాని(చంద్రగిరి), బొజ్జలసుధీర్‌రెడ్డి(శ్రీకాళహస్తి),గాలిభానుప్రకాశ్(నగరి),జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ ,బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదం పరిష్కరిస్తాం

>> రాని భూముల్లో ప్రాజెక్టు నిర్మిస్తున్నారన్నారు. చంద్రబాబు ఐటీ తరువాత గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెట్టారు.. అందులో భాగంగా పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. దేశానికి ప్రతిష్టాత్మకమైనది రెన్యూవల్ ఎనర్జీ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు. దేశానికి రెండున్నర లక్షల పెట్టుబడులు తీసుకురాగలిగారు.. 365 ఎకరాలు కేంద్రం నుంచి అటవీ భూమి కొన్నారు, అందుకు కంపెనీ 365 ఎకరాల భూమి నెల్లూరు జిల్లాలో ఇచ్చారని వెల్లడించారు. 40 ఎకరాల భూమి ఫారెస్టు, రెవెన్యూ మధ్య వివాదం ఉంది.. దీన్ని పరిశీలించడానికి వచ్చానని చెప్పారు. ఆఫీసులో కూర్చొని సమీక్షించడానికి, ఫీల్డ్‌కి వెళ్లి సమీక్షించడానికి తేడా ఉందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇది భారీ ప్రాజెక్టు.. ఇందులో చిన్న చిన్న వయోలేషన్స్ ఉంటే కరెక్షన్ చేయాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. పర్యాటక ప్రాంతంగా, ఎడ్యుకేషన్ టూర్ ప్లేస్‌గా అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద యువతకు ఉపాధి కల్పించే పనులు, రైతులకు ప్రయోజనాలు కల్పించే పనులు యాజమాన్యం చేయాలని తెలిపారు. 43 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు ఇవ్వగలిగేంత విద్యుత్ ఇక్కడ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. కడప, చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమణకు గురవుతున్నాయని.. అటవీశాఖ భూముల ఆక్రమణలపై రెవెన్యూ, అటవీ భూముల వివాదాలపై సమీక్ష చేస్తానని చెప్పారు. కర్నూలు అద్భుతమైన నగరం కావాలని తెలిపారు. అలాగే.. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనంలో సినీనటి నందినిరాయ్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి,మోడలిస్ట్ నందినిరాయ్ శనివారం ఉదయం వైకుంఠద్వార దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. కాగా ఆమె గురువారంరోజే మోకాళ్లపై నడకమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు.

# సాగుతున్న తొక్కిసలాట రగడ!

## ఆరుగురు మృతిపై వీడని అనుమానాలెన్నో?

## రెండు కేసులు నమోదుతో తదుపరి యాక్షన్ ఏమిటో!?

**తిరుపతి, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి తొక్కిసలాట ఘటనకు కారణాలపై విశ్లేషణ మొదలైంది. భారీ సంఖ్యలో 1.20లక్షల వరకు టోకెన్లు ఒకేరోజు 8కేంద్రాల్లో 90కౌంటర్ల ద్వారా జారీచేస్తామని ముందుగానే టిటిడి పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేయడం, 16గంటలు ముందుగానే తిరుపతికి చేరుకున్న తెలుగురాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాల భక్తులకు అవసరమైన మేరకు కొన్ని కేంద్రాల్లో సరైన ఏర్పాట్లుపై, సౌకర్యాల కల్పనలో టిటిడి,పోలీసు,జిల్లాయంత్రాంగం ఘోరవైఫల్యం చెంది ఆరుగురు ప్రాణాలు బలిక బాధ్యులని తరలివచ్చిన భక్తులు నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్‌కు గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్దార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణచేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి .కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యుడని ఆరోపించడం ఎంతవరకు సమంజనం కానీ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్లడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించనుంది. ఈ ఘటనపై ఐదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, 20మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది.

**వీడని అనుమానాలేన్నో!:**

వైకుంఠద్వార దర్శనాలకు తిరుపతిలోని 8ప్రాంతాల్లో సర్వదర్శన టోకెన్లు జారీచేస్తారని టిటిడి పెద్ద ఎత్తున లక్షలాదిరూపాయలు వ్యయంతో ప్రకటనలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఇందులో తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్,ఇందిరా మైదానం, సత్యనారాయణపురం, ఎంఆర్‌పల్లి, బైరాగిపట్టెడ,రామచంద్రపుష్కరిణిలో 90కేంద్రాలు వరకు ఏర్పాటుచేసింది. జనవరి 9వతేదీ ఉదయం 5గంటలకు టోకెన్లుజారీ ప్రారంభిస్తామని ప్రకటనల్లో టిటిడి స్పష్టంగా పేర్కొంది. అలాంటపుడు ముందుగానే టోకెన్లు జారీచేయాలని టిటిడి అధికారులు ఇచ్చిన ఆదేశాల వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే అనుమానాలు ఇప్పుడు తిరుపతి వాసుల్లోనే వ్యక్తమవుతున్నాయి. పైగా 2వేలమంది భక్తులకు సరిపడే బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల సమీపంలో 2,500మందిని నిరీక్షింపజేయడం, గేట్లు ఉన్నఫళంగా తెరవడం తొక్కిసలాటకు కారణాలుగా గుర్తించారు.ఇక శ్రీనివాసంలో తొక్కిసలాటకు సరైన క్యూలైన్ల నియంత్రణ లేకపోవడం కూడా భద్రతవైఫల్యాలు స్పష్టంచేశాయి. పైగా కర్నాటక, తమిళనాడు, కేరళ, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు తిరుపతి ప్రధాన ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఉండే విష్ణునివాసం, అలిపిరి కేంద్రానికి దగ్గరలో భూదేవికాంప్లెక్స్‌లు ఉన్నాయి. మిగిలిన ఐదు కేంద్రాలు కూడా స్థానికులకు (తిరుపతి,తిరుపతి రూరల్, చంద్రగిరి ప్రాంతాల) అందుబాటులో ఉంటాయి. మరీ ఇతర రాష్ట్రాలనుండి అంతపెద్దసంఖ్యలో భక్తులు అక్కడే గుమికూడటం వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే కోణంలో ఇప్పుడు తిరుపతివాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైగా తిరుపతివంటి యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం,నిత్యం విఐపిల తాకిడితో రద్దీగాఉండే చోట పోలీసులకు ఎంతో అనుభవం, అవగాహన ఉండాలి. మరీ టిటిడి చరిత్రలోనే ఇలా ఎన్నడూ జరగని విషాద ఘటన ఈఏడాది అదీ బైరాగిపట్టెడ, శ్రీనివాసంప్రాంతాల్లోని కౌంటర్ల వద్ద చోటుచేసుకోవడం మాత్రం అనుమానాలెన్నో లేకపోలేదనేది తిరుపతివాసుల వాదన.

# కోళ్ల చుట్టూ కోట్లు!

>> కోడిపందాలు నడుస్తున్నాయి.జనవరి 10 నుండి జనవరి 18వ తేది వరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజోలు,అమలాపురం,రాజమండ్రి వరకు ఎక్కడ వసతి గృహాలు ఖాళీలేవంటే పరిస్థితి ఊహించవచ్చు.మధ్యం వ్యాపారం ఎంత జోరుగా సాగుతుందో కోడి పందాలలో నగదు కూడా అంత జోరుగా చేతులు మారుతుంది.పారిశ్రామిక వేత్తలు,ఐటి నిపుణులు, రియల్‌టర్లు, బడా రాజకీయ ప్రముఖులు బెంగళూరు, హైదరాబాద్, ముంబాయి, పూణె, చెన్నై తదితర ప్రధాన నగరాల నుండి ఇప్పటికే ఈ ప్రాంతానికి చేరుకున్నారు. ఎక్కడ పెద్దపెద్ద బరులు వేస్తున్నారు దాని వెనుకనున్న నాయకులు ఎవరు, ఏ బరిలో ఏ జాతి కోడి ఎక్కువుగా పందెం కొడుతుంది వంటి సమాచారాన్ని వేగుల ద్వారా సేకరిస్తున్నారు. బరుల వరకు నిర్వాహకులు పెద్దాయనను పట్టుకుని శెటిల్‌మెంట్లు చేసుకుని మీకిది మాకిది అనే పద్ధతిలో వ్యవహారాన్ని నడుపుతున్నారు. డిపార్టుమెంట్, మీడియా, పెద్దలు అనే పీఠికల క్రింద ఖర్చులను కూడా లక్షల్లో చూపిస్తున్నారు.మరోవైపు కలెక్టర్లు,ఎస్పీలు పందాలు ఇచ్చేంత వరకు కోడి పందాలు ఎక్కడ ఎవరు నిర్వహించిన కటకటాలేనని ప్రచారాన్ని ఊదరగొడుతున్నారు. మరోవైపు పందాలకు సిద్ధమవుతున్నావారు తమ వద్దనున్న కోడి జాతులను యూట్యూబ్ ద్వారా, వాట్సాప్‌ల ద్వారా భారీ ప్రచారానికి దిగుతున్నారు.డెల్టాలలో పుంజులను బాగామేపి పందానికి సిద్ధపర్చే వ్యాపారులు దాదాపు రెండువందలు పైగా ఉన్నారు.నెమలి,డేగా,పచ్చ వంటి రకాలను వివరిస్తూ ఫోటోలు పెడుతున్నారు. కొంతమంది కొబ్బరి తోటల్లో మోడల్ బరులు తయారుచేసి పందెం కోళ్లను సిద్ధపర్చి ట్రైలర్ వీడియోలనుకూడా విడుదల చేస్తున్నారు. ప్రభుత్వపరంగా నిశబ్ధ చట్ట భోగి నుండి కనుమ వరకు కనీసం ఐదు రోజులు మంజూరుచేసేలా చూడాలని పందాలను నిర్వహించేవారితో పాటు ముఖ్య నేతలు కూడా ప్రభుత్వ పెద్దల వద్ద అర్జీపెట్టుకున్నట్లు సమాచారం.గతంలో కోడిపందాలను ఎట్టి పరిస్థితిలోను నిర్వహించనీయకుండా కఠిన చర్యలు తీసుకునేలా రంగం సిద్ధంచేసిన తీరా పండుగ రోజు వచ్చేసరికి కోడే గెలిచింది పందెగాళ్లదే పైచేయి అనే టాక్ కూడా రాకోపోలేదు.అందుకే కోడి పందాలు ఎట్టి పరిస్థితులోను గోదావరి జిల్లాల్లో గన్‌షాట్‌గా జరుగుతాయనే నమ్మకం నిర్వహకులలో బలంగా నాటుకుపోయింది. అందుకే ముఖ్యమైన బరులు కోటి అరకోటి పైనే పలుకుతున్నాయి.బరి చుట్టూ ముగ్గువేసే ముందే బరిబయట ఎవరెవరిని ముగ్గులోకి తేవాలి.ఎవరిని డబ్బు మబ్బులో పెట్టాలి అనే విషయాలను గ్రూపు మీటింగ్‌లలో చర్చిస్తున్నారు.కూటమి సర్కారు కూడా కోడి కూతకు సై అనక తప్పదని ఇందుకు ఇచ్చుకోవల్సింది పుచ్చుకోవల్సింది తప్ప అడ్డుకోవల్సింది ఏమి లేదనేది జగమెరిగిన సత్యం. డెల్టాలో కోడి పందాలు ఆడేందుకు ఇప్పటికే కోళ్లను బాదం,జీడిపప్పు తదితర డ్రై ఫ్రూట్స్‌తో ఏపుగా మేపి ఉంచారు.అదృష్టం ఉన్నది గూటికి పందెం కొట్టలేనిది పకోడికి వెళ్లక తప్పదు. ఒక్కో పుంజు జాతి రకాన్ని బట్టి లక్ష నుండి రెండు లక్షల వరకు పలుకుతున్నాయి.

అయితే పందెం కొట్టే పుంజులను కొంతమంది ఆయా బరులను బట్టి పందానికి ఇంత అనే పద్ధతిలో గంటల మీద అద్దెకు కూడా ఇస్తున్నారు. ఇటీవల గోదావరి జిల్లాలలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పందెం కోళ్ల బరులపై రైడ్ చేయడంతో వందలాది కోళ్లు కూడా దొరికిపోవడం అవి కోర్టుకు హాజరపరచడం జరిగింది.అలాగే ముత్యాలపల్లి ప్రాంతంలో వందల సంఖ్యలో కోళ్ళు ఉన్న స్థావరంపై అగ్నికీలాలు వ్యాపించి మాడిపోయాయి.ఇలా పందెం కోళ్ళకు కూడా తీవ్ర డిమాండ్ పెరిగింది. దీంతో వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.సంక్రాంతి పేరుతో సాంప్రదాయం ముసుగులో జరిగే ఈ కోడిపందాలు వందల కుటుంబాల్లో కన్నీళ్ళు కొన్ని కుటుంబాల్లో కాసులు కురిపిస్తాయి.ఈ క్రీడలో రక్తం చిందించి కన్ను మూసేది,కాలం తీరేది బరిలో వీరోచితంగా పోరాడే కోడి పుంజే!

# రాంబిల్లిలో సోలార్ ప్యానల్స్ తయారీ ప్రాజెక్టు



**విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రముఖ కంపెనీలు క్యు కడుతున్నాయి. ఇప్పటికే నక్కపల్లి, పూడిమడక తదితర ప్రాంతాలలో లక్ష 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులకు ఇటీవల ప్రధాని శంకుస్థాపన చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పరిశ్రమ ఎలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమవుతోంది. రాంబిల్లిలో సోలార్ పవర్ ప్యానల్స్, బ్యాటరీల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ఆసక్తి చూపింది. సుమారు 1500 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. వినేపద్యంలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ శనివారం రాంబిల్లి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అని లంబానికి ఘనంగా స్వాగతం పలికి పరిశ్రమ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చానల్స్ తయారీ తర్వాత వాటిని వివిధ ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన రవాణా సౌకర్యాలు, నీటి లభ్యత తదితర అంశాల గురించి అనిల్ అంబానీ సుదర్శన్ విజయ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.



శనివారం తిరుపతిలో సప్తగిరుల ప్రదక్షిణ చేపట్టిన జస్టిస్ కృష్ణమోహన్, డా.గజల్ శ్రీనివాస్, నేపాల్ స్వామీజి రామకృష్ణ స్వామి తదితరులు

# సప్తగిరుల ప్రదక్షిణ గొప్పస్ఫూర్తిదాయకం

## ఒక చరిత్రాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమం: జస్టిస్ కృష్ణమోహన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలసప్తగిరుల ప్రదక్షిణ గొప్ప భక్తిస్ఫూర్తిదాయక కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. గోవింద భక్తుల ఆధ్వర్యంలో తిరుపతి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తలపెట్టిన 216 కిలోమీటర్ల వ్యాప్తి కలిగినదివ్యమైన 'తిరుమల సప్తగిరిప్రదక్షిణ' వాహనయాత్రను హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ కృష్ణ మోహన్ శనివారం తిరుపతిలో ప్రారంభించారు. తిరుమల వైభవం, సనాతన ధర్మవికాసం కోసం జనవరి11న శనివారం ఉదయం 6.30గంటలకు అలిపిరి సమీపంలోని భారతీయ విద్యాభవన్ ప్రాంగణం ఈ ప్రదక్షిణ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర శ్రీనివాసమంగాపురం, భాకరాపేట, నెమలిగుండ్ల, దేవరకొండ, నందునితండా, కొల్లాపూర్, తాళ్ళపాక, ఊటుకూరు, కపిలేశ్వరస్వామి ఆలయం అలిపిరి మీదుగా భారతీయ విద్యాభవన్ ప్రాంగణానికి సాయంత్రం 6గంటలకు చేరుకుంది. సప్తగిరుల హారతితో ముగిసింది. 'సేవ్‌టెంపుల్స్' భారత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్‌శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యక్షేత్రాలకు నీరాజనం, శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ నిర్వహణ ఉంటాయన్నారు. యాత్రలో భక్తులకు భోజన సదుపాయం, మంచినీటి సదుపాయాలు ఏర్పాటుచేసినట్లు సింహయాజస్వామి తెలిపారు. ఈ సప్తగిరుల ప్రదక్షణ ద్వారా ఆధ్యాత్మికశక్తి పెరుగుతుందని నేపాల్‌నుండి వచ్చిన జగద్గురువు రామకృష్ణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జర్ఖండ్, రాజస్థాన్, ఢిల్లీల నుండి వచ్చిన వందలాదిమంది ఆధ్యాత్మిక వేత్తలు,భక్తులు పాల్గొన్నారు.

# బాధ్యత

>> మంచి కండిషన్ ఉన్న బస్సులనే ఇందుకు వినియోగించాలని ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ఆర్టీసీలో ఉన్న అన్ని బస్సులను రోడ్డెక్కించి సిబ్బంది సహకారంతో నిరంతరం బస్సులు నడపాలన్నారు. మరోవైపు రోడ్లు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు ద్వారకా తిరుమల రావు సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.6.34, చతుర్దశి తె.5.03
మృగశిర ఉ.11.24
వర్జ్యం : రా.7.31-9.04
దు.ఉ.సా.4.25-5.10
శుభసమయం: ఉ.7.00-8.00, సా.6.00-6.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మానవతా దృక్పథంతో శక్తికి మించి ఒకరికి సహాయం చేస్తారు. కుటుంబసభ్యుల సహాయం అందుతుంది.

**వృషభం :** జీవితం మూనపోసినా విధంగా సాగుతోందని భావిస్తారు. ఋణవత్తిడుల నుండి బయటపడతారు.

**మిథునం:** భూవివాదంలో కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**కర్కాటకం :** సన్నిహితులు, సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార మవుతాయి. విలువైన వస్తువులు సేకరణ.

**సింహం:** దూరపు బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహనాల విషయంలో మెలకువ అవసరం.

**కన్య :** కుటుంబ, ఆరోగ్య సమస్యలు కొంత ఉపశమిస్తాయి. ఆలోచనలు కార్యరూపం ఇస్తారు.

**తుల :** ముఖ్యమైన పనులు సన్నిహితుల సహకారంతో పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**వృశ్చికం:** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుండి ధనలాభం.

**ధనుస్సు:** నూతన ఒప్పందాలు చేసుకోగలుగుతారు. సంతృప్తికరమైన ఫలితాలను సాధించలేకపోతారు.

**మకరం:** ఎదుటివారు మీరు చెప్పేది ఆసాంతం వినకుండా మీ మీద నిందలు వేయడం అసహనానికి గురిచేస్తుంది.

**కుంభం:** ఊహించని సమస్యలు తప్పకపోవచ్చు. కీలక నిర్ణయాలలో ముఖ్యులు సలహాలు పాటిస్తారు.

**మీనం :** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

11-1Pg3exHMNWJQE.qxd:11-1Pg3exHMNWJQE.qxd 01/01/01 7:54 AM Page 1





శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళలర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## రాష్ట్ర మంతటా వడ్డె ఓబన్న జయంతి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో శనివారం వడ్డె ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డె ఓబన్న సన్నిహితుడుగా ఉన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రేనాటి వీరుడు ఓబన్న చరిత్ర నేటితరాలకు తెలపాలని అన్నారు. బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా వడ్డే ఓబన్న పోరాడారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నల్లమల కేంద్రంగా గెరిల్లా పద్ధతుల్లో బ్రిటీష్ వారిపై ఆయన పోరాటం చేశారు. కర్నూలు శివారులోని జగన్నాథ కొండపై పట్టుబడి 39 యేళ్లకే వడ్డె ఓబన్న అమరత్వం పొందారు.

# పై స్థాయిల్లో ఉన్నవారు మంచిని పాటిస్తే మిగిలిన వారికి అది ప్రేరణ

## నేడు పీ4 కాన్సెప్ట్ పేపర్ విడుదల: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు మంచిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టా గోష్టి నిర్వహించారు. తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను అందుకే మా ఊరికి ప్రతీ సంక్రాంతికి వెళ్తున్నా అని చెప్పారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమ ం తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడు కోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ విధానం ప్రోత్సహించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తామని అన్నారు. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామన్నారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగానూ హ్యాపీ సండే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామ స్థాయిల్లోనూ ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం



## వైకుంఠద్వాదశిన శాస్త్రోక్తంగా చక్రస్నానం

### పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వాదశి పర్వదినాన శనివారం ఉదయం తిరుమలలో పుష్కరిణిలో చక్రధారుడి చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్న జియ్యర్‌స్వామి పఠించారు.

చక్రస్నాన సమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆల య డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

# రేనాటి యుద్ధవీరుడు ఓబన్న

## ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

### ఆర్టీసీ హౌస్‌లో ఓబన్న జయంతి

**సచివాలయం, జనవరి 11 ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలోని ఆర్టీసీ హౌస్‌లో రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని సంస్థ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం మాట్లాడుతూ రేనాటి యుద్ధ వీరుడు శ్రీ ఓబన్న గొప్పతనం అందరూ తెలుసుకో వాలన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటీషు వారి పాలనకు ఎదురు తిరిగి శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడుగా చరిత్రలో నిలిచారన్నారు. యుద్ధ వీరుని చరిత్ర ఈ సందర్భంగా గుర్తు చేసుకొని నివాళులు అర్పించడం మన స్వాతంత్ర్య వీరులకు మనమిచ్చే గౌరవంగా భావించాలన్నారు. డిప్యూటి సిపిఎం (హెచ్ఆర్‌డి) కుమారి సాంబ్రాజ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ మధు, అసిసెంట్ మెకానికల్ ఇంజనీర్ మధు, పిఒ (హెచ్ఆర్‌డి) మాణిక్యం, ఆర్టీసీఉన్నతాధికారులు, హెచ్ఒడిలు, సూపర్ వైజర్లు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, సిబ్బంది తదితరలు పాల్గొని ఓబన్న చిత్ర పటానికిపూలమాలలువేసి నివాళులు అర్పించారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టేలా మోడీ పాలన

## పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జనవరి11.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రజలు, దళితులు, రాజ్యాంగాన్ని అవమానం, నాశనం చేసేలా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఆమె ప్రధాని మోదీ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను ఇబ్బంది పెట్టేలా పాలన సాగిస్తుందన్నారు. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బీజేపీకే సపోర్టు చేస్తుందన్నారు షర్మిల. బీజేపీ పార్టీ చంద్రబాబు, జగన్ పవన్ చేతుల్లో ఉంద న్నారు. బీజేపీ ఇంత రాక్షస పాలన చేస్తున్నా ఈ మూడు పార్టీలు వారికే మద్దతు ఇవ్వడాన్ని మండి పడ్డారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీ తప్పితేమిగతా పార్టీల నేతలంతా హాజర య్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. జై బాపూజీ, జై భీమ్.. జై సంవిధాన్ పేరిట కాంగ్రెస్ పార్టీ కొత్త క్యాంపెయిన్ మొదలుపెట్టిందన్నారు. అందుకే



కాంగ్రెస్ పార్టీ అందరి మద్దతు కూడగట్టి ప్రెసిడెంట్‌కు తీర్మానం పంపాలని నిర్ణయించిందన్నారు. బీజేపీ కచ్చితంగా క్షమాపణలు చెప్పే విధంగా ఒక రిజెల్యూషన్ తీసుకురావాలని నిర్ణయించిందన్నారు.

## రెండవరోజూ వైకుంఠద్వాదశిన పరిమితంగానే విఐపిలకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాల్లో రెండవరోజు ద్వాదశిన శనివారం ఉదయం పరిమితంగానే ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు కల్పించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా రావడంతో వారితోబాటు మరో ఐదుమందికి వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. శనివారం ఉదయం ఏపి హైకోర్టు జడ్జి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, తెలంగాణా హైకోర్టు జడ్జి జస్టిస్ నంద, బిజెపి మాజీ ఎంపి లక్ష్మణ్, ఎంఎల్ఎ కన్నబాబు, విశాఖ డిఐజి గోపీనాథ్‌జెట్టీ, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, విశాఖ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తదితరులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కాగా వైకుంఠ ఏకాదశిన తొలిరోజు అర్ధరాత్రివరకు 60,094మంది



భక్తులకు దర్శనం చేయించారు. హుండీ ఆదాయం 2.45కోట్లు చేకూరింది. ఇదిలా ఉండగా వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టిక్కెట్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది.

ఇక ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# పల్లెల్లో కానరాని సంక్రాంతి సంబరాలు

## కనుమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలు

### వ్యసాయపనుల్లో రైతులు



**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి శోభ కనుమరుగవు తోంది. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా రెండు నెలలు ముసురుతో రైతులకు వ్యధలే మిగిల్చాయి. వ్యవసాయానికి పెట్టుబడుల సమయంలో ఆదు కునే బ్యాంకులు పాత బకాయిలు చెల్లించలేదని కొత్త అప్పుకు నో అంటున్నారు. పట్టణాల్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఏదైనా తాకట్టు పెడదామన్నా ఏమి లేకపోవటంతో పెట్టుబడుల కోసం తల్లడిల్లుతున్నారు. దాంతో సంక్రాంతి సంబరాలు మొక్కుబడిగా మారాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు ఎప్పటి కప్పుడు ప్రజల అవసరాల్ని తీర్చటంలో సత్ఫలితాలనిస్తున్నాయి.

**సంప్రదాయాలు కాపాడటానికి ప్రభుత్వం కృషి:** సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న తలంపుతో ఎప్పటి కప్పుడు పాలకులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. పండుగ నాటికి ఇంటినిండా ధాన్యం, కొత్త అల్లుళ్ల సందళ్ళ, భోగిపళ్ల చిన్నారుల హడావిడ ఇది ఒక నాటి సందడి. కానీ నేడు పెట్టుబడుల కోసం వెంపర్లాట, ఆర్థిక సంక్షోభం, అప్పులు మది నిండా వెతలతో పండగ సందళ్లు కనుమరుగవు తున్నాయి. ఒకప్పుడు ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఉండగా, నేడు దిగుబడులు తగ్గి ఉన్న ధాన్యాన్ని రైతులు కల్లాల్లో అయిన కాడికి అమ్ముకుంటున్నారు. ఒకనాడు రైతుల గాదెల నిండా ధాన్యం, కళ్లలో ఆనందం ఉండేది. కానీ నేడు ఇవేమీ లేవు. తాము వేసిన పంటలు చేతికి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ఇక సంప్రదాయాల సంగతంటారా ఊరంతా సంక్రాంతి..కాబట్టి తాము కూడా చేస్తున్నామని మాత్రమే చెబుతున్నారు. పిండి వంటల తయారీకి సైతం అధికశాతం మహిళలు మొగ్గు చూపడం లేదు.

**కానరాని డూ డూ బసవన్నలు:** డూడూ బసవన్నల గంగిరెద్దుల గజ్జెలసవ్వడులు, హరిదాసులు హరి నామస్మరణ, ఆశీర్వచనాలు కనుమరుగయ్యాయి. గంగిరెద్దు మేళం నేటి యువతకు అపు రూప దృశ్యంగా మారింది. సంక్రాంతి పట్టిన నేల నుంచి ఇళ్ల ముంగిట ఉండే ముగ్గుల హడావిడి నేడు ముగ్గులపోటీలకు పరి మితమై పోయింది. దీనికి తోడు చాలామంది ఇళ్లముందు కనీసం కొద్దిపాటి ఖాళీస్థలాలు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ముగ్గులు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో యువకుల సందడి అంతా ఇంతా కాదు. పోటీ ప్రపం చంలో గ్రామీణ యువకులు సైతం అధిక సంఖ్యలో ఉద్యోగాల పేరిట ఇతర ప్రాంతాల్లో ఉండడంతో వారు పండక్కి ఇంటికి రావ డమే ఓపెద్ద పండుగగా భావించే పరిస్థితులొచ్చాయి. సంక్రాంతి సంబరాలంటూ స్వచ్ఛంద సంస్థలు పోటీలు పెట్టడం తప్ప గ్రామాల్లో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా మారిపో యారు. అయితే ఏడాది ప్రారంభం కాబట్టి తొలి పండుగ రోజుల్లో పట్టణాల్లో ఉద్యోగాలు చేసేవారు పండుగ రోజు తమ స్వంత గ్రామాలకు వచ్చి సంబరాలు చేసుకునే వారు. ఇది మాత్రం ఇప్పటికీ కొనసాగడం సంతోషించదగ్గ విషయం అని చెప్పవచ్చును.

**కోడి పందేల సందడి ఒకప్పటి మాట:** ఒకప్పుడు కోడి పందేలు కేవలం పండుగ మూడు రోజులు మాత్రమే రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒకచోట సంప్రదాయబద్ధంగా ఉండేవి. క్రమంగా కోడిపందేలతో పాటు పేకాట కూడా తోడవడంతో ఇవి వ్యసనంగా మారి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులేర్పడ్డాయి. ప్రస్తుతం వ్యసన పరులు కోడిపందేల నిర్వహణ బరిలో పనిలేకుండా ఎక్కడ అవకాశముంటే అక్కడ నిర్వహిస్తూ తమ పని తాము తాఫీగా చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో సంక్రాంతి పండుగ గత వైభవాన్ని క్రమేపీ కోల్పోతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.



## ఆకట్టుకున్న శోభారాజ్ అన్నమయ్య సంకీర్తనలు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శనివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాన నాదనీరాజనం వేదికపై శ్రీవేం కటేశ్వర స్వామికి ప్రముఖ గాయని డాక్టర్ శోభారాజ్ అన్నమయ్యకీర్తనలు ఆలపించారు. వేలాది మంది భక్తులు ఎంతో భక్తిభావంతో, ఆధ్యా త్మికతతో ఈ కీర్తనలు ఆలకించారు. డాక్టర్ శోభారాజ్ తన శిష్యులతో కలసి ద్వాదశిన రెండు అన్నమయ్య కీర్తనలు స్వామివారి సహస్రదీపాలంకార సేవలో ఆలపించారు.

## ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయుల విరాళాల చెక్ అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణసంస్థ ఛైర్మన్ ఎం.జనార్ధన్ ఈ 10లక్షల రూపాయల చెక్కును టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు.



# 13నుంచి మరో విశాఖ వందేభారత్‌కు 16బోగీలు

## సిట్టింగ్ సామర్థ్యం 1,128కి పెంపు

**గుంతకల్లురైల్వే, జనవరి 11,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి లభిస్తున్న ఆదరణ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నంల మధ్య తిరిగే మరో నెంబర్ 20707/08వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 12నుంచి అదనంగా మరో ఏడు చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో కలిపి మొత్తం 16బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైలు సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2024మార్చి 12న విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఈరైలు 7చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలను కలిపి మొత్తం 8బోగీలలో 530మంది ప్రయాణికుల సామర్థ్యంతో నడుస్తున్న ఈ రైలు కెపాసిటీని మరో ఎనిమిది బోగీలతో పెంచి 1,128మంది ప్రయాణికులకు అందుబాటులో రానున్నాయి. ఈ రైళ్లకు ఈ నెల 13నుంచి 16బోగీలతో మొత్తం 1,128మంది ప్రయాణికులు రెట్టింపు సామర్థ్యంతో సేవలు అందుబాటులో రానున్నాయి.

# ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రైళ్లు, స్టేషన్లు..

**గుంతకల్లు రైల్వే,జనవరి 11,ప్రభాతవార్త:** ప్రస్తుత సంక్రాంతి పండుగ సీజన్‌లో రైల్వేస్టేషన్లు, రైళ్లు ప్రయాణీకుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. అదనపు రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే అనేక చర్యలు చేపట్టింది. జనవరి నెలలో 366సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్లలో ఎక్కువ భారం ఫీక్ హాలిడే సీజన్‌లో నడపబడు తున్నాయి. ఈ రైళ్లు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండ ఇతర ప్రసిద్ధ గమ్యస్థానాలకు కూడా నడపబడతాయి. ఈ రైలు సర్వీసులలో ఇందులో రిజర్వ్‌డ్ బోగీలు, అన్‌రిజర్వ్‌డ్ వివిధ కోచ్‌ల మిశ్రమ కూర్పుతో అన్ని విభాగాల ప్రయాణికుల సేవలు అందిస్తాయి. నర్సాపూర్, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకా కుళం, మచిలీపట్నం, తిరుపతి, బెర్హంపూర్, జైపూర్, గోరఖ్‌పూర్, కటక్, మదురై, అ రిసికెర మొదలైన ప్రసిద్ధ గమ్యస్థానాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. అదనంగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వరంగల్‌కు నడుప బడుతున్నాయి. ఇతర జోన్‌ల ప్రదేశాలైన షాలిమార్, సంబల్‌పూర్, బరౌని, విశాఖపట్నం మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారం భోత్సవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ స్టేషన్ నుండి నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం స్టేషన్ల వైపు 59ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. ఇందులో 16 జనసాధారణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం తిరిగి చర్లపల్లి వరకు సాధారణ



కోచ్‌లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి. పండుగ సీజన్‌లో చేపట్టిన ప్రత్యేక చర్యలు టిక్కెట్ల పంపిణీని బలోపేతం చేయడానికి, 05 ప్రధాన స్టేషన్లలో అదనపు కౌంటరుల ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అన్ని ప్రధాన స్టేషన్లలో ఎటివిఎం ఫెసిలిటేటర్లను అందుబాటులోకి తీసుకురా వడమైనది. స్టేషన్లలో రద్దీని నిరంతరం పర్యవేక్షించడం కోసం డివిజనల్ కమర్షియల్ కంట్రోల్లో మానిటరింగ్ సెల్లు 24గంటలు పని చేస్తున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే రైళ్లు బయలుదేరే సమయాల్లో/రైళ్లు నడిచే సమయాల్లో రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధాన స్థేషన్లలో అధికారులను నియమించడం జరిగింది. జనరల్ కోచ్‌లలోకి ప్రయాణికులు సజావుగా ప్రవేశం చడాన్ని నియంత్రించడానికి మరియు రిజర్వ్ చేయబడిన కోచ్‌లలోకి అనధికార ప్రయాణికుల ప్రవేశాన్ని నియంత్రించడానికి అధిక రద్దీ ఉండే రైళ్ల దగ్గర సెక్షన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్/టిక్కెట్ చెకింగ్ సిబ్బంది, ఆర్‌పిఎఫ్ సిబ్బందితో అందుబాటులో ఉంటారు. స్టేషన్లలో ఇతర డిస్‌ప్లే బోర్డులతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తరచుగా ప్రకటనలు చేయబడుతున్నాయి. నడపబడుతున్న ప్రత్యేక రైళ్ల గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు సంబంధిత గమ్యస్థా నాలకు అందుబాటులో ఉన్న రైళ్లకు సంబంధించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు ప్రధాన స్టేషన్లలో ఎంక్వైరీ కమ్ ఫెసిలిటేషన్ కౌంటర్లు నిర్వహించబడుతున్నాయి. రైళ్ల ప్లాట్ ఫారం కేటాయిం పునకు(నామినేషన్‌కు) సంబంధించి ఆపరేటింగ్ విభాగంతో జన సమూహ నిర్వహణ కోసం భద్రతా విభాగంతో సన్నిహిత సమన్వయం నిర్వహించబడుతోంది.

# మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వం: సినీగేయ రచయిత రసరాజు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** మనిషిని మేల్కొల్పేదే అసలైన కవినిని సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. శనివారం సాయంత్రం విజయవాడ పుస్తకం మహోత్సవం చెరుకూరు రామోజీరావు సాహిత్య వేదికపై నవ మల్లె తీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నంసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రసరాజు పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ కవి ఒక వాక్యానికి జన్మనిచ్చేందుచేందుకు పునర్జన్మనెత్తుతాడన్నారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డాక్టర్ గుమ్మా సాంబశివరావు నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పద బంధాలను కని పెట్టాడన్నారు. సభాధ్యక్షులు ఘంటా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆధునిక కవిత్వంలో సరికొండ ఒక కొత్త వాక్యం అన్నారు. విరసం బాధ్యులు అరసవల్లి కృష్ణ మాట్లా డుతూ నరసింహారాజు తన కవిత్వంతో సమాజంలో ఒక అరుణ పతాకం ఎగరేసారన్నారు. కార్యక్రమంలో పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, రిటైర్డ్ తహసిల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు. సరికొండ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతి జూపార్కు రోడ్డులో టిటిడి ఉద్యోగిపై చిరుత దాడి

### బాధితుడికి స్విమ్స్‌లో చికిత్స

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి-తిరుమలలో విస్తరించిన శేషాచలం అటవీ ప్రాంతంలో చిరుతల సంచారం జోరుగా సాగు



తుండటం, తరచూ జనంపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం మధ్యాహ్నం టిటిడి ఉద్యోగి మునికుమార్ ద్విచక్రవాహనంపై మధ్యాహ్నం ప్రాంతంలో జూపార్కురోడ్డులో వస్తుండగా ఉన్నట్లుండి చిరుతపులి దాడిచేసింది. అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కాగా బాదితుడు టిటిడి తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రిలో సిబ్బంది కావడంతో మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. చిరుత దాడి ఘటనపై అటవీశాఖ అధికారులు అప్రమత్తమై ఆ పరిసరాల్లో జనానికి హెచ్చరికలు చేశారు. గత కొంతకాలంగా చిరుతపులి తిరుపతి ఎస్వీయూని వర్సిటీ, వేదిక్ వర్సిటీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.

# మిల్లర్ల చేతిలో నలుగుతున్న 'బియ్యం'!

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

“జాలరి వలలో చేపవునీవే గానుగాడులో చెరుకువు నీవే” శ్రీశ్రీ అన్నట్లు రైసుమిల్లర్ల మరలో ఉభయతెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, మిల్లర్ల ద్వారా వినియోగదారులు నలిగిపోతున్నారు. రైసుమిల్లర్లు “తోకే కుక్కను ఆడించినట్లు” మన పాలకులను ఆడిస్తున్నారు. అన్నపూర్ణ వంటి తెలుగుగడ్డపై ఆకాశాన్ని అంటేలా బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ధాన్యం దిగుబడి ఏటామూడుకోట్ల మెట్రిక్ టన్నులకుపైగా పెరిగిన బియ్యం ధరలు మార్కెట్లో కిలోకు రూ.60కిపైగానే చేరుకొని సామాన్యుడు నోట్లోకి ఐదు వేళ్ల వెళ్లని దుస్థితి నెలకొంది. మిల్లర్లు,నల్లబజారు వ్యాపారులు చేతులు కలిపి ఓవైపు బ్లాక్‌దందాతో బియ్యం కొరత సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రభుత్వాలు కూడా బియ్యం ఎగుమతికి అనుమతులు ఇవ్వడంతో అక్రమంగా సక్రమంగా సరిహద్దులు దాటుతునే స్థానిక మార్కెట్‌లో బియ్యంధరలు పెరుగుతున్నాయి. బియ్యం అక్రమరవాణా అడ్డుకొంటున్నామని అడపదడపా బిల్డప్ ఇవ్వడానికి “అరహో సొంబా..! సీజ్ ద షిప్”అంటూ ప్రజలకు వినిపించేలా గట్టిగా అరుస్తారు. ఆ వెనువెంటనే మన్నోల్లే వదిలేసిన అంటూ బుల్లిపెట్టెతో అధికారులు చెప్పేట్టే చేసేస్తారు. బ్యాంకు గ్యారెంటీ, బాండు పేపర్లు అంటూ ధాన్యం కేటాయింపుకు ఏవేవో నిబంధనలు పెడుతూ ప్రచార హంగామాచేసే పారదర్శకత ప్రమాణాలు పాటిస్తున్నామనే విన్యాసాలు చేస్తారు. మిల్లర్ల భరతం పడుతున్నారని ఉభయరాష్ట్రాల పాలకులు మభ్యపెడుతారు. మిల్లర్లనుంచి బకాయి ఒక్క గింజా వసూలు చేయకుండానే తోక ముడుస్తారు. కాకినాడ పోర్టులో బియ్యం కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ మంత్రి, ఆయన సమీపబంధువు కేసులు నమోదు చేశారు. బియ్యం అక్రమరవాణాపై ఉక్కుపాదం మోపుతానని సంతోషం ఎక్కువ కాలం నిలువకుండా స్టెల్లా ఎల్-1 పనమానౌకలో గుర్తించిన పిడిఎస్‌బియ్యం అధికారపార్టీ నేతలదే అని తేలడంతో మౌనంగా విశాఖ పోర్టునుంచి వెనక్కి మళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్టునుంచి విదేశాలకు అక్రమబియ్యం రవాణా అడ్డుకోవడంలో ప్రభుత్వాలు ఎన్నిమారినా అడ్డుపడటంలేదు. మిల్లర్లను గాడిపెడుదామని భావించిన పాలకులు చివరకు మిల్లర్లదారిలోకి మళ్లుతున్నారు. తెలంగాణలో మిల్లర్ల అక్రమాలను కట్టడి చేయడానికి పదిశాతం బ్యాంకు గ్యారెంటీ బాండుపేపర్లు అంటూ ఏదోఏదో నిబంధనలు పెట్టారు చివరకు రాజకీయాలు ఇతరత్రా కారణాలతో కేవలం బాండు పేపర్‌తీసుకొనిమిల్లులకు ధాన్యం కేటాయించారు. తెలంగాణ వ్యాప్తంగా రైసుమిల్లు యజమానులు ధాన్యంతో నిర్లజ్జగా సర్కారుధాన్యంతో దందా చేస్తున్నారు. తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్



కుమార్‌రెడ్డి కస్టమ్‌మిల్లింగ్ అక్రమాలను అరికట్టడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా క్షేత్రస్థాయి అధికారులు, రైసుమిల్లర్లు పాల కులను బురిడి కొట్టిస్తున్నారు. నల్లబజారులోకి వచ్చి ప్రభుత్వం మాపై చర్యలుతీసుకొనే దమ్ముఉందా అనే చులకన భావంతో రైసుమిల్లర్లు రెచ్చిపోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మిరాసిపల్లి గుట్టల్లో ధాన్యం అక్రమంగా నిల్వచేసిన డంపు సంఘటన మరవక ముందే నిజామాబాద్ జిల్లాలో హరిత ఆగ్రోస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం పక్కదారి పట్టించిన వైనం వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిజామాబాద్ నగరంలోని నాగారంలోని హరిత అగ్రోస్‌మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ నిల్వలు పరిశీలించగా సుమారు ఒకకోటి 85లక్ష విలువగల ధాన్యం గిడ్డంగిలో లేకపోవడంతో డిఎం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు కేసు నమోదు చేయాలని డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి సిఫార్సుచేశారు. నిజామాబాద్ జిల్లాలో రేషన్‌బియ్యం రీసైక్లింగ్ చేసివ్యాపారులు అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదుల చేయడంతో నాగారంలోని హరిత అగ్రోస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. 2023-24 యాసంగి వద్ద ఈ మిల్లుకు కేటాయించినా అక్కడ అవిలేవు. ఈనెల 25తారీఖులోగా సిఎంఆర్ బియ్యం డిఫాల్టు మిల్లులు ఇవ్వాల్సి ఉంది. గత నెల బోధన్‌లో కూడా న్యూభారత్ రైస్‌మిల్లు కూడా దాడులుచేసి ధాన్యంలేకపోవడంతో డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి కేసులు పెట్టారు. రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారెంటీలు, మిల్లుసామర్థ్యాలు వంటి ప్రమాణాలు త్రోసిరాజని కాసుల కక్కుర్తితో ధాన్యం మిల్లులకు కేటాయించడంతో దర్జాగా మిల్లర్లు నల్లబజారుకు తరలిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాలలో ఒక మిల్లుపేరుపై ధాన్యం తీసుకొని మరో మిల్లుకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వానాకాలం వద్దు కేటాయించని మిల్లులకు డబుల్‌షిఫ్టింగ్ పేరిటవద్దు దొడ్డిదారిన కేటాయింపులు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం మిల్లులకు కేటాయిస్తుంది. మిల్లుకు కేటాయించి ధాన్యం మిల్లుల సమీపంలో గోదాముల్లో భద్ర పరుచుకోవాలి. కోట్లరూపాయల విలువ కలిగిన ధాన్యం కేటాయించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా అధికారులు తనిఖీలు నిర్వహించడంలేదు. మిల్లర్లకు ధాన్యం పక్కదారి పట్టించేందుకు ఈఅవకాశం మిల్లర్లు వినియోగించుకొంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట మండలం మిరాసిపల్లిలో గుట్టమధ్య నిల్వచేసిన సిఎంఆర్ ధాన్యండంపును సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం డిసెంబరు 21న పట్టుకొని నలబజారుకు తరలించే కుట్రను భగ్నంచేశారు. అక్రమంగా దాచిన ధాన్యం డంపు విలువ రూ.20కోట్లపైనే ఉంటుందని అధికారులు అంచనావేశారు. 2022-23 ఖరీఫ్, రబీ సీజన్‌ల ధాన్యం మిరాసిపల్లిలోని ఇషాన్ ట్రేడర్స్ మిల్లుకు పౌరసరఫ రాలశాఖ 4.72లక్షలబస్తాల ధాన్యంకేటాయించింది. మిల్లు యాజమాన్యం కొంతమేరకు ధాన్యం మర ఆడించి పౌరసర ఫరాలశాఖ అప్పగించింది. ఇంకా 2,52,162బస్తాల ధాన్యం మరఆడించి ఇవ్వాల్సి ఉండగా వాటిని గట్టలమధ్య రహస్య ప్రాంతాలకు తరలించి ధాన్యండంపును భద్రపరిచారు. మిల్లుయజమాని మధుసూధన్‌రెడ్డి నల్లబజారుకు ధాన్యం తరలిస్తున్నారనేపక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. మిల్లులో సిఎంఆర్‌కు చెందిన ధాన్యం బస్తాలు 1837 మాత్రమే ఉన్నా యని మహబూబ్‌నగర్ అదనపు రెవెన్యూకలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలనలో వెల్లడైంది. రాష్ట్రంలో మొత్తం 3368 రైసు మిల్లులుండగా అందులో 1177 మిల్లులు ఒకటి నుంచి నాలుగైదు సీజన్లు బియ్యం బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు కన్నంకొట్టాయి. బకాయిలు చెల్లించడానికి జనవరి 20తుదిగడువు పెట్టింది. రాష్ట్ర వాప్తంగా 2018ధాన్యం బకాయిల అత్యంత వివాదాస్పదంగా మారింది. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి రెండు సీజన్‌లకు చెందిన సిఎంఆర్ కోటా ఇప్పటికీ రైసుమిల్లర్లు చెల్లించలేదు. 2024 ధాన్యం కెటాయింపులో రాష్ట్రప్రభుత్వం మిల్లర్లనుంచి బ్యాంకుగ్యారెంటీ తీసుకొనేందుకు షర్తు విధించింది. ప్రభుత్వ జరిమానా 25శాతంతో పాటు,మిల్లు సామర్థ్యంపై 25శాతం బ్యాంకు పూచీకత్తు ఇవ్వాల్సిన మిల్లులు రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇప్పటికి ఇవ్వలేదు. బ్యాంకులో ప్రాసెస్‌లో ఉందని చెబు తూ ప్రభుత్వంను మభ్యపెడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలుకొని గద్వాలజిల్లావరకు డబ్బులు ఇస్తేనే మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరుగుతున్నాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కరీంనగర్ జిల్లాలో డిఫాల్టర్ మిల్లర్లకు ప్రయోజనం కలిగించడానికి డబుల్‌షిఫ్టింగ్ ప్రయోగం చేసున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మిల్లుకు లక్షన్నర చొప్పన వసూలు చేసి డబుల్ షిఫ్టింగ్ పేరుతో ధాన్యం కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కరీంనగర్‌లోనే లీజుల పేరుతో మిల్లర్లు టోకరావేసిన సంఘటనలు కూడాఉన్నాయి. ప్రస్తుతం డబుల్‌షిఫ్టింగ్ తెరపైకి తెచ్చారు. డబుల్‌షిఫ్టింగ్‌అంటే ఒక రైస్ మిల్లు నుంచి మరో రైసుమిల్లుకు అదీకూడా బకాయిలు ఉండి బ్యాంకు గ్యారెంటీలు తదితర ఫార్మాల్టిలు పాటించని డిఫాల్టర్లకు ధాన్యం బదలాయించడంకు ఈ పేరుతో ధాన్యం ఇస్తున్నారని తెలిసింది. దీనిని అధికారులు ధృవీకరించి కొత్తధాన్యం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తంచేశారని తెలుస్తోంది. ●

ప్రభుత్వం మిల్లర్లు చెల్లావట్టలేసుకొని తిరుగుతుండటంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సివిలసప్లయ్ కార్పొరేషన్‌లకు అప్పులు గుదిబండలుగా మారాయి. తెలంగాణ పౌరసరఫరాలశాఖకు రూ.45లక్షల కోట్లు ప్రస్తుతం ఉంది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు రూ.36వేల కోట్లు అప్పుఉంది. భారత ఫుడ్‌కార్పొరేషన్ సంస్థ సిఎంఆర్ గడువు జనవరి మూడోవారం వరకు మళ్లీ పెంచారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికే పలు మార్లు సిఎంఆర్ బియ్యం తిరిగి ఇవ్వడానికి పలుమార్లు అవకాశంఇచ్చింది. ఈ దఫా తిరిగి బియ్యం ఇవ్వకపోతే సుమారు ఆరువేల కోట్ల భారం తెలంగాణపై పడుతుంది. అంటే మన సివిల్‌సప్లయ్ అప్పులు రూ.51వేల కోట్లకు చేరుకుంటుంది. 2023-24 వానాకాలం సం



బంధించి 17లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం ఇంకా మిల్లర్లవద్ద బకాయి ఉంది. 2023-24 లో 48లక్షల మె.ట ధాన్యం మిల్లర్లకు మర ఆడించాలని ఇచ్చారు. వానాకాలంధాన్యం కేటాయింపులో 15రోజుల్లోనే మిల్లర్లు మర ఆడించి ఇవ్వాలని జీ.వోలో మూడు నెలలు అదనపు అవకాశం ఇవ్వడంతో దానిని అలుసుగా తీసుకొని ఏళ్లకుఏళ్లు సిఎంఆర్ బియ్యం ఇవ్వకుండా తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ప్రభుత్వం కూడా సిఎంఆర్ బియ్యంపై శ్రద్ధ చూపకుండా టెండర్ ఏజెన్సీలకుధాన్యం అప్పగించేందుకు ఒత్తిడి చేస్తున్నది. ప్రభుత్వ ధాన్యం వేలంలో కొన్న ఏజన్సీలకు ధాన్యం అప్పగించని రైసుమిల్లర్లపై ఆర్‌ఆర్‌యాక్టు, క్రిమినల్‌కేసులు నమోదు చేస్తున్నారు.


---

ఢిల్లీ

# సమర సన్నాహం!

ఎ.వి.వి ప్రసాద్

మరో మహాసమరానికి తలుపులు తెరుచుకున్నాయి. గతవారం ఎన్నికల సంఘం షెడ్యూలును ప్రకటించడంతో ఢిల్లీ గద్దె అధిష్టించడానికి ఎవరి వ్యూహాలు వారు రూపొందించుకొనడంలో పూర్తిగా మునిగిపోయారు. వీరిలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఒక అడుగు ముందుకు వేస్తుండగా, దానిని ఏవిధంగానైనా దాటడానికి బిజెపి వడివడిగా కదులుతోంది. ఆ రెండింటితోను పోటీపడడానికి కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బిజెపి,ఆప్‌లతో పోల్చితే కాంగ్రెస్‌కు గల విజయావకాశాలు తక్కువే అని చెప్పవచ్చు. గత సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమికి దాదాపు అన్ని పార్టీలు మద్దలు ఇచ్చి పోటీచేయడంతో కూటమి అధికారంలోకి రాలేకపోయినా అందలం సమీపం వరకైనా రాగలిగింది. కానీ తర్వాత జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ దాదాపు ఒంటరిగా మారింది. ఆప్ మొదటినుంచి కాంగ్రెస్‌తో అంటీముట్టనట్లుగానే ఉన్నా సమాజ్‌వాది వంటి పార్టీలు గట్టి మద్దతునిస్తూ వచ్చాయి. కాంగ్రెస్‌తో తగినంత ఉపయోగం లేదని తెలిసినా తమిళనాడులో సిఎం స్టాలిన్‌కూడా కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా కొనసాగిస్తూనే వచ్చారు. అయితే ఎన్నికల షెడ్యూలును గత మంగళవారం (7,జనవరి) సిఇసి రాజీవ్ కుమార్ ప్రకటించగానే ఢిల్లీలో కాంగ్రెస్ వ్యతిరేకస్వరాలు మరింత అధికంగా వినిపించాయి. ఇప్పటికే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్న మమతాబెనర్జీ నాయకత్వంలోనిటిఎంసి, అఖిలేష్ నాయకత్వంలోని ఎస్పీ రెండూ కూడా ఆప్‌కే మద్దతునిస్తున్నట్లు ప్రకటించాయి. ఇది ఇండియా కూటమికీ నష్టమే, కాంగ్రెస్‌కునష్టమే. ఒకప్పుడు ఢిల్లీ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. కేంద్రప్రభుత్వంలో ఏ పార్టీఉంటే ఢిల్లీలో కూడా అదేపార్టీ అధికారంలోకి రావడం రివాజుగా ఉండేది. కానీ ఆ ట్రాక్‌ను మార్చుతూ బిజెపి, తర్వాత ఆప్‌ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమిస్తూండడంతో 2013తర్వాత కాంగ్రెస్‌మళ్లీ ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోయింది. గతపదేళ్లలో ఆప్ రెండుసార్లువరుసగా విజయంసాధించగా, అంతకు ముందు బిజెపి ముందువరుసలోకి వచ్చింది. గతంలో షీలాదీక్షిత్ మూడు పర్యాయాలుముఖ్యమంత్రిగా ఢిల్లీలో కాంగ్రెస్‌ప్రతిష్టను ఇనుమడింపచేశారుగానీ తర్వాత వర్గపోరు పెరిగిపోయిచాలా బలహీనపడింది. చివరికి ఒక్కసీటు కూడాసాధించలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా 2015, 20ఎన్నికలలో తిరిగికోలుకో లేని దెబ్బతింది. దేశరాజధాని అయిన న్యూఢిల్లీలో ఒక పార్టీ, రాష్ట్రఅసెంబ్లీగా ఢిల్లీలో మరోపార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి కుంటు పడుతుందనే ప్రచారంతో బిజెపి గతంలో అధికారంలోకి వచ్చినా, ఆప్ దానిని వమ్ముచేస్తూ గత రెండు పర్యాయాలుగా అధికారంలో కొనసాగుతోంది. కానీ కేజ్రీవాల్ లిక్కర్‌స్కామ్‌లో చిక్కుకోవడం, అలాగే ఆయన కేబినెట్‌లోని సిసోడియా, మరికొందరు మంత్రులు కూడాతీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ఆప్‌ప్రతిష్ట చాలావరకు మసక బారింది. కానీ పేదప్రజలలో ఆప్‌కు ఇంకాఆదరణ ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఢిల్లీ మహానగరంలో పేదలశాతం, అక్షరాస్యత లేనివారిశాతం అతితక్కువ గనుక ఆప్‌కువచ్చిన చెడ్డపేరును అడ్డంపెట్టుకొని తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి చాలాగట్టి ప్రయత్నమే చేస్తోంది. ప్రధాని మోడీస్వయంగా వీధివీధి తిరుగుతూ చేస్తున్న ప్రచారమే అందుకు ఉదాహరణ. దాదాపు 26 సంవత్సరాలుగా ఢిల్లీ అసెంబ్లీని కోల్పోయిన బిజెపి కూడా ఈఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని సర్వశక్తులను కూడగడుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ 53.6శాతం ఓట్లతో 62 సీట్లను సాధించింది. ఆఎన్నికల్లో బిజెపికి 8సీట్లుమాత్రమేలభించాయి. ఓట్లశాతం 38.5వరకుఉంది. అంటే సీట్లలోను, ఓట్లశాతంలో కూడా ఆప్‌అటు బిజెపికి గాని, కాంగ్రెస్‌కుగాని అందనంత దూరంలో ఉన్నదనే చెప్పాలి. అప్పట్లో కాంగ్రెస్‌కు వచ్చినవి4.3శాతం ఓట్లు మాత్రమే. అసెంబ్లీలోకి అడుగుపెట్టే అవకాశం కూడాకోల్పోయింది. దానికి ముందు2015లో జరిగినఎన్నికల్లో 54.6శాతం ఓట్లతో ఆప్ 67 సీట్లు సాధించింది. అంటే బిజెపి మూడు సీట్లను మాత్రమే సాధించగలిగింది. ఆపార్టీకి వచ్చినఓట్లు 32.8శాతం. అదే సమయంలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు రాకపోయినా 9.7శాతం ఓట్లు మాత్రం వచ్చాయి. దీనిని బట్టిచూస్తే 20 కంటె 25లో ఆప్ ఓట్లశాతం కొంతకోల్పోగా కాంగ్రెస్‌మరికొంత ఓట్ల శాతాన్ని కోల్పోయింది. ఆ మేరకు బిజెపి ఓట్లశాతాన్ని పెంచుకోగలిగింది. కానీ సీట్ల మెజారిటీ మార్కును దాటకపోవడంతో అధికారానికి దూరంగా ఉండిపోవలసి వచ్చింది. కానీ ఇప్పుడు పరిస్థితిలో చాలామార్పు కనిపిస్తోంది. శాంతిభద్రతలు క్షీణించడం, వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, పౌరసౌకర్యాలు సంతృప్తికరంగా లేకపోవడం, దానికితోడు అవినీతి ఆరోపణలు ఎక్కువ కావడం ఆప్‌కు మైనస్‌గా మారుతున్నాయనీ, వాటిని తనకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి బిజెపి యత్నిస్తున్నదనీ అంటున్నారు. ఈ పోటీలో కాంగ్రెస్ తనకు అనుకూలంగా ఒక్క అంశాన్ని కూడా ప్రస్తావించలేకపోవడంతో ఈ సారి కూడా ఆపార్టీ 'జీరో' స్థాయి దాటబోదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కేంద్రం లో బిజెపి రాష్ట్రంలో ఆప్‌అధికారంలో ఉండడంతో 'ఉచిత' హామీలు యధేచ్ఛగా ప్రకటిస్తున్నారు. ప్రచారం విషయంలోకూడా కాంగ్రెస్‌కొంత వెనుకబడినట్లుగానే కనిపిస్తోంది. అన్ని పార్టీలకంటె ముందుగా, షెడ్యూలు రాకముందే ఆప్ తన అభ్యర్థులందరిని మూడు విడతలుగాప్రకటిం చింది. తర్వాత బిజెపి అభ్యర్థుల ప్రకటనదాదాపు పూర్తయింది. కానీ కాంగ్రెస్ ఇంకా మూడు వంతుల మంది అభ్యర్థులను ప్రకటించవలసిఉంది. ఇలా ఏవిధంగా చూసినాపోరు ప్రధానంగా బిజెపి,ఆప్‌మధ్యనే కనిపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ ముగిసిన తర్వాత 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. బిజెపి అధికారంలోకి వస్తే ఆప్ మరిన్ని గడ్డు పరిస్థితులను ఎదుర్కొనే సూచనలున్నాయి. ●



ఓటింగ్ యంత్రం

---

వెనిజులా

# నియంతకే పగ్గాలు

గన్ని మోహన్

ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నా అమెరికా, బ్రిటన్, యూరోప్ వంటి దేశాల ఎన్నికలు చెల్లనేరవని, తాము అధ్యక్ష ఎన్నికను గుర్తించడంలేదని ప్రకటించినా దక్షిణ అమెరికా దేశాల్లో కీలక దేశమైన వెనిజులాకు అధ్యక్షుడుగా నికోలస్ మదురో మూడోసారి ప్రమాణం చేసారు. ప్రమాణ స్వీకారానికి నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్‌ఓర్టెగా, క్యూబా మిగ్యూఎల్ డియాజ్ కేనెల్‌లతోపాటు చైనా, రష్యాల ప్రతినిధులు ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. గత ఏడాదిజులైలో జరిగిన ఎన్నికల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష నేత ఎడ్మండో గోంజాలెజ్ విజయం తనను వరించినా నికోలస్ ఏకపక్షంగా నియంతృత్వంతో తనకుతానుగా గెలిచినట్లు ప్రకటించుకుని ప్రమాణ స్వీకారంచేసారన్న అభియోగాలు వెంటాడుతున్నప్పటికీ మదురో ఈ వారంలో వెనిజులాకు యునైటెడ్ సోషలిస్టుపార్టీ నేతగా, అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసి అగ్రరాజ్యాలకు కంట్లో నలుసుగా మారారు. వెనువెంటనే అమెరికా, యూరోప్ దేశాలు తనపై ఆంక్షలు విధించడాన్ని కూడా తీవ్రగా వ్యతిరేకించారు. ప్రపంచంలో ఏశక్తికూడా వెనిజులాను లొంగదీసుకోలేదని ప్రకటించి అగ్రరాజ్యాలకు సవాల్ విసిరారు. వాస్తవవానికి ప్రతిపక్ష నేత గొంజాలెజ్‌కు ఈ ఎన్నికల్లో 67శాతం ఓట్లు వచ్చినట్లు ఆధారాలు చూపించారు. అలాగే మదురోకు 30శాతం మాత్రమే ఓట్లువచ్చినట్లు కూడా ఆయన తనవద్ద ఉన్న రుజువులు చూపించారు. వీటన్నింటితోనూ ఏకీభవించిన అగ్రరాజ్యాలు మదురో ఎన్నికను తాము గుర్తించడంలేదని ప్రకటించాయి. బైడెన్ సర్కారు అయితే మదురో ఆయన సన్నిహితుడు విధేయుడు కాబెల్లోను అరెస్టు చేసేందుకు అమెరికా సిద్ధం అయింది. ఆధారాలుచూపిస్తే ఏకంగా 10 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 215కోట్లరూపాయలు రివార్డును కూడా ప్రకటించడం విశేషం. అంతేకాకుండా మదురోను వ్యతిరేకించి అమెరికాకు వలసవచ్చిన ఆరులక్షలమంది వెనిజులా వాసులకు తాత్కాలిక రక్షిత హోదా ఇచ్చింది అంటే వారివీసా గడువును పొడిగించింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికాలో ఇప్పటికే పలుకేసులు నమోదయ్యాయి. నార్కో ఉగ్రవాదం,అంతర్జాతీయ కొకైన్ అక్రమరవాణా కుట్రలో మదురో నిందితుడు. ప్రమాణ స్వీకారంచేసిన కొద్దినిమిషాలకే అమెరికా ఆర్థికశాఖ ఎనిమిది మంది వెనిజులాఅధికారులపై పలుఆంక్షలు ప్రకటించింది. మదురోతోపాటు ఆయన విధేయులుగా ఉన్నవారందరికీ వీసా ఆంక్షలు కఠినం చేసింది. దీనికంతటికీ కారణం వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో మదురో తీవ్ర అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలే. అమెరికా బాటలోనే బ్రిటన్‌కూడా మదురోతోపాటు ఆయన విధేయులు 15మందిపై ఆంక్షలు ప్రక టించింది. వెనిజులా సాయుధ దళాలఅధికారులు, సుప్రీం జస్టిస్ ట్రిబ్యునల్‌కు చెందిన ఉన్నతస్థాయి వ్యక్తుల పైనా ఈ ఆంక్షలు విధించింది. యూరోపియన్ యూనియన్‌కూడామదురోతోపాటు 15మందిపై ఆంక్షలు ప్రకటించింది. ఎన్నికల్లో అవకతవకలే వీటికి కారణాలుగా ఈ దేశాలు చూపించాయి. వెనిజులాలో మానవ హక్కులు హరించి వేస్తున్నారన్న ఆరోపణలతో ఆంక్షలు విధించిన దేశాల్లో కెనడాకూడా చేరింది. మదురోతోపాటు 14మంది సీనియర్ అధికారుల పైనా ఆంక్షలు ప్రకటించింది. జి7దేశాల కూటమి వెనిజులా అధ్యక్షుడుగా మదురో ప్రమాణ స్వీకారాన్ని వ్యతిరేకించింది. ప్రజాస్వామ్య విధానంలోపించిందని మదురోను అధ్యక్షుడుగాతాము గుర్తించడంలేదని ప్రకటించాయి. ప్రతి పక్షాల ఆధ్వర్యంలో భారీఎత్తున ర్యాలీలునడిచినా మదురోవాటన్నింటినీ అణిచివేస్తూ అధ్యక్షుడుగా ప్రమాణం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని చెపుతూ ఆ ఎన్నికలను గుర్తించడంలేదని, అధ్యక్షుడుగా మదురోనుకూడా గుర్తించలేమని ప్రకటించాయి. అయినా కూడా మదురో తనదైనశైలిలో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటూ ప్రమాణం చేసారు. కలిసివచ్చే శక్తులు, ఇరుగుపొరుగు మిత్రదేశాలు సహకరిస్తున్నాయని, తన ప్రజలే తనకు మూలం అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వెనిజులాను ఏశక్తికూడా లొంగదీసుకోలేదంటూ అగ్రరాజ్యాలకుసవాళ్లువిసిరారు. ఒకవవిధంగా చెప్పాలంటే అంతర్జాతీయంగా కూడా ప్రపంచదేశాలు ఈఎన్నికను అంగీకరించడంలేదు. 2019లో తిరుగుబాటుతో వచ్చిన ఆనాటి నాయకుడు జువాన్ గ్వైయిడో అధ్యక్షుడుగా వచ్చారు. అతడి ఎన్నికను అమెరికాతో పాటు 50దేశాలు గుర్తించాయి. ప్రతిపక్షనేత గోంజాలెజ్‌తోపాటు మరో ప్రతిపక్షనేతమూరియా కోరినా మచాడో కూడా భారీఎత్తున మద్దతుసమీకరించుకున్నా మదురో తనకుతాను అధ్యక్షుడుగా ప్రకటించుకుని ప్రమాణస్వీకారంచేసారు. దక్షిణ అమెరికా దేశాల్లో కేవలం 3.05కోట్ల జనాభా ఉన్న దేశంలో ఈ రాజకీయ అనిశ్చితి ఇప్పుడు ఆర్థికవృద్ధిని క్షీణింపచేస్తుందన్న వాదనలున్నాయి. 92.2 బిలియన్‌డాలర్ల జిడిపి ఉన్న దేశంలో సహజవనరులు కూడా పుష్కలంగానే ఉన్నాయి. కొలంబియా,గుయానా, బ్రెజిల్‌దేశాలు సరిహద్దులుగాఉన్న ఈదేశంలో డ్రగ్స్ విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతుందని, నార్కొటిక్స్‌కు వెనిజులా మద్దతిస్తోందన్న అగ్రరాజ్యాలు ఇప్పటికే కేసులు నమోదుచేసాయి. ఈపరిస్థితుల్లో వెనిజులా అధ్యక్షుడుగా మూడో సారిపగ్గాలు చేపట్టిన నికొలస్ మదురోఅగ్రరాజ్యాల ఆంక్షలను ఏవిధంగా అధిగమిస్తారన్నది ప్రపంచ దేశాలకు ఉత్కంఠగా మారింది. ప్రతిపక్షాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేసిన మదురో పూర్తికాలం కొనసాగుతారా లేక నిరసనలకు తలొగ్గి విపక్షనేత గొంజాలెజ్‌కుపాలన అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. అయితే ఆయన మద్దతుదారుల అంతరంగాన్ని పరికిస్తే ఒకసారి బాధ్యతలంటూ చేపట్టాకా ఎవ్వరు వ్యతిరేకించినా ఈ యుఎస్‌పినేత మదురో తనపదవిని సుతరాము వదులుకోరని బలంగా వినవస్తోంది ఈక్రమంలో అగ్రరాజ్యాలు వెనిజులాపై ఏ విధంగా వ్యవహరిస్తాయన్నదే ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నలుగుతోంది. ●



నికొలస్ మదురో

---

# భారతజాతి హృదయ సంపద 'యువతరం'



సుంకవల్లి సత్తిరాజు

గాడాంధకారంలో వెలుతురు కోసం అన్వేషించడం కంటే, చీకట్లు కమ్ముకోకముందే, రాబోయే విపత్కర పరిణామాలను సునిశితంగా పరిశీలించి, అవరోధాలకు అడ్డుకట్టవేయడం శ్రేయస్కరం. సచ్ఛీలత, నిజాయితీ, మానవీయత మనిషి వ్యక్తిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెడుతుంది. బ్రతుకు దెరువు కోసమో,ఇతర స్వార్థ ప్రయోజనాల కోసమో వ్యక్తిత్వాన్ని మసకబార్చు కోవడం దురదృష్టకరం. ఇదొక రకమైన భావదారిద్రం. పరుల అడుగులకు మడుగులొత్తే సంస్కృతిమారాలి. ఆత్మాభిమానం ప్రాణం కంటే విలువైనదనే సత్యాన్ని నేటి యువతరం గ్రహించాలి. వర్షం వెలసిన తర్వాత గొడుగును అవతలికి విసిరికొట్టడం, రుచిని ఆస్వాదించిన తర్వాత కూరలో కరివేపాకును తీసిపారేయడం, అవసరానికో రంగు మార్చడం, అవసరానికి అక్కరకు చేరి, అవసరం తీరిన తర్వాత అధః పాతాళానికి తొక్కడం విలువల పతనానికి పరాకాష్ఠ. ఇలాంటి భావాలు మారాలి. ముఖ్యంగా యువతను ఇలాంటి పెడధోరణుల నుంచి కాపాడాలి. యువజనం నిస్వార్థంతో, ఆత్మాభిమానంతో విలువల ఆధారంగా శ్రమశక్తిని, నైపుణ్యాన్ని ఆయుధంగా చేసుకుని జీవించాలి. ప్రతిభకు మించిన ఆయుధం, వ్యక్తిత్వానికి మించిన ఆభరణం మరొకటి లేదనే సత్యం గ్రహించాలి. నిజమైన ప్రతిభ మరుగునపడిపోతే, అది సమాజానికి శాపం. దురదృష్టవశాత్తూ వర్తమాన పరిస్థితులు మేధస్సుకు, శ్రమకు గుర్తింపునిచ్చే విధంగా లేవు. అందుకే ప్రతిభకు గుర్తింపును దూరం చేయకూడదు. ప్రతిభ ఏ రూపంలో ఉన్నా గౌరవించే సాంప్రదాయం నెలకొనాలి. ప్రతిభను, గౌరవాన్ని, గుర్తింపును అడ్డదారిలో అణగద్రొక్కితే చరిత్రలో స్థానాన్ని కనుమరుగు చేస్తే భవిష్యత్తరాలు విలువైన సంపద కోల్పోయినట్టే. ఈ నిజాన్ని గ్రహించాలి. పూర్వకాలంలో ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ జనం ఈ పోకడలను ఖండించేవారు. గొప్పవ్యక్తులను ఆరాధించేవారు. అందుకే నాటి మహనీయులు ఈనాటికీ జన హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నారు. ఈ కోవలోకి చెందిన మహావ్యక్తి 'స్వామి వివేకానంద'. వివేకానందుని మార్గ నిర్దేశనం తరతరాలకు స్ఫూర్తిదాయకం. భారతదేశంలో నిరంతరం స్మరించుకునే మహనీయులెంతోమంది ఉన్నారు. వారిలో స్వామివివేకానందకు అగ్రతాంబూలం ఇవ్వాలి. ఇనుక కండరాలు,ఉక్కునరాలు,వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరమని వివేకానంద ప్రబోధించాడు. ఆత్మసాక్షికి మించిన దైవం గురువు మరొకటి లేదనే ఆ మహనీయుని సందేశం ప్రశంసనీయం. వివేకానందుని ప్రవచనాలు నేటి ప్రపంచానికి ఆదర్శప్రాయం. విద్య ద్వారా యువత చైతన్యమవుతుందని, విద్యద్వారా జాతికి జవసత్వాలు సిద్ధిస్తాయని విద్యప్రాధాన్యత చాటిచెప్పిన మహా యోగి, యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆరాధ్యుడు “స్వామి వివేకానంద“. భారతీయ ఔన్నత్యాన్ని శిఖరాగ్ర పథంలో నిలబెట్టిన వివేకానందుని ఖ్యాతి అజరామరం. వివేకానంద జీవితంలో పెనుమలుపు తీసుకువచ్చిన 1893 సెప్టెంబర్ 11, చికాగో సర్వమత సమ్మేళనం చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుంది. “చికాగో“ సర్వమత సమ్మేళనంలో మహామహులైన విద్యావంతులు, మత ప్రబోధకులుహాజరైనారు. వయసులోను, విద్యలోను ఉద్దండులైన వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న నాటి సభలో వివేకానంద పాల్గొనడం భారతదేశానికి అఖండ ఖ్యాతిని తీసుకువచ్చింది. “మైడియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా“అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన వెంటనే చికాగో సమ్మేళనం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. అప్పటి వరకు ప్రపంచానికి అంతగా పరిచయంలేని వివేకానందుని కీర్తి ఖండాంతరాలకు వ్యాపించింది. వివేకానందుని చికాగో ప్రసంగం ఆద్యంతం స్ఫూర్తి దాయకంగా, ఉత్కంఠ భరితంగా,ఉత్తేజభరితంగా కొనసాగింది. అలాంటి ప్రసంగం వినడం జన్మజన్మాల పుణ్యఫలంగా సభికులంతా ముక్తకంఠంతో నినదించారు. సామాజిక,తత్వ,సాహిత్యాంశాల్లో వివేకానందుని జ్ఞానాన్ని చూసి అంతా ఆశ్చర్యచకితులై, వివేకానంద ప్రతిభను వేనోళ్ళ కొనియాడారు. అమెరికాలోని పలు విశ్వవిద్యా లయాల ఆచార్యులు వివేకానందుని ప్రసంగానికి ఆక ర్షితులైనారు. పలు దేశాలు వివేకానందునికోసం ఆహ్వానాలు పంపాయి. వివేకానందుని అమెరికా ప్రయాణానికి ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా, ఎంతోమంది దాతలు విరాళాలు ప్రకటించి వివేకానందుని అమెరికా పయనానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఎంతోమంది రాజులు వివేకానందుని ఆధ్యాత్మిక ప్రవచనాలకు, దేశభక్తికి ఉత్తేజితులై, అమెరికా ప్రయాణానికి ద్రవ్యాన్ని సమకూర్చి పెట్టారు. అయినా అతను తనప్రయాణానికి అవసరమైనదే తీసుకుని, చికాగో సర్వమత సమ్మేళనానికి అమెరికా బయలుదేరాడు. సభలో ముందుగామాట్లాడకుండా చివర మాట్లాడతానని ప్రకటించి,అనర్గళంగా ప్రసంగించి,తన దివ్యమైన రూపంతో, ప్రసంగపటిమతో,తన హృదయాంతరంగాన్ని అత్యున్నతంగా సభావేదికపై ఆవిష్కరించాడు. తరతరాలకు తరగని ఖ్యాతిని భారతీయులకు వారసత్వ సంపదగా అందించిన కారణజన్ముడువివేకానంద. మహాత్మాగాంధీ, బోస్ లాంటి భిన్న ధృవాలు వివేకానంద బోధనలకు ప్రభావితం కావడం విశేషం. కోల్‌కతాలో జన్మించిన నరేంద్రనాథ్ దత్తా యోగ, తత్త్వశాస్త్రాల్లో ప్రతిభ గడించి, ప్రపంచంలో వీటికి విశేషమైన ప్రాచుర్యాన్ని తీసుకువచ్చాడు. వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వివేకానందుడు విగ్రహారాధ నను ఖండించాడు. తండ్రిని కోల్పోయిన తర్వాత కుటుంబ బాధ్యత మీద నరేంద్రునిపై పడింది. పేదరికం పీడించింది. సాధు సాంగత్యంలో,ఆధ్యాత్మిక చింతనలో పడి సర్వసంగ పరిత్యాగిగా మారిన నరేంద్రనాథ్ దత్తా వివేకానందుడిగా విశ్వవ్యాప్తపై వెలుగొందాడు. కాలినడక పయనం, సత్రాలు, గుడిసెలు విడిది. కటికనేలపై నిద్ర,జ్ఞాన సముపార్జన,జ్ఞాన బోధ ఇవే వివేకానంద నిత్య కృత్యాలు.“మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన వివేకానందుడు“ యువతపై తనదైన ముద్ర వేశాడు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడిగా వివేకానంద సేవలు మరపురానివి. వివేకానంద దేశభక్తి,జాతీయవాదం జాతీయ యోద్యమానికి ప్రేరణ,వన్నె తెచ్చాయి. రామకృష్ణ పరమహంస మరణం తర్వాత వివేకానంద భారత ఉపఖండంలో పర్యటించాడు. ప్రపంచంలోని పలు దేశాల్లో పర్యటించి, భారతీయఖ్యాతిని ఇనుమడింప చేసాడు. తాను 40 సంవత్సరాలకు మించి తాను జీవించబోనని వివేకానంద ముందుగానే తన శిష్యులకు చెప్పడం జరిగింది. కేవలం 39సంవత్సరాల వయస్సులోనే తనువు చాలించి,భువి నుంచి దివి కేగాడు. ఆరోగ్యం క్షీణించినా తన శిష్యులకు జ్ఞాన ప్రబోధ చేస్తూ, దీర్ఘశ్వాస వదిలాడు. వివేకానందుడు సకల సద్గుణ సంపన్నుడు. మానవతావాది, జాతీయవాది. వివేకం,వినమ్రత కలగలిసిన మహావక్త. గుణాలలోను, ప్రసం గాలలోను, వ్యక్తిత్వంలోను వివేకానందునికి సరిసమానమైన వారు ఈ భూప్రపంచంలో ఎవరూ లేరనేది నిర్వివాదాంశం. మనిషిని మనిషిగా ప్రేమించి, మంచిని పంచి,మానవత్వంతో, సద్గుణాలతో, నిండైన వ్యక్తిత్వంతో జీవిస్తే,అలాంటి మనుషులే దేవుళ్ల వుతారు. ఆచంద్రతారార్కమై ప్రపంచం చేత కీర్తింపబడి, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలబడిచరిత్రకు శోభను సమకూర్చగలరు. సద్గుణాలే సకల సంపద. కుబేరుడైనా, కుచేలుడైనా గుణం గడ్డికరిస్తే అధః పాతాళానికే. పుడుతూ తెచ్చే ధనంలేదు. పోతూ పట్టుకుపోయేదేమీలేదు. ఎంత విత్తమార్జించినా బంగారము మ్రింగి బ్రతకలేడన్నది జీవిత సత్యం. దేహమున్నంత వరకు మోహసాగరంలో మునిగి తేలుతూ, శరీరం ముడతలు పడి,జవసత్వాలుడిగి, అస్థిపం జరంలా మారి,జీవశ్ఛవంలా బ్రతుకీడ్చిననాడు జ్ఞానభిక్ష కోసం ప్రాకులాడడం,ముక్తి కోసం ఆరాటపడడంలో స్వార్థమే తప్ప పరమార్థంలేదు. కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. ఉన్నా పోయినా మంచితనాన్ని, జ్ఞానాన్ని దొంగలు దొంగిలింపజాలరు. ఈ భువిపై జీవించి ఉన్నప్పుడే సక్రమమైన నడవడికతో, వ్యక్తిత్వ వికాసంతో మెలగాలి. జీవిత చరమాంకంలో పశ్చాత్తాప పడినాఫలం శూన్యంవర్తమానంలో స్వార్థం పరాకాష్ఠకు చేరింది. మానవత్వ విలువలు మంటగలిసాయి. ధనార్జనకే గాని, విలువలకు పనికిరాని వ్యక్తుల వలనజాతికి ఒరిగేది శూన్యం. పరులనుహింసించి, జీవించే నాగరికత ప్రబలింది. యువతరం వెర్రివ్యామోహాల్లో తలమునకలై,సకల వ్యసనాలతో జాతికి పెనుభారంగా మారుతున్న నేపథ్యంలో భారతీయ యువకెరటం,వివేకానికి నిలువెత్తు నిదర్శనమైన స్వామి వివేకానంద చికాగో చారిత్రక ప్రసంగ స్ఫూర్తిని జ్వలింప చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●



నేడు స్వామి వివేకానంద జయంతి

# వైసీపీ హయాంలో నిర్మాణ రంగం కుదేలైంది

- నిర్మాణ రంగంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- భూ కబ్జాదారుల భరతం పడతాం, ప్రజల ఆస్తులు రక్షిస్తాం
- డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి



**ఒంగోలు, ప్రభాతవార్త**

వైసీపీ విధ్వంసకర పాలనతో గత ఐదేళ్లలో రాష్ట్రంలో నిర్మాణ రంగం కుదేలయిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రఅభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ఒంగోలులోని ఏవన్ కన్వెన్షన్ హాల్ లో ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ ప్రాపర్టీ అండ్ బిల్డింగ్ మెటీరియల్ షో కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నిర్మాణ రంగం నిరంతరం జరిగే పక్రియ, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆస్తులను రక్షిస్తామని మంత్రి అన్నారు.

# కిమ్స్‌లో అరుదైన వ్యాధికి అంతర్జాతీయ చికిత్స

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



37 సంవత్సరాల భవనకార్మికుడు గత 3 సంవత్సరాలుగా అన్నం, నీరు మింగటానికి త్రీవ్రమైన ఇబ్బంది పడుతూ ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. జీర్ణకోశ, కాలేయ విభాగంలో నిష్ణాతులైన డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డిరిని సంప్రదించడం జరిగింది. డాక్టర్ జగదీశ్వరెడ్డి, డాక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అన్న ప్రేగులో కండరం బిగుతుగా మారడం వలన ఈ సమస్య వచ్చింది అని నిర్ధారించారు. దీనికి కోత, కుట్టు లేకుండా ఎండో స్కోపి ద్వారా బిగుతుగా ఉన్న కండరాన్ని సడలించారు. అతి తక్కువ ఖర్చులో అంతర్జాతీయ ప్రమాణాలతో తక్కువ సమయంలో రోగి కి దీర్ఘ కాలికంగా ఉన్న వ్యాధి నయం చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ ఇడి గిరి నాయుడు మాట్లాడుతూ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలులోనే అతి తక్కువ ధర లలో లభ్యం అవుతునా న్నయన్నారు. వీటితో పాటు జీర్ణకోశ, కాలేయ, క్లోమగ్రంధిలో గల వ్యాధులకు ఉత్తమమైన చికిత్స అన్నీ వేళల్లో అందిస్తామని తెలియజేశారు. కిమ్స్ హాస్పిటల్ సిఒఓ అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ శ్రీహరిరెడ్డిలు ఈ చికిత్సను విజయవంతం చేసిన వైద్యబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాతి వేడుకలు

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ శనివారం నాడు ముందస్తు సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ కళాశాల ఆవరణలో సంక్రాంతి శోభను ఊట్టి పడేలా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు బోగి మంటలు వేసి రంగవల్లులను చిత్రికరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సహంగా పాల్గొని ఆనందహోత్సవలతో వేడుకలను జరుపుకున్నారు. అలాగే కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన ర్యాంపు వాక్ ప్రత్యేక ఆకర్షణీయంగా అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు.అణగారిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా జి. వి. కే మూర్తి, డైరెక్టర్ అఫ్ అడ్మిషన్ ఆర్. వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కేష్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ సి వి సుబ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం రమణబాబు, వివిధ విభాగాధిపతులు, ఈవెంట్ ఆర్గనైజర్ శ్రీమతి వైష్ణవి, ఆధ్యాపకులు, విద్యార్థులు, అధ్యపేకతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామ స్వరాజ్యం మహాకూటమితోనే సాధ్యం

- గోకులాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం
- బాపట్ల జిల్లాలోనే రూ.14.76 కోట్లతో 683 గోకులాల నిర్మాణం
- బాపట్ల, ప్రకాశం జిల్లాలో పలు గోకులాలు ప్రారంభం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



**బల్లికురవ, జనవరి 11, ప్రభాతవార్త**

గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిదిలోని గోవాడ గ్రామంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి.. నిర్మాణం పూర్తి చేసుకున్న పలు గోకులాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే రూ.12,500 గోకులాలను నిర్మించినట్లు మంత్రి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కేవలం 260 గోకులాలను మాత్రమే నిర్మించిందని మంత్రి వివరించారు. ఇటువంటి చర్యలతో పాడి పరిశ్రమ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నిధులు దుర్వినియోగం తప్ప పాడి పరిశ్రమ అభివృద్ధికి గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమి లేదని ఆయన విమర్శించారు.

**స్థానిక సమస్యల పరిష్కారం :**

నియోజకవర్గంలో శనివారం గోకులాలు ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి పలు అభివృద్ధి పనులు ప్రారంభించి మరికొన్ని పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపనలు చేశారు. గొట్టిపాటి రవికుమార్‌ను స్థానికులు కలిసి పలు అభ్యర్థనలు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్న మంత్రి గొట్టిపాటి.. ఒక్కో గోకులాన్ని సుమారు రూ.2.30లక్షలతో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూత నిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇటువంటి అనేక పథకాల ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తుందని ఆయనవెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలతో పాటు అధికారులు స్తానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ.55 లక్షల ఆల్ఫ్రజోలం పట్టివేత

- స్థలాన్ని పరిశీలన చేసిన ఆప్కారి శాఖ

**ముండ్లమూరు, జనవరి 11, ప్రభాతవార్త**

కోళ్ల దాన ముసుగులో మత్తు పదార్థాల వ్యాపారం చేస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేయడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేసినట్లు అప్కారి శాఖ ఎన్‌ఫోర్స్ డైరక్టర్ వీబీ కమలహాసన్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి 55 లక్షలు విలువ చేసే ఐదు పాయింట్ 35 కిలోల ఆల్ఫ్రరాజోలం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఉమామహేశ్వరపురం ప్రాంతంలో ఉన్న వాళ్ల ఫలాల్లో రాజశేఖర్‌రెడ్డి చైతన్య కృష్ణతో పాటు మరో ముగ్గురు కొంత కాలంగా ఆల్ప్రజోలం తయారు చేస్తూ హైదరాబాద్ సికింద్రాబాద్‌లోని బిచ్చు వెంకటేశం కామారెడ్డికి చెందిన ప్రసాద్ గౌడ్‌కు అమ్మకాలు జరుపుతున్నారు. శుక్రవారం నార్కెట్‌పల్లి అద్దంకి రహదారి మిర్యాలగూడ చౌరస్తాలో ఎస్టీఎఫ్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి, సీఐ నాగరాజులు వాహనాల తనిఖీ చేస్తుండగా వ్యాన్లో వీరు పట్టుబడ్డారు. 700 గ్రాములు అల్ఫాజలం గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు ఒప్పుకున్నారు. ఉమామహేశ్వరపురంలో ఉన్న కోళ్ల ఫారంలో మొత్తం కలిపి 5.35 కిలోలతో పాటు తయారీకి ఉపయోగించే పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. దీని సందర్భంగా శనివారం ఆ ప్రదేశాల్ని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ రామారావు, ఎస్సై వై.నాగరాజులు పరిశీలించారు. ఇలాంటి మత్తు పదార్థాలను ప్రేరేపించే వారిని ఉపయోగించే వారిని తయారు చేసే వారిని పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడి



**చీరాల, జనవరి 11, ప్రభాతవార్త**

వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో మండలంలోని కటారివారిపాలెం గ్రామం శివారులో నిర్వహిస్తున్న కోడిపందాలు శిబిరంపై దాడి చేశారు. కోడిపందాలు జరుగుతున్నాయని ముందుగా అందిన సమాచారం మేరకు జరిగిన పోలీసులు రైడ్‌లో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి వెయ్యి రూపాయలు నగదు, 20 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు వేటపాలెం ఎస్సై తెలిపారు. వేటపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో వారిపై కేసు నమోదు చేశారు.

# సమరానికి సై.. తగ్గేదెలే..!

- కాలు దువ్వుతున్న పందెం కోళ్ళు
- అనుమతులు లేవంటున్న పోలీసులు
- కత్తులుదూసేలా కసరత్తు

**ఒంగోలు, ప్రభాతవార్త**

చలిగాలి తగలకుండా ప్రత్యేక గదులు, ఉదయాన్నే సూర్యరశ్మి తగిలేలా ఏర్పాట్లు, కప్పం సమస్యతో గురకభారిన పడకుండా మద్యం పట్టించడం, ఆవిరి పట్టడం, ఇది సంక్రాంతి పందేలా కోడిపుంజులకు ప్రస్తుతం జరుగుతున్న రాజబోగం. కాలు కదిపి కత్తులు దూసేలా నిర్వాహకులు సన్నద్ధం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కోడిపందాల నిర్వాహకులు బరులు సిద్ధం చేసుకుంటున్నారు. పందేలు నిర్వహించడానికి వీలులేదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఉన్నాయి. పోలీసులు కూడా పందేలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో నిందుతులుగా ఉన్న వారిని బైండోవర్ కూడా చేస్తున్నారు. కానీ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చివరలో చేతులెత్తేస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని సముద్రతీర ప్రాంతంలో ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని ఎర్రజర్ల కొండకు సమీపాన భారీ ఎత్తున కోడిపందేల ఆటలు సంక్రాంతివేళలో జరుగుతాయి. సింగరాయకొండ, టంగుటూరు, కొండపి, ఒంగోలు, సంతనూతలపాడు, చీమకుర్తి, దర్శి, పొదిలి, మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, పామూరు, సీఎస్‌పురం, మండలాలతో పాటు పలు ప్రాంతాల్లో వేల నుంచి లక్షలాది రూపాయలు పందెపు రాయుళ్లు ఆ మూడు రోజులు అక్కడే మకాం వేసి పందేలు కాస్తుంటారు. అనేక మండలాల్లోని అనేక గ్రామాల్లో బడులు ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసినా ఏడాది పొడువు పెంచినా కోడిపుంజులను పందేలకు సిద్ధం చేస్తున్నారు. పందెంలో పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుంచి సముద్ర తీర ప్రాంతాలకు వెళ్తూ ఉంటారు. అనుమతులు లేకపోవడంతో తీర ప్రాంతాల్లో, మారుమూల గ్రామాల్లో పెద్ద బరులు సిద్ధం చేస్తున్నారు. కొత్తపేట మండలం, గమళ్ళ పాలెం, మద్దిపాడు మండలం, ఏడుగుండ్ల పాడు, ఎర్రజర్ల, కనపర్తి, పెద్దగంజాం మండలం కుక్కలవారి పాలెం, చీమకుర్తి మండలంలోని ఎర్రగుడిపాడు , పెద్దగుడిపాడు మధ్యలో సింగరాయకొండ మండలం పోతయ్యగారిపట్ట పాలెంలో బరులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. కోస్తా తీర ప్రాంతంలో ఎక్కువగా బరులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పశ్చిమ ప్రాంతంలో అయిన మారుమూల ప్రాంతాల్లో బరులు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. కోడిని బరిలోకి దించాలంటే రూ.15వేలు చెల్లించాలి. ఆ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపారం చేయాలన్న కప్పం కట్టాల్సిందే. బిర్యాని పాయింట్‌కు రూ.25వేలు, మద్యం అమ్మకాలకు రూ.10వేలు, ఇతర లాటరీ, గాంబ్లింగ్ లాంటి ఆటలకు రూ.5వేలు చెల్లించాలి. ఇలా ప్రతి దానికి ఒక రేటు నిర్ణయించి వసూళ్ల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. కోడి పందేం రాయుళ్లకు చూసే వారికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. పందెపు కోళ్ళను కొంత మంది కుటీర పరిశ్రమల మాదిరిగా పెంచుతున్నారు. నాటుకోళ్ళ ఫారం పేరుతో పందెపు కోళ్ళను పెంచుతున్నారు. కోడి విలువ రూ.10వేలు నుంచి రూ.1లక్ష వరకు పలుకుతుంది. పందెపు కోళ్ళకు నాణ్యమైన ఆహారం అందిస్తారు. ఒంగోలు నుంచి చాలా మంది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కోళ్ళను తీసుకొని వెళ్ళి అక్కడ కోడిపందాలు లక్షల్లో ఆడుతున్నట్లు సమాచారం. ఇందుకోసం ఆరు నెలల నుంచి కోళ్ళను కోడిపందేల కోసం వాటికి తర్ఫీదు ఇచ్చి పందెం రాయుళ్ల అక్కడికి తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం. పందెపు కోళ్ళకు జీడిపప్పు, బాదం, పిస్తా వంటి వాటితో పాటు కోడిగుడ్డు, చికెన్ లాంటివి పెడతారు. ఈ కోళ్ళకు పందెంలో అలుపురాకుండా రోజు కసరత్తులతో పాటు స్విమ్మింగ్ చేయిస్తారు. ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తారు. పందెం కోళ్ళల్లో ప్రధానంగా కాకి, నెమిలి, చవలి, రసంగి, డేగ వంటి రకాలు ఉన్నాయి. సుమారుగా 25 రకాలు ఉంటాయి. రంగులను బట్టి రకాలుగా ఎంపిక చేస్తారు. అదే సమయంలో కొందరు ఏ కోడి, ఏ సమయంలో పందెం నెగ్గుతందనే శాస్త్రం చెబుతారు. దీంతో పలాన రకం కోడి మీద ఇంకో రకం కోడిని పందెంలో నిర్ణయిస్తారు. బరులు వద్ద పందెలు వేసే వారిది అంతా హడావుడి. రెండు కోళ్ళు బరిలోకి దించడంతోనే పై పందెంలక్షల్లో కాస్తుంటారు. ఏ కోడి నెగ్గితే దానిపై వేల నుంచి లక్షల వరకు పందెలు నడుస్తాయి. గతేడాది కంటే మిన్నగా బరులు ఈ ఏడాది జిల్లాలో సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రజాప్రతినిధుల వద్ద సిఫార్సు చేయించిన చోటామోటా చిన్న నాయకులకు కూడా వాటాలు ఇవ్వడానికి ప్రజాప్రతినిధుల వద్ద సిఫార్సు చేసినందుకు గాను చోటామోటా నాయకులకు బరులు నిర్వాహకులు వాటాలు ఇవ్వడానికి వెనుకంజ వేయడం లేదు. ఈఏడాది కోడి పందెల జోరికి పోలీసులు అడ్డుకట్ట వేస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.



# ముచ్చటైన మూడు పండుగలు..

- ఆధ్యాత్మిక.. లౌకిక సంబరాలు







**ఒంగోలు, ప్రభాతవార్త**

భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు పండుగల తెలుగు ప్రజల మధ్య మకర సంక్రాంతికి సంబంధించిన ప్రధాన పర్వదినాలు. ఇవి ఒక క్రమంలోజరుగుతాయి. ప్రతి పండుగ దానికి తన విశిష్టత ఉంది.ఈ పండుగలు సాంస్కృతిక, ధార్మిక, సామాజిక, వ్యవసాయ, వైవిద్యాన్ని ప్రతిబింబిస్తాయి. కొత్త సంవత్సరాన్ని హర్షంతో స్వాగతిస్తాయి.

**భోగి విశిష్టత :**

భోగి పండుగ మకర సంక్రాంతి ఉత్సవాల ప్రారంభానికి ముందు రోజు జరుగుతుంది. ఇది పురాతన వస్తువులు. ఇంటిలో ఉన్న చెడు వస్తువులను తొలగించి కొత్త ప్రారంభానికి సిద్ధం చేసుకోవడం అనేది సూచిస్తుంది. భోగి మంట అనే పిలువబడే అగ్ని అర్పణ జరుగుతుంది. దీనిలో పురాతన వస్తువులు. కొన్ని పంటలు మొదలైనవి నివ్వెరబోస్తారు. ఈ అగ్గిదీపం కుటుంబ సంరక్షణను సూచిస్తుంది.

**సంక్రాంతి విశిష్టత:**

సంక్రాంతి ప్రధాన పడుగ. ఇది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో ప్రారంభమవుతుంది. ఇది కృషి సంబంధమైన పండుగ. కొత్త పంటలు సిద్ధమైన సమయం. సూర్యుడు, వరుణుడు వంటి దేవతలకు పూజలు చేస్తారు. పూజలతో పాటు ప్రత్యేక వంటకాలు, బొంగరాలు, అరిసెలు వంటివి తయారు చేస్తారు. వివిధ రకాల పతాంగులను ఎగువేస్తారు.

**కనుమ విశిష్టత :**






సంక్రాంతి తరువాత రోజు కనుమ అని పిలుస్తారు. ఇది కుటుంబ ఐక్యతను పెంపొందించడం, పండుగ వాతావరణం కొనసాగించడం కోసం ఇది సూచిక. కనుమ రోజున కూడా సూర్యుడికి పూజలు చేస్తారు. అయితే ఇది ముఖ్యంగా కుటుంబాలు, స్నేహితులతో సమయం గడపడం. ఆహ్లాదకరకార్యక్రమాలు, రంజనాలు చేయడంపై దృష్టి సారించబడుతుంది. కొన్ని ప్రాంతాల్లో కనుమ రోజున కోడిపందేలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

# వెలుగొండ ప్రాజెక్టుకు అన్నీ ప్రత్యేక గుర్తింపులే..

- కానీ అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది పాపం ప్రాజెక్టు తీరు..!

**పెద్దదోర్నాల, జనవరి 11, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద నిర్మిస్తున్న వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగాల పనులు దేశమంతా ఆకర్షించి ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. ఈ సొరంగాలను(టన్నల్) తవ్వేందుకు అమెరికా, జర్మన్ నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేసి టన్నల్ బోరింగ్ మిషన్లు తెప్పించడంతో వెలుగొండ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. వన్యప్రాణాలకు అలికిలి కలక్కుండా భూభాగంలో బ్లాస్టింగ్‌లు ఉపయోగించకుండా మరియు శబ్దాలు లేకుండా భూమి లోపల ఈ మిషన్లు సొరంగాలను తవ్వడం ప్రత్యేకత. దీంతో వెలుగొండ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు కలిగింది. ఆసియా ఖండంలోనే పొడవైన సొరంగాలుగా వెలుగొండ ప్రాజెక్టుప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. దక్షిణ భారతదేశంలోనే సాంకేతిక విప్లవం సాధించిన ప్రాజెక్టుగా వెలుగొండ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు కలిగింది. సొరంగాల చుట్టూ భూమి దరులు(ఎడ్జ్) పడకుండా రసాయనిక పదార్థాలతో కెమికల్ పోమింగ్‌తో గట్టితనం చేసి పనులు కొనసాగించిన ప్రాజెక్టుగా ప్రత్యేక గుర్తింపు కలిగింది. ఈ ప్రాజెక్టుకు మహానుభావుడు దివంగత సీఎం ఎన్టీఆర్ సర్వే రూపకల్పనకు ఆదేశాలిస్తే ఆ తదుపరి ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన నారా చంద్రబాబు నాయుడు పెద్దారవీడు మండలం సుంకేసుల వద్ద వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ఆ తదుపరి జలయజ్ఞం పథకంతో మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించగానే సొరంగాలను రూపకల్పనచేసి టన్నల్ బోరింగ్ మిషన్లుతో ఒక సొరంగం 7.2 వ్యాసార్థంతో, రెండో సొరంగం 9.2 వ్యాసార్థంతో తవ్వడం ప్రత్యేక గుర్తింపు కలిగించింది. అప్పటి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి తన రాజకీయ గురువు అయిన శ్రీ పూల సుబ్బయ్య పేరును వెలుగొండ ప్రాజెక్టుకు నామకరణం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అభ్యర్థించగా గజిట్లో వెలుగొండ ప్రాజెక్టుకు శ్రీ పూల సుబ్బయ్య పేరుతో నామకరణం చేసి పనులు చేపట్టడం ప్రత్యేక గుర్తింపు కలిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2018 సంక్రాంతి పూర్తి చేసి మొదటి సొరంగం ద్వారా నీళ్లు ఇస్తానని చెప్పారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం జరిగిపోయింది. వెలుగొండ ప్రాజెక్టును యాడాదిలోపలలోనే పూర్తి చేసి నీళ్ల ఇస్తానని ఏడాదికి ఏడాది హామీలు ఇవ్వడంతో వెలుగొండ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన ముగిసే సమయంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే పూర్తి అయిందని ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేయడంతో ప్రత్యేకించి వెలుగొండ ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులు చేపట్టి ఆరు నెలలు గడుస్తున్న ముంపు గ్రామాలను తరలించకపోవడం, పెండింగ్ లో ఉన్న ఫీడర్ కాలవ పనులు చేపట్టకపోవడం, వెలుగొండ ప్రాజెక్టు బాధితులకు నష్టపరిహారం చెల్లించకపోవడం ఇలా అన్ని ప్రత్యేకతలు కలిగిన వెలుగొండ ప్రాజెక్టు అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా వెలుగొండ ప్రాజెక్టుకు గుర్తింపు తెచ్చాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే హెడ్ రెగ్యులేటర్ వద్ద బ్లాస్టింగ్‌లతో కొండలను పేల్చారని, భూమిలో సొరంగంగా తవ్వకుండా కొంత భాగం ఓపెన్ కాలువ చేశారని నంద్యాల జిల్లా ఆత్మకూర్ అటవీశాఖ అధికారులు వెలుగొండ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకు లేఖలు రాయడం కొంత అనుమానాలు రేకెత్తిస్తున్నాయి





ఇన్నిప్రత్యేకలతో వెలుగొండ ప్రాజెక్టు గుర్తింపులోకి వచ్చింది. ఇంత ప్రత్యేకత గుర్తింపు కలిగిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఈవెలుగొండ ప్రాజెక్టును చంద్రబాబునాయుడు హయాంలోనే పూర్తి చేసుకుని జాతికిఅంకితం చేస్తారని ఆశిద్దాం.

# బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీల సమావేశం

**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**

బీజేపీ దర్శి నియోజకవర్గ సమావేశం శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్లతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 12 వేల సాధారణ సభ్యత్వాలు ఆన్‌లైన్‌లో నమోదు అయ్యాయని, ఇంకా సభ్యత్వాలు చేర్పించాలని ఆయా మండల కన్వీనర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం కూటమి పార్టీ మనకు సొసైటీ గాని మార్కెట్ యార్డ్ గాని నామినేటెడ్ పదవులు గురించి కూటమి నాయకులతో మాట్లాడి దామాస ప్రకారం అడుగుతామని మండల అధ్యక్షులుతో అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు వెంకట్రామయ్య, దొనకొండ కురిచేడు కోరంగి నాగేశ్వరరావు, అచ్యుత గురువారం బొచ్చు అనిల్, అమర్, కాకర్ల నాగసాయి ప్రసాద్, బ్రహ్మయ్య ,వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించండి - క్షేమంగా గమ్యాలు చేరండి

### - నామ్ ఎక్స్ ప్రెస్ హైవే ఏల్చూరు టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవి

**అద్దంకి రూరల్ డిసెంబరు 11 ,ప్రభాతవార్త**



రోడ్డు భద్రతా నియమాలు పాటించి వాహన చోదకులు వాహనాలు నడిపినట్లైతే క్షేమంగా వారి వారి గమ్యాలు చేరుతారని నామ్ ఎక్స్ప్రెస్ హైవే ఏల్చూరు టోల్ ప్లాజా మేనేజర్ టి.చింజీవి పేర్కొన్నారు. రోడు డభద్రతా మాసోత్స వాలలో భాగంగా అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై నిత్యం వాహన చోదకులకు రోడ్డు బద్రాతా నియమాలు, ఆవశ్యకత గురించి అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఏల్చూరు సమీపంలో రోడ్డు పై ప్రయాణించే ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలకు వరకు చోదకులకు రోడ్డు భద్రతా నియమాలు గురించి వివరించారు.

### ద్వి చక్ర వాహన చోదకులు :

వాహనాన్ని నడిపేఅర్హత గల లైసెన్స్ తప్పతని సరిగా కలిగి ఉండాలి, వాహన భీమా యోగ్యమైన స్తితిలో ఉండాలి,హెల్మెట్ తప్పని సరిగా దరించాలి, రాష్ట్రీయ రహదారులపై ఎల్లప్పుడు రోడ్డుకు ఎడమ వైపుగా ప్రయాణించాలి,మీడియం ఓపెనింగ్ మరియు జంక్షన్ లలో ఒక్క క్షణం ఆగి ఇరువైపులా చూసుకుని వాహనాలను ముందుకు నడపాలి, రాత్రి వేళల్లో ప్రయాణించే సమయంలో ఎదుటి వారు గమనించేందుకు వీలుగా రంగు దుస్తులు వేసుకోవాలి,ముందు వాహనానికి దూరంగా ప్రయాణించాలి, ద్విచక్ర వాహనాలపై ముగ్గ్గరు ప్రయాణించరాదు, రోడ్డునకు వ్యతిరేక మార్గంలో ఎట్టి పరిస్థితులలో నడపరాదు, మద్యం సేవించి వాహనాలను నడపరాదు,సెల్ ఫోన్ వాడుతూ వాహనాలను నడపరాదు, అలసట అనిపించి నప్పుడు వెంటనే వాహనాలను రోడ్డు మార్జిన్‌లో ఆపి సేద తీర్చుకోవాలి

### లారీలు, కార్లు :

మీడియన్ ఓపెనింగ్ మరియు జంక్షన్లలో వాహనాలను నెమ్మదిగా నడపాలి, మలుపుల వద్ద లైన్‌మార్కు ఇంటికేటర్స్ ను తప్పక వాడండి,సీట్ బెల్ట్ లు తప్పని సరిగ వినియోగించాలి, వాహనం బ్రేక్ డౌన్ అయినప్పుడు భద్రతా శంఖువులను రోడ్డు పైనే ఉపయోగించండి, వాహనానికి వాహనానాకి మద్య కనీస దూరం పాటించండి, అత్యవస మరియు రోడ్డు ప్రమాదాల సమయంలో 108 వాహనాన్ని మరియు హైవే హెల్ప్‌లైనును ఉపయోగించాలి,రోడ్డుపై వేగ పరిమితుల సూయకలను గమనిస్తూ వాహనాలను నడపాలి, విశ్రాంతి సమాయాలలో ట్రక్ లే బైని ఉపయోగించాలి, వాహన సహాయకులకు వాహనాలను నడిపేందుకు రహదారులపై ఎట్టి పరిస్తితులలోనూ ఆవకాశం ఉవ్వరాదు,రోడ్డునకు వ్యతిరేక మార్గంలో ఎట్టి పరిస్థితులలో నడపరాదు, మద్యం సేవించి వాహనాలను నడపరాదు,సెల్ ఫోన్ వాడుతూ వాహనాలను నడపరాదు

### పాదచారులు :

రోడ్డు దాటు నప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్దనే దాటాలి,రాత్రి వేళ కనిపించే దుస్తులు ధరించాలి, రద్దీ రహదారులలో ప్రయాణించే సమయంలో మీ పిల్లలను , వృద్దులను చెయ్యిపట్టి నడిపించండి, రహదారులను దాటి టప్పుడు పీపుల్‌అండర్ పాస్‌లను వినియోగించాలి, పశుకాపరులు పశువులు రోడ్డు దాటించే సమయంలో రేడియం స్టిక్‌లను వినియోగించాలి, సూచించిన ప్రదేశంలో మినహా ఎక్కడా రోడ్డు దాటరాదు, బస్సుల కోసం ఆటోల కోసం రోడ్డు వద్ద వేచియుండే వారు రోడ్డుకు దూరంగా నిలబడాలి , ప్రదాన రహదారులలో ఆటోలలో ప్రయాణం మంచిదికాదు, రోడ్ల పై ధాన్యం, లేదా వ్యవసాయ పంటలు పోసి రోడ్లపై పడుకోరాదు, రాత్రి వేళ సైకిళ్లపై ప్రయాణించరాదు, స్కూలు పిల్లలను పరిమితికి మించి రిక్షాలు, ఆటోలలో ఎక్కించరాదు, ఈ అవగాహనా కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ చిరంజీవితోపాటు దీపక్ సిబ్బంది సాల్గొన్నారు.

## మండల వైసీపీ కన్వీనర్‌గా ఊట్ల నాగేశ్వరరావు

**అద్దంకి రూరల్ డిసెంబరు 11 ,ప్రభాతవార్త**



సంతమాగులూరు మండల వైసీపీ కన్వీనర్‌గా కుందుర్రు ఉగ్రామానికి చెందిన ఊట్ల నాగేశ్వరరావును నయమిస్తూ ఆపార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. తనపై నమ్మకం ఉంచి తనకు కన్వినర్ గా అవకాశం కలి ంపిచన అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డిని, పార్టీ అద్యక్షులు వై యస్ జగన్మోహనరెడ్డికి , వై వీ సుబ్బారెడ్డి సోదరులకు, బాపట్ల జిల్లా పపార్టీ అద్యక్షులు మేరుగ నాగార్జునకు ఊట్ల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు పెద్దల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

## ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన కారు

### - కారులో ప్రయాణికుడు ఒకరు మృతి నలుగురికి గాయాలు



**అద్దంకి రూరల్ ,డిసెంబరు 11 ,ప్రభాతవార్త**

ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుక నుండి వేగంగా వస్తున్న కారు డ్రైవర్ అదుపు తప్పి ఢీకొట్టడంతో కారులో డ్రైవర్ ప్రక్క సీట్లో ప్రయాణిస్తున వ్యక్తికి త్రీవగాయాలై మృతి చెందగా నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిలో సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గొట్టిపాటి కాలనీ సమీపంలో శనివారం జరిగిన ఈ ప్రమాదంలో కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు(55) కు తీవ్రవ గాయాలు కావడంతో అక్కడి కక్కడే కన్ను మూశాడు. వివరాలలోకి వెళితే రావినూతల గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు హైదరాబాదు నుండి తన కుటుంభ సభ్యులతో సం క్రాంతికి స్వగ్రామం బయలు దేరాడు. పుట్టవారిపాలెం సమీపంలోకి వచ్చే సరికి కారు డ్రేవర్ అదుపు తప్పి ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ రోడ్డుపై అడ్డంగా ఫల్టీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలు అయ్యాయి. నెల్లూరు జిల్లా కావలికి చెందిన ట్రాక్టర్ పల్నాడు జిల్లాలో దమ్ము పనులు ముగించుకుని స్వగ్రామం వెలుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బాదితుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని మృతదేహనికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

## ఆగి ఉన్న మోటార్ బైకును వెనుక నుండి మరో బైకు ఢీ

### - ఒకరికి గాయాలు

**అద్దంకి రూరల్ డిసెంబరు 11 ,ప్రభాతవార్త**



ఆగి ఉన్న మోటార్ బైకును వెనుక నుండి మరో బైకు ఢీ కొన్న ఘటనలో ఒకరికి తీక్ర గాయాలయ్యాయి. గుంటూరు-కర్నూలు రహదారిలో పాతమాగులూరు వద్ద శనివారం జరిగిన ఈ ప్రమాదం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌గా దేవినేని

**బల్లికురవ, జనవరి 11, ప్రభాతవార్త**



బల్లికురవ మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌గా మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన దేవినేని కృష్ణబాబును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా దేవినేని కృష్ణబాబు మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో మండల కన్వీనర్ బాధ్యతలు అప్పజెప్పినందుకు అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాపానెమ్ చిన్న హనిమిరెడ్డికి, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి, బాపట్ల పార్లమెంటు పరిధిలోని పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహాకూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు జరిపే విధంగా ప్రభుత్వ విధానాలపై తన శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తానన్నారు.

## పండుగ సమయాల్లో ప్రయాణాలు చేసే వాళ్ల జాగ్రత్తలు పాటించండి

### - మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**బల్లికురవ, జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగకి దూర ప్రాంతాల నుంచి బైక్ లేదా కార్లలో తమ ఊరికి వెళ్తున్న వాళ్ళు జాగ్రత్తగా వెళ్ళండి మీ కోసం మీ ఇంటి వద్ద మీ తల్లి దండ్రులు, అన్నదమ్ములు, అక్క చెల్లెలు, భార్య పిల్లలు, బంధుమిత్రులు, ఎదురు చూస్తు ఉంటారు. బైక్‌పై వెళ్తున్న వాళ్ళు హెల్మెట్ కార్‌లో వెళ్ళే వాళ్ళు సీట్ బెల్ట్ ఉపయోగించడం మర్చిపోకండి పండుగ ప్రతి సంవత్సరం వస్తుంది. కానీ ప్రాణం పోతే మాత్రం తిరిగి రాదు. ముందుగా మీకు మీ కుటుంబ సభ్యులకు సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీరాష్ట్ర ఏపీసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సజ్జలను కలిసిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**జరుగుమల్లి, జనవరి 11, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన, సంక్రాంతి శుభాకాంక్షలు మాజీ మంత్రివర్యులు, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపుసురేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ముఖ్యమైన విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## వైకాపా ప్రభుత్వంలో జగనన్న లేఅవుట్లకు

### ప్రభుత్వం వ్యయం చేసిన నిధులు వృధా



**పెద్దదోర్నాల, జనవరి 9, ప్రభాతవార్త**

ఎక్కడో విసిరేసినట్లు పెద్దదోర్నాల మండలంలో రెండు జగనన్న లేఅవుట్ కాలనీలను వైకాపా ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా సంపూర్ణంగా నిర్మాణానికి నోచుకోలేదు. అరకొర నిర్మించిన బేస్మెంట్లు, లెంటల్ లెవెల్ గోడలు, పెరిగిన పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. పెద్దదోర్నాల కాలనీ 1లో 388 గృహాలు మంజూరు చేసింది. వీటిలో 108 గృహాలకు బిల్లులు డ్రా చేశారు. ఈ కాలనీకి సంబంధించి దోర్నాల, అయినముక్కల, తిమ్మాపురం, హసనాబాద్, కడపరాజుపల్లి, చిన్న దోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాల లబ్దిదారులను కలిపి హసనాబాద్ వద్ద ఒకే చోట జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేశారు. 108 ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వంగృహ నిర్మాణ సంస్థ ద్వారా నగదు రూపంలో లబ్దిదారులకు 48 లక్షల 34 వేల 378 రూపాయలు ఖర్చు చేసి బిల్లులు డ్రా చేసింది. మెటీరియల్ కోసం మరో 22 లక్షల 35 వేల 505 రూపాయలు వెరసి 70 లక్షల 69 వేల 988 రూపాయలు బిల్లులు డ్రా చేసింది. ఈ కాలనీ ఏర్పాటుకు ముందుగా కొండ అంచులు గుంతుల పూడ్చి చదును చేయడానికి, మరియు బోర్లు, రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక మొత్తంలోనిధులు ఖర్చు చేసింది.ఇక పెద్దదోర్నాల రెండో జగనన్నకాలనీ లేఅవుట్ ఎడవల్లి-గంటవానిపల్లి మధ్యలో కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి పక్కన కొండ అంచున తిరుమల దేవుని దేవాలయం వద్ద 99 గృహాలు మంజూరు చేసింది. 99 గహాలు ఎడవల్లి, గంటవానిపల్లి గ్రామాల లబ్దిదారులను కలిపి ఒక చోటనే జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేశారు. ఇందులో 32 గృహాలకు నిధులు డ్రా చేశారు. నగదు రూపంలో లబ్దిదారులకు 17 లక్షల 27 వేల 454 రూపాయలు, మెటీరియల్ పేమెంటన 6 లక్షల 43 వేల 246 రూపాయలు, 23 లక్షల 70 వేల 700 లు నిధులు డ్రా చేశారు. ఈ రెండు కాలనీలకు కలిపి ప్రభుత్వం మొత్తం 94లక్షల 40వేల 583 రూపాయలు ఖర్చు చేసింది. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు కూడా ప్రారంభానికి నోచుకోలేదు. అలాగని కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఆరు నెలలో కూడా ఇళ్ల నిర్మాణానికి నోచుకోలేదు. హసనాబాద్ వద్ద ఉన్న పెద్దదోర్నాల జగనన్న లేఅవుట్ కాలనీ మాకొద్దు అంటూ లబ్దిదారులు నిర్మించుకోవడం లేదు. పైగా మరో ప్రదేశంలో ఏ ఊరికి సంబంధించి ఆ ఊరులోనే ఇళ్ల స్థలాలు ఇస్తే అక్కడ నిర్మించుకుంటామని జగనన్న కాలనీలలో మాత్రం నిర్మించుకునేది లేదని ఇళ్ల నిర్మాణం గాలికి వదిలేశారు.ఇప్పటి వరకు జగనన్న కాలనీలకు ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు వృధా అయ్యాయి. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ గ్రామానికి ఆ గ్రామానికి ఇల్లు మంజూరు అవుతాయని ఆశిద్దాం.

## అచలగాండ్ల తెలికుల సంక్షేమ సంఘం,

### ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కొనకనమిట్ల, జనవరి 11, ప్రభాతవార్త**



పొదిలి పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపంలో శనివారం అచల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, పొదిలి యూనిట్ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో అచల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంఘం(ఏజీటీయుపీఎస్ఎస్) క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంఘం గాండ్ల సామాజిక వర్గానికి రెండు కళ్ళు లాంటివని అందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని హితవు పలికారు. యూనిట్ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ అచల గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సంఘం(ఏజీటీయుపీఎస్ ఎస్) గాండ్ల తెలికుల సామాజిక వర్గం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అధ్యక్షులు వాకా హరికృష్ణ ఆధ్వర్యంలో ముందుంటుందన్నారు. ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ గాండ్ల సామాజిక వర్గ ప్రజలు విద్యాపరంగా ఆర్థికపరంగా అభివృద్ధి సాధించాలని గాండ్ల తెలికుల కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అచల గాండ్ల ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బట్టు పిచ్చయ్య, బట్టు రామారావు, వరికుంట్ల వెంకటేశ్వర్లు, సరైనోడు వెంకటరామయ్య, ఆళ్ళ చెరువు విక్రమార్క్ మోహన్‌రావు, కోటేశ్వరి, చాకిరాల తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంత కట్టుబడి ఉంది

### - గూడూరి ఎరిక్షన్‌బాబు



**యర్రగొండపాలెం,జనవరి11,ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతు,పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిబద్దతతో కట్టుబడి ఉందని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు.య ర్రగొండపాలెం మండంలోని మొగుళ్లపల్లెలో నూతనంగా నిర్మించిన 3గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పెంపకాన్ని ప్రోత్స హించేందుకు ఉపాధి హామి పథకంలో భాగంగా గోకులాలను తీసుకువచ్చి రైతులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు.గోకులం షెడ్లను పశు పెంపకం దారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.యంపిడివో మాట్లాడుతూ ఎన్‌ఆర్‌జిఎస్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గోకులం షెడ్లను ఏర్పాటు చేస్తుందని,వీటిని పాడి రైతులు సద్వినియోగం పర్చుకొని పాడిపశు అభివృద్ధికి కృషిచేసుకోవాలని ఎంపిడివో శ్రీనివాసులు పేర్కొన్నారు.మొగుళ్లపల్లె గ్రామంలో 3గోకులం షెడ్లను 6.30లక్షల విలువ కలిగిన వాటిని శనివారం ఎరిక్షన్‌బాబు ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపివో యం.శైలజ తెలుగుదేశంపార్టి నాయకులు చేకూరి సుబ్బారావు, యం.మంత్రునాక్,చిట్యాల వెంగళ్‌రెడ్డి,కొప్పర్తివెంకటరెడ్డి,వేగినాటి శ్రీను ఎన్‌ఆర్‌జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

**యర్రగొండపాలెం,జనవరి11,ప్రభాతవార్త**



మండంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకల ను నిర్వహించడం జరిగిందని ప్రాజెక్టు సుపర్‌వైజర్ పద్మజఅన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్లస్తంబాల వీధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో అమె పాల్గొని సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు భోగిపళ్ళను పోసి చిన్నారులను ఆశీర్వదించడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది.చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలురామసుబ్బమ్మ, పద్మ, షేక్.షంషాద్, రూత్‌మేరి,రామకూమారి,తిరుపాలమ్మ, శివపార్వతి, నసిమా,విజయలక్ష్మి,రేణుక,కోటేశ్వరి,బేబిరాణి,తదితరులు, పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**తాళ్లూరు, జనవరి 11, ప్రభాతవార్త**



జిల్లా వైకాపా యూత్ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, జిల్లా వైకాపా యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, నాయకులు కటకంశెట్టి శ్రీనివాసరావు, పునూరి దేవదానం, గోపాల్‌రెడ్డి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్‌లను ప్రారంభించిన టీడీపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

**పెద్దారవీడు, జనవరి 11, ప్రభాతవార్త**



పెద్దారవీడు మండలంలోని తోకపల్లె గ్రామంలో శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు పర్యటనలో భాగంగా మినీ గోకులం షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలతో పలు విషయాలను చర్చించారు. కూటమి పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఇష్టాగోష్టి నిర్వహించారు. యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామంలో త్రిపురాంతకం మండలం మేడపి గ్రామాలలో గోకులం షెడ్‌లను ప్రారంభించారు.

## పాడిరైతుల సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తుంది

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**రాచర్ల, జనవరి 11 ప్రభాతవార్త**



పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషిచేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని గౌతవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మేళ తాళాలు, బాణసంచాలతో ఘనంగా స్వాగతం పలికారు. శిలాఫకలకాల ప్రారంభం అనంతరం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి అధిక నిధులు మంజూరు చేసిందని అన్నారు. మినీ గోకులాలు పాడి రైతులకు పోత్సా హకంగా ఉంటాయని వారి అభివృద్ధికి దోహదపడతాయన్నారు. మండలానికి 25గోకులాలు మంజూరు కాగా దాదాపు 15గోకులాలు పూర్తయ్యాయని మిగిలిన 10కూడా పూర్తిచేయడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ ఉపాధిహామీ అధికారులు సమన్వయంతో గోకులాల నిర్మాణాల ప్రక్రియ పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. పాడిపశువులు ఎండ, వాన వడదెబ్బకు గురికాకుండా మంచి ఆరోగ్యాన్ని పొందేందుకు గోకులాలు ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామ అభివృద్ధిలో ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చి తమవంతు పాత్ర పోషిస్తుందన్నారు. కాబట్టి అన్ని వర్గాలకు మేలు చేసే ప్రభుత్వానికి మనమందరం సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి, ఈఓఆర్డి వి అనీల్ కుమార్, ఉపాధిహామీ ఏపి డిఎస్ భాస్కరరావు, ఏపిఓ పి మోషే, ఈసి జె నాగేశ్వరరావు, పశువైద్యాధికారి బి హరిబాబు, వ్యవసాయ శాఖ గిద్దలూరు ఏడిఏ డి బాలాజీ నాయక్, ఏవో షేక్ అబ్దుల్ రఫిక్, వెలుగు ఏపిఎం పి రమేష్ బాబు, టిడిపి నాయకులు కె యోగానంద్, జి జీవనేశ్వరరెడ్డి, ఎన్ శ్రీనివాసులు, వై సంజయ్, పి సనావుల్లా ఖాన్, డి కాశిరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పాపిశెట్టి శ్రీనివాసులు, సూర్నేని రామకోటయ్య, జనసేనా నాయకుడు శంకర్ నాయుడు, స్థానిక సర్పంచ్ ఎం లక్ష్మీదేవీ, ఎంపిటిసి వై వెంకట రాజేశ్వరీ, మండల టిడిపి, జనసేనా, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకుందాం

### - జనసేనా నాయకులు శంకర్ నాయుడు

**రాచర్ల, జనవరి 11 ప్రభాతవార్త**



బ్రిటీష్ సామ్రాజ్యంపై ఉయ్యాల వాడ నరసింహారెడ్డి చేసిన విరోచిత పోరాటానికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఆయనకు నమ్మిన బంటుగా, ప్రాణ స్నేహితుడిగా, సేనాపతిగా వ్యవహరించిన రేనాటి సూర్యుడు వడ్డే ఓబన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మనం కూడా ఆలాంటి దృక్పధం కలిగి ఉండాలని మండల జనసేనా నాయకులు, సామాజిక కార్యకర్త ఉలాపు శివశంకర్ నాయుడు అన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా మండలంలోని గౌతవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఓబన్న చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఓబన్న చేసిన సేవలను కొనియాడారు. బ్రిటీష్ సామ్రాజ్యం అవలంభిస్తున్న విధానాలను ఆయన ప్రతిఘటించడం గొప్ప విషయం అన్నారు. ఉయ్యాలవాడకు ప్రాణ స్నేహితుడిగా, సేనాపతిగా ఆయన వ్యవహరించిన తీరు అమోఘం అన్నారు. 36ఏళ్ళ వయస్సులోనే ఆయన బ్రిటీష్ వాళ్ళ కుట్రలకు, కుతంత్రాలకు బలయ్యారని అన్నారు. అలాంటి వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతైనా బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు పంచాయితీ కార్యదర్శి టి గణేష్, చోళ్ళవీడు పంచాయితీ కార్యదర్శి జి ప్రతాపరెడ్డి, రాచర్ల వెలుగు ఏపిఎం రమేష్ బాబు, చోళ్ళవీడు సర్పంచ్ జి వెంకట నారాయణ, చోళ్ళవీడు టిడిపి నాయకులు మామిడిశెట్టి రంగస్వామి, జనసేనా యువనాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడుకి అండగా నిలిచిన స్నేహితులు

**జరుగుమల్లి, జనవరి 11, ప్రభాతవార్త**



తనతో పాటు 25 సంవత్సరాలు క్రిత టెన్త్ క్లాస్ చదివిన విద్యార్థులు, వారి సహచర మిత్రుడు జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామానికి చెందిన పాలేటి శ్రీహరి(40), ఈనెల 2వ తేదీన హైదరాబాద్‌లో గుండెపోటుతో మరణించారు. అతనికి భార్య, రజనీకుమారి (35), కుమార్తె జాగృతి(8), ఒక బాబు(4) సంతానం కలిగి ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి విద్యార్థులు ఆ కుటుంబానికి అండగా ఉంటామని ముందుకు రావడం జరిగింది. 1999-2000 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, వెలుగొండ నందు టెన్త్ క్లాస్ చదివిన వీరంతా కలిసి 65,100లు ఆర్థిక సహాయాన్ని శ్రీహరి కుమార్తె జాగృతి పేరు మీద పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఫిక్స్ చేసి రసీదుని ఈ రోజు వావిలేటిపాడు లో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు నారాయణ మూర్తి, బాలసత్యం, ఆంజనేయులు, రాఖేష్ శర్మ, కోటి,రమేష్, బాలకృష్ణ, తిరుపతిస్వామి తదితరులు పాల్గొని తమ మిత్రుడుకి ఘన నివాళులర్పించారు.

## స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా మార్చాలని

### కేంద్రమంత్రికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ

- స్పందించి సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి గడ్కరి
- ప్రత్యేక అధికారిణి పంపి పరిశీలిస్తామని లేఖ
- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, జనవరి 11, ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలోని పలు కీలక స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు కేంద్ర మంత్రి నితన్ గడ్కరి స్పందించారు. ఎమ్మెల్యే ఏలూరి రాసిన లేఖకు ఆయన సమాధానం పంపారు. తక్షణమే స్టేట్ హైవేలను నేషనల్ హైవేలుగా మార్చేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామని ఇందుకోసం ఒక ప్రత్యేక అధికారిణి పంపిస్తామని లేఖలో పేర్కొన్నారు. లేఖలో ప్రస్తావించిన ప్రధానరహదారులను నిబంధనల ప్రకారం అప్‌డేట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు కోరుతున్నామన్నారు. అభ్యున్నతికి పాటుపడుతూ సకాలంలో స్పందిస్తూ చర్యలు చేపడుతున్న కేంద్రమంత్రి నితన్ గడ్కరికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రతిపాదించిన హైవేల వివరాలు ఇలా.. గుంటూరు టు నాగులుప్పలపాడు వయా ప్రత్తిపాడు, పెద్ద నందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు వరకు 83.120 కిలోమీటర్లు స్టేట్ హైవేని నేషనల్ హైవేగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. అద్దంకి టు మోటుపల్లి వయా రేణగివరం, అలవలపాడు, చందలూరు, కొణికి, ఇంకొల్లు మీదుగా మోటుపల్లి వరకు 40.90 కిలోమీటర్లు స్టేట్ హైవేని నేషనల్ హైవేగా మార్చాలని వివరించారు. బాపట్ల టు మార్టూరు వయా నర్సాయపాలెం, కంటకపాలెం, చెరుకూరు, వీరన్నపాలెం, కొమరినేనివారిపాలెం, ఉప్పుటూరు, పర్చూరు, యద్దనపూడి, మీదుగా దేగరమూడి ఎన్‌హెచ్16 వరకు 53కిలోమీటర్లు రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కేంద్ర మంత్రి గడ్కరిని కోరారు.

## పానెం చిన హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈదా, గునుపూడి



**అద్దంకి రూరల్ జనవరి 11 ,ప్రభాతవార్త**
అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి ని ఇటీవల నూతనంగా వైసీపీ బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా నియమించిన ఈదా శ్రీనివాసరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు గునుపూడి రఘురామ గుప్తాలు శనివారం అద్దంకి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి కృతజ్ఞలు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పానెం చిన హనిమిరెడ్డి



**అద్దంకి రూరల్ జనవరి 11 ,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి శనివారం నియోజకవర్గంలోని పలు కుటుంభాలను పరామర్శించారు. అద్దంకి మండలం దేనువకొండ కాలనీకి చెందిన గోకతోటి వెంకటప్రసాద్ ఇటీవల మృతి చెందగా ఆయన పెద ఖర్మకు పానెం చిన హనిమిరెడ్డి నాయకులు కార్యకర్తలతో కలసి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కొరిశపాడు గ్రామంలో వైసీపీ కార్యకర్త గోలిరమణబాబుగారి తండ్రి గోలి శ్రీనివాసులు ఇటీవల మృతి చెందగా ఆయన పెద ఖర్మకు హజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిజగుడిపాడు కార్యకర్త కల్లం అంజిరెడ్డి ఇటీవల మ1తి చెందగా ఆయన పెదఖర్మ కార్యక్రమంలో పానెం చిన హనిమిరెడ్డి నాయకులతో కలసి పాల్గొని నివాళు లర్పించి పారమర్శించారు.

## అద్దంకి నియోజకవర్గంలో మండల వైసీపీ కన్వీనర్లు వీరే

**అద్దంకి రూరల్ జనవరి 11, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలో వైసీపీని బలోపేతం చేసే దిశగా పార్టీ చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు మండల కన్వీనర్లను నియమించారు. అద్దంకి పట్టణ కన్వీనర్‌గా కాకాని రాధాకృష్ణమూర్తి,అద్దంకి మండల కన్వీనర్‌గా గుజ్జుల జగన్మోహనరెడ్డి, సంతమాగులూరు మండల కన్వీనర్‌గా ఊట్ల నాగేశ్వరరావు, బల్లికురవ మండల కన్వీనర్‌గా దేవినేని కృష్ణబాబు, జు.పంగులూరు కన్వీనర్‌గా రాపూరి శ్రీనివాసరావు, కొరిశపాడు మండల కన్వీనర్‌గా పాలపర్తి శ్రీధర్(చిట్టి) ని నియమిస్తూ పార్టీ కేంద్రకార్యాలయం ప్రకటించింది.

## పాడి పరిశ్రమ అభివృద్ధికే గోకులం షెడ్లు



**తాళ్లూరు, జనవరి 11, ప్రభాతవార్త**
పాడి రైతుల అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం గోకులం షెడ్లు నిర్మించి ఇస్తోందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివరాంపురం లో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్‌ను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి పశువుల, గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ గోకులం షెడ్లను ప్రవేశ పెట్టిందన్నారు. మండల అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ వీటిని పశుపోషకులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే.సుందరరామయ్య, టీడీపీ నాయకులు శాగం కొండారెడ్డి, మానం రమేష్‌బాబు, గొల్లపూడి వేణుబాబు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి, పిన్నిక రమేష్, పాశం సూరిబాబు, రాచకొండ వెంకట్రావు, రామకోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, ఏపీవో మురళీ, పశువైద్యాధికారి ప్రతాపరెడ్డి, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## సంక్రాంతిని సంబరంగా జరుపుకోండి

### - చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### - సీఐ భీమానాయక్



**పామూరు, జనవరి 11, ప్రభాతవార్త**
హిందువుల అత్యంత ప్రీతిపాత్రంగా ప్రేమించి ఆరాధ్యంగా భావించే సంక్రాంతి పర్వదినాన్ని సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ ఆహ్లాదకరంగా ఆనందంగా గడుపుకోవాలని సీఐ భీమానాయక్ కోరారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒక సారి పంటలు చేతికి వచ్చే సమయంలో సంప్రదాయబద్దంగా గంగిరెద్దుల ఊరేగింపులు, హరిదాసుల భజనల నడుమ, రంగువల్లుల నడుమ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆస్వాదించే పండుగను ప్రతి ఒక్కరూ తమ కుటుంబంతో తత్సంబంధం కలిగి ఉండాలని ఆయన కోరారు. అలా కాకుండా గ్రామ సీమల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు అయిన కోడిపందెం, జూదం, పేకాట తదితర వ్యసనాలకు లోనైనట్లయితే అట్టివారిపై పర్వదినాలైన చూడకుండా తీసుకోబోయే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నాడు సుదూర ప్రాంతాల నుంచి బంధువర్గం ఇళ్లకు చేరి ఎంతో ఆప్యాయంగా అనురాగంగా గడుపుకునే రోజుల్లో ఇటువంటి గ్రామాల్లో చిచ్చు పెట్టే కార్యక్రమాలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే గ్రామంలో అట్టివారిపై తీసుకునే చర్యలకు వారు బాధ్యత వహించల్సిందే కాకుండా సమాజంలో వెలివేయబడినట్లుగా ఉంటుందని సీఐ భీమా నాయక్ తెలిపారు. ప్రశాంతంగా పల్లెసీమల్లో ఏడాదికి ఒక రోజు వచ్చే సంక్రాంతి, భోగి, కనుమ పండుగలను వ్యవసాయ కుటుంబాలు ఎంతో సాంప్రదాయబద్దంగా జరుపుకోవాలని, ఇంటిల్లి పాది ఒకటిగా ఉండి పలువురికి ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిషోర్‌బాబు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న గొప్ప పోరాటయోధుడు



**ఒంగోలు, ప్రభాతవార్త**
వడ్డే ఓబన్న గొప్ప పోరాటయోధుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఆర్వో బి.చిన్న ఓబులేషు అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 1807లో ప్రస్తుత నంద్యాల జిల్లా సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో ఓబనన జన్మించారని చెప్పారు. అప్పట్లో గ్రామ రక్షకునిగా పని చేశారని చెప్పారు. బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో బ్రిటీషన పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. సుమారు 9వేల మంది స్థానికులతో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలు పెట్టారని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమంలో ఓబన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. తొలి స్వాతంత్ర్య సంగ్రామంగా చెప్పుకునే 1857 నాటికంటే ముందే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఓబన్న ధైర్య సాహసాలు అసాధారణమని మంత్రి కొనియాడారు. ఇంతటి గొప్ప పోరాట యోధుడి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తొలిసారిగా ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. మేయర్ మాట్లాడుతూ పోరాట ప్రతిభకు ప్రతిరూపంగా ఓబన్న నిలిచారని కొనియాడారు. బాలాజీ మాట్లాడుతూ ఓబన్న గొప్ప బీసీ నాయకుడని అభివర్ణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట వీరులను స్మరించుకోవడం సముచితమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో అప్పట్లో కింది స్థాయి ఉద్యోగిగా ఉన్న ఓబన్న దీక్షాదక్షతులు నేటి ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు వల్లెపు రాఘవులు, కుంచాల వెంకటేశ్వర్లు, తన్నీరు ఆంజనేయులు, శివప్రసాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బోడవాడలో గోకులం షెడ్డును ప్రారంభించిన పువ్వాడి, యారవ, బొల్లా



**పామూరు, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని బోడవాడ గ్రామంలో పశుపోషకులకు అవసరమైనటువంటి రూ.2.50లక్షలు విలువ చేసే గోకులం షెడ్డును మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువనేత, యువపారిశ్రామికవేత్తలు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహ చౌదరి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సీమల్లో పాడి పరిశ్రమలపై ఆధారపడిన ప్రతి ఒక్కరిని ఆదుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. వ్యవసాయం తరువాత పాడిపరిశ్రమమే ప్రజలకు జీవనాధరంగా మారిందని, అట్టివారికి ప్రోత్సాహకంగా ప్రభుత్వం నిధులు కేటాయించి వారిని ఉత్సాహపరిచేందుకు అనేక పథకాలు రూపొందిస్తున్నారని అన్నారు. గ్రామానికి ఒకటి మంజూరైనప్పటికి త్వరలో ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరేలా శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగాబీసీ రుణాలు మంజూరు అయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ సంబంధిత కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని జీవనోపాదికి అవసరమైన యూనిట్లను ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాల్యాద్రి, పామూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు ఖాజా రహంతుల్లా, మాలకొండయ్య, శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మాజీమంత్రి సురేష్, మాజీ ఎమ్మెల్యే పోతుల





**పొన్నలూరు, జనవరి 11, ప్రభాతవార్త**
వెంకుపాలెం మాజీ సర్పంచ్ ముండ్లమూరి వెంకటేశ్వర్లు దశదినకర్మకు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు, ఈదర హరిబాబు, కొండపి వైఎస్సార్‌సీపీ మాజీ ఇన్‌చార్జ్ మాదాసి వెంకయ్య హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశదిన కర్మకు మండలంలోని పలు పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈశ్వర్‌రెడ్డిని పరామర్శించిన పోతుల రామారావు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పొన్నలూరు మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు శనివారం నాడు ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుములు సాంబశివరావు పాల్గొన్నారు.

## కురిచేడు గంధమహోత్సవంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ



**కురిచేడు, జనవరి 11, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కురిచేడులో నాగూర్ మీరావలి షరీఫ్ గంధమహోత్సవం శనివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, ఆమె భర్త, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కురిచేడు పట్టణ ముస్లిం సోదరులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, నాయకులు షేక్ సునీల్, మస్తాన్‌వలి, టీడీపీ ప్రధాన కార్యదర్శి గురునాధం, నాయకులు పెద్దిరెడ్డి, జనసేన, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు



**జరుగుమల్లి, జవనరి 11, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఉన్న కామేపల్లి, జరుగుమల్లి పీహెచ్‌సీని డీఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆరోగ్యశాఖ బృందంతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఆసుపత్రి అభివృద్ది కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వినియో సంబంధిత నిధుల రికార్డులను వారు పరిశీలించారు. ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు, మందులు పంపిణీ వివరాలను ఆసుపత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఆసుపత్రికి వచ్చేటువంటి పేషెంట్లకు అందుబాటులో ఉండి వారికి వైద్యం అందించే విషయంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లుతో పాటు ఆరోగ్య శాఖ బృందం, మండల వైద్యాధికారి డాక్టర్ కావ్య, సీహెచ్ఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మారం వెంకారెడ్డికి ఘన స్వాగతం



**చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త**
తమ విశిష్ట సేవలకు గాను, తమిళనాడు యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుని చీమకుర్తికి చేరుకున్న మారం వెంకారెడ్డి కి వారి అభిమానులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. వారి వాహనానికి ఎదురేగి, పూలమాలలు వేసి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ మార వెంకారెడ్డి ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తమిళనాడుకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి డాక్టరేట్ను బహూకరించింది. ఈ సందర్భంగా చీమకుర్తిలోని వారి నివాసానికి శనివారం పెద్ద సంఖ్యలో హాజరై పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్, చింతకింది అశోక్, పేరం శ్రీనివాసరావు, పోకూరి రామకృష్ణారెడ్డి, నుసు అశోక్ రెడ్డి, అంబటి గోపి చంద్, కోటా రాములు, బడే దశరథ రామిరెడ్డి, బాదం భాస్కర్ రెడ్డి, దండు మధుసూదన్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## గోకులం షెడ్ల ప్రారంభం



**చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త**
చీమకుర్తి మండలం లోని మువ్వవారిపాలెం, గోనుగుంట పంచాయతీలలో మినీ గోకులం షెడ్లను చీమకుర్తి మండల స్పెషల్ ఆఫీసర్ కుమార్ శనివారం ప్రారంభించారు. రెండు పశువులను షెడ్ కి లక్షన్నార రూపాయలు, నాలుగు పశువులకు 1.85 లక్షలు, ఆరు పశువులకు 2.30 రూపాయలను యూనిట్లకు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ఎండిఓ రాఘవేంద్ర, ఏపీడి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొండపి మండలాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు



**కొండపి, జనవరి 11 ,ప్రభాతవార్త**
కొండపి మండలంలోని కొన్ని హెల్త్ సెంటర్లను డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ టి వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొండపి -1 వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. అక్కడ పనితీరును అడిగి తెలుసుకుని గర్భిణీ స్త్రీలను 12వారాలకు ముందు నమోదు చేయాలని వీళ్ళకు అబా ఐడి తప్పనిసరిగా ఉండాలని వారికి ఏప పరీక్షలు వెల్‌నెస్ సెంటర్‌లో జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిష్టర్లు తనిఖీ చేశారు. తాటాకులపాలెం గ్రామంలో శనివారం జరుగుతున్న పిల్లల టీకాల కార్యక్రమం అక్కడ ఉన్న ఏఎన్ఎంను అడిగి తెలుసుకుని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అక్కడి నుండి పెట్లూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వార్డులను, ల్యాబ్ రూమ్‌ను, ఆపరేషన్ గదిని, ఫార్మసి రూమ్‌ను, వ్యాక్సిన్ నిల్వ ఉంచు ఐసిఆర్‌ను, టెంపరేజరు ఎలా ఉందో తనిఖీ చేవారు. స్టాఫ్ నర్సును తాను చేయు విధులను గురించి చెప్పమని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఇంకా మెరుగు పరచాలని వైద్యులకు సూచించారు. ఇప్పుడు జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రతిరోజు ఎంఎల్‌హెచ్‌సి, ఏఎన్ఎం కలిసి 18సంవత్సరాలు నిండిన వారికి రోజుకు 60మందిని తప్పనిసరిగా చూడాలని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ ఎం రవిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ కెఎల్ లక్ష్మీ నారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరంగనాయక స్వామివారి కళ్యాణం





**రాచర్ల, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని జెపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో శ్రీ రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పూజారులు అన్నవరం వెంకట రంగాచార్యులు, అన్నవరం లక్ష్మీమాధవలు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. స్వామివారి కళ్యాణమహోత్సవం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా కార్యనిర్వహణాధికారి బి రమేష్ ప్రత్యేక ఏర్పాటు చేయించారు. ఆలయ సిబ్బంది ఎస్ రాజేశ్వరరావు, డి రాంబాబు, ఎస్ లక్ష్మయ్య తదితరులు భక్తులకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వర రాజు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇస్తూ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సత్ర నిర్వాహకులు కన్నసాని గోపాల్ రావు, తోట చంద్రయ్యలు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఘనంగా గంగాలోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ధనుర్మాస వేడుకల్లో భాగంగా శనివారం నాడు 27వ రోజున ఘనంగా గంగాలోత్సవ వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు పి.అజయ్‌బాబు ఆధ్వర్యంలో తిరుప్పావు పారాయణం, విశేష అర్చన, కోడల్ కొంగల్ పూజ తదితర ప్రత్యేక పూజలు స్వామివాళ్లకు నిర్వహించారు. వేద పండితులు పి.శేషవరప్రసాద్ చార్యులు, పి.అజయ్ కుమార్, వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామివాళ్లకు గంగాలోత్సవ పూజలను నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏం.చెంచుతర్నం, సెక్రటరీ శిఘాకొల్లి వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జి.శరత్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.ధనశేఖర్, కమిటీ సభ్యులు శిఘాకొల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న, జి.బద్రి నారాయణ, వి.శేషారావు, పి.సుబ్రహ్మణ్యం, పి.ఆంజనేయులు, కే.భార్గవ్ తదితరులు ఈ వేడుకలను పర్యవేక్షించారు.

## సీతారామస్వామి వారి ఆలయంలో వైభవంగా గంగాలోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని సీతారామస్వామి నిత్య భజన మందిర ఆలయంలో ధనుర్మాస వేడుకల్లో భాగంగా శనివారం నాడు గోదాదేవి, రంగనాయక స్వాములకు వైభవంగా గంగాలోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు వి.నాగసాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్మామివాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య ఆలయ నిత్య భజన మందిర కమిటీ , మహిళలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ప్రతి రోజు స్వామివాళ్లకు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ శిఘాకొల్లి సత్యనారాయణ, సెక్రటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఈ నెల 15న ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. మహిళలు ప్రతిరోజు అధిక సంఖ్యలో ఈ ధనుర్మాస వేడుకల పూజల్లో పాల్గొంటున్నారు.

## గోకులం షెడ్లు ప్రారంభం



**చిన్నగంజాం, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని సంతరావూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రాయితీపై రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లను శనివారం మాజీ జడ్పీటీసీ యర్లగడ్డ లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం గోకులం షెడ్లను ఏర్పాటు చేసిందని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లక్ష్మీదేవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గడ్డి మందు కొట్టడంతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### - రైతులను మోసం చేసిన విజయ ఫెర్టిలైజర్స్ షాపులైసెన్స్ రద్దు చేయాలి

### - సిఐటియు నాయకులు టి ఆవులయ్య



**గిద్దలూరు రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**
గిద్దలూరు మండలంలోని వెల్లుపల్లె, వెంగళరెడ్డిపల్లె గ్రామాలలో రైతు నవంబర్ 25వ తేదీన దాదాపు 50ఎకరాలలో 10మంది రైతులు శనగలో గడ్డి ఎక్కువగా ఉందని వెంగళరెడ్డిపల్లెలోని విజయ ఫెర్టిలైజర్స్ షాపు నంద గడ్డిమందును తెచ్చి ఆ రైతులు శనగ పంటపైరులో పిచికారి చేయగా శనగ మొత్తం నల్లగా మాడిపోయి పంట నష్టం జరిగిందని ఆ నష్టం జరిగిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని శనివారం సిఐటియు నాయకులు టి ఆవులయ్య ప్రభుత్వాన్ని కోరారు. దెబ్బతిన్న శనగ పంటను ఆయన పరిశీలించి మాట్లాడుతూ రైతులను మోసం చేసిన విజయ ఫెర్టిలైజర్స్ షాపుపై చర్యలు తీసుకోవాలని రైతుకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతుకు జరిగిన నష్టంపై అంచనావేసి ఏ కంపెనీలో అయితే రైతు మందులు కొని పిచికారి చేశారో ఆ కంపెనీ యాజమాన్యంపై అమ్మిన ఫెర్టిలైజర్‌షాపు యజమానిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు న్యాయం జరగకపోతే కార్మిక సంఘాలుగా ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు విశ్వనాధరెడ్డి పాల్గొన్నారు.

## గొనసపూడి గ్రామంలో రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలు

**చిన్నగంజాం, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని గొనసపూడి గ్రామంలో సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో చిన్నగంజాం మండలం గొనసపూడి రాష్ట్ర స్థాయిలో ముగ్గుల పోటీలు జనవరి 13న భోగి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వివరాలు తెలియజేస్తూ.. ప్రధమ బహుమతి రూ.55555, 2వ బహుమతి రూ.25,555, ఇద్దరికి 3 వ బహుమతి రూ.10,555 ముగ్గురికి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో తెలుగింటి ఆడపడుచులు ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి సహాయకులుగా ఒక మనషిని మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. ముగ్గులకు అవసరమైన రంగులు సామాగ్రి తెచ్చుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన వాళ్లు 12 సాయంత్రం ఐదు గంటల్లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. వివరాలకు 9849084710 నార్నె సత్యనారాయణ, 8555028775 కే.అనిల్‌ను సంప్రదించాలని కోరారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు భోగి పళ్ళ పండుగ



**మద్దిపాడు, జనవరి 11, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలలో చిన్నారులకు భోగి పళ్ళ పండుగను నిర్వహించారు. భోగి పళ్ళను చిన్నారుల వారిపై ఉన్న చెడు దృష్టి పోయి వారికి నారాయణుడి అనుగ్రహం కలుగుతుందని సమితి కార్య నిర్వహకు రాలు సౌజన్య దాసాజీ అన్నారు. మద్దిపాడు గ్రామంలో ఉన్న అమ్మ భగవాన్ గుడి సభ్యులు చిన్నారుల తలపై భోగి పళ్ళను పోసి వారి భవిష్యత్తు సౌభాగ్యమానంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు కోమలి, మల్లేశ్వరి, ఆదిలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, కల్కి సేవా సమితి సభ్యులు శేషగిరిరావు, సంధ్య, వనజ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనాలు

## - పాల్గొన్న ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి

### - ఆధ్యాత్మిక ప్రవచకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు




**ఒంగోలు,జనవరి 11,ప్రభాతవార్త**

ప్రపంచ ప్రజలందరికీ సమానమైన ప్రేమను పంచే నీలమేఘశ్యాముడు శ్రీకృష్ణపరమాత్మ అని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. గాంధీరోడ్డులో టీటీడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవనంలో ఎంపీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ధనుర్మాస వ్రతం పరమపవిత్రమైందని అన్ని కోర్కెలు తీరుస్తుందన్నారు. నెల్లూరులోని మాగుంట లేఅవుటల్‌లో తమ ఆధ్వర్యంలో నడుస్తున్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు చేస్తున్న తిరుప్పావై ప్రవచనానికి తాను గత నాలుగు సంవత్సరాలుగా వినేందుకు వస్తున్నానని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రవచకులుగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించారని ప్రశంసించారు. గంటసేపు కూర్చొని తిరుప్పావై 27వ కూడారై పాశురాన్ని విన్నారు. ఈ సందర్భంగా ప్రవచనకర్త పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఎంపీ మాగుంట సత్కరించారు. ఎంపీ మాగుంటను గీతీమందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు ,భక్తబృందం సత్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం,తాతా ప్రసాద్,రంగసాయి,బెల్లం సత్యనారాయణ,గీతామందిర భక్తబృందం కృష్ణ,సురేఖ, డోగిపర్తి సుబ్రహ్మణ్యం ,రాజేశ్వరి ,మువ్వల సుబ్బారావు,విజయలక్ష్మి,గుర్రం రాజేష్‌లను సత్కరిరచారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న వెంకారెడ్డి



**సింగరాయకొండ,జనవరి 11,ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్యాత్మిక సేవా రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా సంతనూతలపాడు నియోజక వర్గం ,చీమకుర్తి మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డికి గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకొని వస్తున్న సందర్భంగా మారం వెంకారెడ్డికి ఆయన యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పూల మాలలతో ఘనస్వాగతం పలికారు. తొలుత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ఈ గొప్ప అవార్డును అందుకోవడంలో ఎంతో సంతోషదాయకమైన విషయమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మారం వెంకారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నర్సింగ్‌హోమ్ వ్యవస్థాపకులు జవహర్ ,మారం పురుషోతం రెడ్ ఓ.ఓ.డి,సిహెచ్.అశోక్,ఏ.నరసింహారావు,మారంశ్రీనివాసరెడ్డి అభిమానులు ,స్నేహితులు పాల్గొన్నారు.

# ఓణీల వేడుకలో పర్యాటక సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ



**మద్దిపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ టీడీపీ నాయకులు గడ్డం రవికుమార్ కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఓణీల వేడుకలో సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. శనివారం వెల్లంపల్లి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం రవి కళ్యాణి కుమార్తె చిరంజీవి మేఘ లాస్య ఓణీల వేడుకలో రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పాల్గొని మేఘలాస్యను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారు వెంట రాష్ట్ర పార్టీ కార్య అదకాస్వాములు, సంతనూతలపాడు మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షులు హరిబాబు, మండవ జయంతిబాబు, మద్దిపాడు సంతనూతలపాడు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, రంపతోటి అంకారావు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు వడ్డంపూడి శ్రీనివాసరావు, పార్టీ యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు(పీఎస్ఆర్)నల్లూరి శ్రీనివాస్, గట్టినేని అయ్యన్న, వెల్లంపల్లి ఎంపీటీసీ సభ్యురాలు అద్దేపల్లి భవాని, వెల్లంపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు ముచ్చు సుబ్బారావు, మండవ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్తాఫర్ విందు వేడుకల్లో పోతినేని



**మద్దిపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డు సాయి ఐటీఐ కాలేజీ నందు ముస్లిం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఇస్తిమా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భాగంగా మాజీ తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు(పీఎస్ఆర్)ఇస్తిమా కార్యక్రమంలోని ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు.

# స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులు



**మార్కాపురం, జనవరి 11, ప్రభాతవార్త**

డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని స్వాతంత్ర యోధుల త్యాగాలను కొనియాడారు. ఇండోపాక్ యుద్ధ కాలంలో జై జవాన్ జై కిసాన్ నినాదంతో భారతదేశాన్ని ఎంతో సమర్ధవంతంగా పరిపాలించిన ఘనత లాల్ బహుదూర్ శాస్త్రిది అని అన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీని ఎదిరించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే భీమన్న అని భీమన్న సమరశీలతను వివరించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ మస్తానయ్య, డాక్టర్ సాధు నాయక్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్పీఓ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల షెడ్లు ప్రారంభం



**వెలిగండ్ల, జనవరి 11, ప్రభాతవార్త**

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం వెలిగండ్ల మండలంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పశువుల షెడ్లు ప్రారంభించడం జరిగింది. మొదటి విడతగా మండలంలో 57.50లక్షల వ్యయంతో 25మంది లబ్దిదారులను ఎంపిక చేసి అత్యంత వేగంగా నిర్మాణం చేయటం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో 25 షెడ్లు వివిధ దశలలో ప్రగతిలో ఉండగా ఇప్పటికే 17 షెడ్లు పూర్తి చేయటం జరిగింది. రామగోపాలాపురం, రామలింగాపురం, గన్నవరం గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్కే మహబూబ్‌భాషా, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఏపీవో శ్రీనివాసనాయక్, ఇంద్ర భూపాల్‌రెడ్డి, మీనిగ కాశయ్య, గోనా ప్రతాప్, సలోమాన్, చిలకల వెంకటేశ్వరరెడ్డి, బొబ్బ రమణారెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి(పైలెట్), రావి శ్రీను, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం దళిత కాలనీలో నీటి సమస్య పరిష్కరించండి



**రాచర్ల, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని గుడిమెట్ట పంచాయితీ పరిధిలోని రామాపురం గ్రామ దళిత కాలనీలో నీటి సమస్య ఏర్పడిందని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీ పెద్దలు ఇల్లూరి ప్రేమ్ కుమార్, ఇల్లూరి భాస్కర్, ఇల్లూరి జీయ్య, ఇల్లూరి పుల్లయ్యలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. దళిత కాలనీలో దాదాపు 50కుటుంబాలు నివాసం ఉంటున్నాయని త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. గత నాలుగురోజుల నుండి నీటి సమస్య మరీ తీవ్రమైందని దీంతో మహిళలు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. కాలనీలో సింగిల్ ఫేస్ మోటారు ఉన్నప్పటికీ అది ఉపయోగంలో లేదని ప్రస్తుతం మరమ్మతులకు గురై రెండు, మూడు నెలలు కావస్తుందని దానిని ఇంతవరకు మరమ్మతులు చేయించలేదని ఒకవేళ చేపించినా అది తరచూ మరమ్మతులకు గురవుతుందని వారు తెలిపారు. గ్రామ సమీపంలోని సిద్ధిభైరవేశ్వర ఆలయం నుండి పైపులైన్ ద్వారా గ్రామానికి మరియు కాలనీకి నీరు సరఫరా జరుగుతుందని ఆ నీటిని తాము ప్రస్తుతం వినియోగించుకుంటున్నామని అయితే ఎక్కడ ఏలోపం సంభవించిందో తెలియదు కానీ అప్పుడప్పుడు ఆ పైపులైన్ ద్వారా తమ కాలనీకి నీరు సరఫరా కావడం లేదని ప్రస్తుతం నాలుగురోజుల నుండి పూర్తిగా సరఫరా నిలిచిపోయిందని వారు తెలిపారు. గ్రామంలో అక్కడ ఒకటి ఇక్కడ ఒక సింగిల్ ఫేస్ మోటార్లు ఉన్నా వ్యయ ప్రయాసలతో అక్కడికి పోయి తెచ్చుకున్న అవి త్రాగేందుకు పనికిరావడం లేదని వారు తెలిపారు. పైగా అన్నిట్లో ఫ్లోరిన్ అధికంగా ఉండి అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు కలుగుతున్నాయి అన్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి తమ కాలనీలో ఏర్పడ్డ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వడ్డే ఓబన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



**రాచర్ల, జనవరి 11, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నమ్మినబంటుగా, మంచి స్నేహితుడిగా, సేవాపతిగా నిలిచిన వడ్డే ఓబన్న త్యాగం మరువలేనిదని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా మండలంలోని గౌతవరం గ్రామంలో ఓబన్న జయంతి కార్యక్రమం శనివారం నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజనంపై సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటంలో వడ్డే ఓబన్న ఆయన వెంట నిలిచి ఒక మంచి స్నేహితుడు, సేనాపతిగా వ్యవహరించాడని నరసింహారెడ్డికి నమ్మిన బంటుగా ఉన్నాడని అన్నారు. బ్రిటీష్ పాలనలో భరణాలు అధిక పన్నులు బలవంతంగా వసూలు చేసే సందర్భాల్లో వాటికి వ్యతిరేకంగా 1845లో సైరాతో మొదలైన ఉద్యమంలో ఓబన్న సైన్యాధికారిగా పనిచేశారని ఆయన అన్నారు. నరసింహారెడ్డి, ఓబన్నలు ఇరువురు గిద్దలూరు కృష్ణంశెట్టిపల్లి గ్రామాల మధ్యలో జగన్నాథ కొండ వద్ద తమ బలగాలతో ఉన్నారని ఒక దేశద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటీష్ బలగాల భీకర పోరు జరిపాయని ఆ పోరులో ఓబన్న వీరమరణం పొందారని అప్పటికీ ఓబన్న వయస్సు 39ఏళ్లు అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి సేవలను, త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఓబన్న ఆశయాలను, ఆదర్శాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్, పార్టీ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, ఉలాపు శంకర్ నాయుడు, బత్తిని రామకృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

## - పల్లె వాతావరణాన్ని తలపించిన రంగోలిలు



**పెద్దారవీడు, జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ అన్నా వెంకట రాంబాబు, దుర్గాకుమారి, కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణచైనత్య, అనూషమేడంలు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన పండుగ అయిన సంక్రాంతి సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది పాల్గొని ఈ వేడుకలను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యార్థులు, సిబ్బంది, గాలిపటాలను ఎగురవేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

**రంగోలి పోటీలలో సృజనాత్మకతను ప్రదర్శించిన విద్యార్థులు :**

ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలలో విద్యార్థులు అద్భుతమైన రంగోలి డిజైన్‌లతో తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చారు. కొందరు విద్యార్థులు హరిదాసు వేషధారణలో పాల్గొని సంక్రాంతి సంప్రదాయాన్ని ప్రతిబింబించారు. అలాగే జానపద నృత్యాలు, సంగీతం, మరియు నాటకాలతో విద్యార్థులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వివిధ పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు మరియు సిబ్బంది చూపిన చురుకుదనానికి, కృషికి మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలు మన సంస్కృతి వైభవాన్ని పునరుద్దరించడంలో, మరియు విద్యార్థులు తమ మూలాలను గుర్తు చేసుకోవడంలో ముఖ్యపాత్ర పోషించాయి. సంక్రాంతి సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు, పి రామ్మోహన్, డాక్టర్ జేవి అనీల్ కుమార్, కె రాముడు, కె కిశోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ అమృతవల్లి, పి మనోహర్,ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీకుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కామూరి



**కొమరోలు, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని ముక్తాపురం సమీపం లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన రెడ్డిచెర్ల గ్రామానికి చెందిన షేక్షావలిని వైసిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కామూరి రమణారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కామూరి రమణారెడ్డి షేక్షావలి నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని సమయానికి మందులను తీసుకుంటూ ఆరోగ్యాని కాపాడుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆయన షేక్షావలికి సూచించారు. షేక్షావలిని ఆయనతోపాటు పలవురు వైసిపి కార్యకర్తలు పాల్గొని పరామర్శించారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

## - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**రాచర్ల, జనవరి 11 ,ప్రభాతవార్త**

అధైర్య పడొద్దు అండగా ఉంటానని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని ఫారం గ్రామానికి చెందిన దూదేకుల ఖాశిం సాహెబ్ (డీకె) ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్సల అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శనివారం ఫారం గ్రామానికి చేరుకొని ఖాశింను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భయపడాల్సిన పనిలేదని తామంతా తోడుగా ఉంటామని తెలిపారు. సమయానికి తింటూ మందులు వాడుతుండాలని అన్నారు. ఏదైనా అవసరమైతే తమను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె యోగానంద్, జి జీవనేశ్వర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసులు, డి కాశిరెడ్డి, పి సనావుల్లా ఖాన్, వై సంజయ్, టి సుధాకర్, సిహెచ్ ఆరోగ్యం, వై రవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో ధనుర్మాస వేడుకలు



**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

కనిగిరి శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానం నందు ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదా రంగనాథస్వామి వారికి కూడారై పొంగళ్ళు కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. ఉదయం సామూహిక తిరుప్పావై పాశురములను చదివారు. అష్టోత్తర నామ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి సేవా బృందం మహిళలు పొంగళ్ళు నైవేద్యం పెట్టారు. సామూహిక కీర్తనలు పఠించారు. ఈ రోజు శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహములకు తైలాభిషేకం, నవగ్రహ హోమము నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, సాయి మహిళా సేవా బృందం పాల్గొన్నారు.

# ఆక్రమణ దారులపై చర్యలు తప్పవు

## - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

శనివారం ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ పాత శంఖవరం, మూడో వార్డు నందు పారిశుధ్య సిబ్బందితో పర్యటించి ఆ ప్రాంత ప్రజల క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో కొంత మంది ప్రభుత్వభూమి, గ్రామ కంఠ స్థలాలు ఆక్రమించుకొని నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తూ ప్రజలకు చాలా ఇబ్బంది కలుగజేస్తున్నట్లు చైర్మన్ దృష్టికి రాగా చైర్మన్ సచివాలయ సిబ్బంది ద్వారా ఆక్రమణదారులను గుర్తించి వెంటనే ఆక్రమణలు తొలగించి నీటి నిల్వలు లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, గ్రామకంఠ స్థలాలు, పురపాలక సంఘ ఆస్తులు ఆక్రమణదారులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు అన్ని విధాలైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్రమణల వలన అటు ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం చాలా ఉంటుందని, అందుకు బాధ్యులు వారికి వారే వైతొలగి అటు ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ కార్యదర్శి స్రవంతి, మేస్త్రీ రత్తయ్య, జిల్లెల తిరుపతిరెడ్డి, ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పండుగ ముసుగులో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

## - స్థానిక ఎస్సై జి.కోటయ్య



**పీసీపల్లి(కనిగిరి), జనవరి 11, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై జి.కోటయ్య మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జూదగాళ్లను కోడి పందాలకు అనుమతి లేదన్నారు. సంక్రాంతి పండుగ ముసుగులో జూదాలు కోడిపందాలు, జల్లికట్టు లాంటి క్రీడలు ఇతర చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల వేళ ప్రత్యేక బృందాలతో గస్తీ నిర్వాహిస్తామని గత సంఘటనల ఆధారంగా నిఘా ఉంచుతామన్నారు. ఇప్పటికే పాత కేసుల్లో కొంత మంది ముద్దాయిలను బైండోవర్ చేయడం జరిగిందని వ్యసనాలకు బానిసలై పండుగల పూట కూడా వినోదం పేరుతో కోడి పందాలు జూదం ఆడి నష్టపోయి కుటుంబాలలో శోకాన్ని నింపవద్దని హితవు పలికారు. కుటుంబ సమేతంగా మంచి వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు.

# బల్లిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని బల్లిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించడమైంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి పాల్గొని సంక్రాంతి సంబరాలను పర్యవేక్షించారు. సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, పిల్లలు పాటలతో సంబరాలు చేశారు. భోగి మంటలను వేసి పిల్లలు వీక్షించారు. భోగి పండ్లు వేసి పిల్లలను టీచర్లు, సూపర్‌వైజర్, తల్లులు ఆశీర్వదించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వచ్చారు. పార్వతి సంక్రాంతి పండుగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు షర్మిల, భాగ్యమ్మ, అరుణ, సుజాత, సహాయకురాలు శివకుమారి పాల్గొన్నారు.

# పరమేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ కనిగిరి జోన్ నాయకులు



**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

ఏపీటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పరమేశ్వరరావు మూడో వర్ధంతి సందర్భంగా ఒంగోలులో జరిగిన సంస్మరణ సభలో ఏపీటీఎఫ్ కనిగిరి జోన్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్, హజరత్‌రెడ్డి, దండే శ్రీనివాసులు, పోట్టెండ్ల మాల కొండయ్య, రాములు, ప్రభాకర్, కేవీ సుబ్బయ్య, పాకాల శ్రీను, గాలి శ్రీకాంత్, ఎన్వి నారాయణ, మచ్చ ప్రసాద్, ఇండ్ల ప్రసాద్, తోట శ్రీనివాసులు, జేఎస్ ఆనందబాబు, రవీంద్ర, ఒంగోలు వెంకటేశ్వర్లు, చిన్న నారాయణ పాల్గొన్నారు.

# గుంటూరు డిఆర్ యుసిసి మెంబర్‌గా

## గాయం వెంకట నారాయణ రెడ్డి నియామకం



**మార్కాపురం రూరల్, జనవరి 11, ప్రభాతవార్త**

దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌కు సంబంధించిన ఖడివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ (డిఆర్‌యుసిసి)గా మార్కాపురం పట్టణానికి చెందిన గాయం నారాయణ రెడిన నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా గాయం నారాయణ రెడ్డి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే నారాయణ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎన్నికైన నారాయణ రెడ్డికి కూటమి నేతలతోపాటు పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ప్రయాణీకుల సమస్యలు, వసతుల కల్పనకోసం కృషిచేస్తానని, మార్కాపురం రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ ప్రారంభం, డిజిటల్ కోచ్ డిస్ప్లేలాంటివి త్వరలో ఎంపి ప్రారంభం చేస్తారని తెలిపారు. అలాగే పెండింగ్ పనులు, మెరుగైన రైల్వే సేవలు ప్రయాణీకులకు అందే విధంగా ప్రయాణీకుల సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేసేందుకు కృషిచేస్తానని నారాయణ రెడ్డి తెలిపారు.





ఒంగోలు నగరంలో ట్రంక్ రోడ్డుకు ఇరువైపులా మధ్య డివైడర్లలో ఒంగోలు నగరాన్ని అశ్వములను వివిధ రకాల కాంతులతో అలంకరించి సుందరీకరణ చేస్తున్న దృశ్యం

12-1Pg5.qxd:12-1Pg5.qxd 01/01/01 7:19 AM Page 1



# ఎన్నికల వేళ ఆప్‌కు కాగ్ షాక్

## ఢిల్లీ మద్యం పాలసీవల్ల రూ.2026 కోట్ల నష్టం, తేల్చిచెప్పిన కాగ్




**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ మద్యంపాలసీ వ్యవహారం ఇపుడు ఎన్నికల సమయంలో కాగ్ పుణ్యామా అని మరోసారి తెరపైకి వచ్చింది. పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2026 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ మేరకు కాగ్ దీనిపై రూపొందించిన నివేదిక లీక్ అయినట్లు ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఢిల్లీమద్యం పాలసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఆమ్ ఆద్మీపార్టీ విఫలం అయిందని కాగ్ వెల్లడించింది. దీనిపై నిపుణుల కమిటీ సిఫారసులను నాటి డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియా నేతృత్వంలోని మంత్రులబృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలోమంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం కూడా తీసుకోలేదని వెల్లడించింది. లైసెన్సులు జారీ నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొంది. ఈ పాలసీ వ్యవహారంలో అనేక ఫిర్యాదులు ఉన్నా అన్ని సంస్థలను వేలం వేసేందుకు అనుమతించారని గుర్తించింది. వేలం వేసిన సంస్థల ఆర్థికస్థితిగతులపై ఎలాంటిపరిశీలనలు జరపలేదని నష్టాల్లో ఉన్న కంపెనీలకూ అవకాశం ఇచ్చినట్లు తెలిపింది. వారికి లైసెన్సులను కూడా పునరుద్ధరించినట్లు నివేదిక తెలిపింది.

కాగా ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబరు 17న మద్యం పాలసీ తెచ్చింది. 2022 సెప్టెంబరు చివరిలో వెనక్కి తీసుకుంది. ఈ మద్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని ఆప్‌నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్‌పాలసీని సవరించేటపుడు సిసోడియా అక్రమాలకు పాల్పడ్డారనేది సిబిఐ ఇడిలు ఆరోపించాయి. లైసెన్స్ దారులకు అవసరమైన సాయంచేసి ప్రతిఫలంగా కొంతమొత్తాన్ని పొందినట్లు దర్యాప్తుసంస్థలు చెప్పాయి.

ఈ కుంభకోణంలో భాగంగా సిసోడియా ఢిల్లీమాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ ఇతర ఆప్ నేతలను అధికారులు అరెస్టుచేసారు. కొంతకాలం క్రితం నేతలు బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదిలా ఉండగా త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి ఐదున పోలింగ్ జరుగుతుండగా 8న ఫలితాలు వెలువడతాయి. ఈక్రమంలోనే కాగ్ నివేదికలోపేర్కొన్న అంశాలు ఇపుడు ఆప్ ప్రభుత్వానికి సంకట స్థితిని తెచ్చిపెట్టాయనడంలోసందేహంలేదు. ఎన్నికల్లో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలు మద్యం పాలసీ, కాగ్ అంశాలనే ప్రధాన అస్త్రాలుగా మలుచుకోనున్నాయి.



## కార్చిచ్చులో బుగ్గిపాలయిన వెయ్యికోట్ల భవనం!

**లాస్ ఏంజెల్స్, జనవరి 11:** అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ ప్రాంతంలో కార్చిచ్చు ఎన్నో ఇళ్లను బూడిదగా మార్చేసింది. ఈ విలయం పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన భవనాన్ని శిథిలంగా మార్చింది. ఆ మాన్షన్ విలువ సుమారు 125 మిలియన్ డాలర్లు ఉంటుంది. అంటే భారత కరెన్సీలో సుమారు 1077 కోట్లకుపైనే అని అంచనా. 18 పడకగదుల ఈ విలాస భవనం లుమినార్ టెక్నాలజీస్ సిఇఒ ఆస్టిన్‌రస్సెల్‌కు చెందినది. దీనిని అద్దెకు ఇస్తే రూ.3 కోట్లకుపైగానే వస్తోంది. సక్సెషన్ అనే టివి సిరీస్‌లో ఈ ఇల్లు కనిపిస్తుంది. దాంతోనే ఈ ఇల్లు అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ ఇపుడు అబ్బురపరిచే ఫర్నిటచర్, సుందరమైన గార్డెన్స్ అన్నీ బూడిదగా మారిపోయాయి. అయితే ఈ ఇంటిగురించిన కథనాల్లో పూర్తిస్థాయి ధృవీకరణ లేదు. సిరిసంపదలతో తులతూగిన లాస్ ఏంజెల్స్ నగరం నేడు మరుభూమిని మరిపిస్తోంది. ఎగిసిపడుతున్న పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎటుచూసినా పూర్తిగా కాలిపోయి బూడిదగా మారిన గృహాలు దర్శనమిసున్నాయి. మరోవైపు ధనవంతులు, హాలివుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. ఆస్తినష్టం సుమారు 150 బిలియన్ డాలర్లకు పెరగవచ్చని అక్యూవెదర్ అంచనావేసింది. అమెరికా బీమారంగంకూడా ఈకార్చిచ్చుకు కుదలయ్యే భయాలున్నాయి. జెపిమోర్గాన్, మార్నింగ్‌స్టార్ అంచనాలప్రకారం 20 బిలియన్ డాలర్లవరకూ బీమా సంస్థలకు నష్టం ఎదురవుతుందని వెల్లడించాయి. కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమాసంస్థ స్టేట్‌ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది.



## ప్రధానిమోడీపై సంస్కృతంలో మహాకావ్యం


**గంజాం(ఒడిశా), జనవరి 11:** రాష్ట్రంలోని గంజాం జిల్లాకు చెందిన సంస్కృత పండితుడు సోమనాథ్ ప్రధాని నరేంద్రమోడీపై మహాకావ్యాన్ని రచించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మోడీ జీవన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఆయన రాసిన రచనలను వివరిస్తూ 12 అధ్యాయాలు, 1200 శ్లోకాలతో నరేంద్ర ఆరోహణం పేరిట ఈ మహాకావ్యాన్ని రాసినట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఈగ్రంథ రచనకు ప్రతాప రుద్రీయం, కావ్య ప్రకాశం వంటిప్రాచీన సంస్కృత ఇతిహాసాల శైలిని అనుసరించానన్నారు. దీనిని రాయడానికి నాలుగేళ్లు పట్టిందని వివరించారు. గుజరాత్‌లోని వెరావల్‌లో జరిగిన యువజనోత్సవంలో ఈపుస్తకం ఆవిష్కరించినట్లు సోమనాథ్ అన్నారు. ఈ కావ్యాన్ని హిందీ, ఆంగ్లభాషల్లో అనువదించినట్లు చెప్పారు. సోమనాథ్ ఈ కావ్యంపై మాట్లాడుతూ ప్రధానిమోడీ జీవన విధానం రాజకీయ ప్రయాణం ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.

# నీలిరంగులో సూర్యుడు!

## 200 యేళ్లక్రితం అలా కనిపించడంపై వీడిన రహస్యం

## భూమిపై భారీ అగ్నిపర్వతం బద్దలవడం వల్లేనని తేల్చిన శాస్త్రజ్ఞులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుతం సూర్యుడు ఏ రంగులో వుంటాడంటే అందరు చాలా సులభంగా సమాధానం చెబుతారు. సూర్యోదయం, సూర్యాస్తమయం వేళలో నారింజరంగు మధ్యాహ్నం వేళ తెల్లటి పాలరంగులో వుంటాడనేది అందరికి తెలిసిన విషయమే.




అయితే రెండు వందల సంవత్సరాల క్రితం సూర్యుడు కొంతకాలం పాటు నీలి రంగులో మారడంపై నెలకొన్న రహస్యాన్ని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు రట్టు చేశారు. సూర్యుడు ఏమిటి నీలం రంగులో మారడం ఏమిటని అందరు ఆశ్చర్యపోవచ్చు. కానీ 1831లో ఇది జరిగిందని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఆధారాలతో సహా రుజువు చేశారు. దీనికి సంబంధించి సూర్యుడు నీలి రంగులో మారితే ఎలా వుంటాడనే దానిపై ఒక ఫోటోను కూడా వారు విడుదల చేశారు. 1831 సంవత్సరంలో భూమిపై సంభవించిన భారీ అగ్ని పర్వత విస్ఫోటనం వల్ల ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూవాతావరణంలోకి ప్రవేశించిందని, దీని కారణంగా గాలిలో ఇది భారీగా విస్తరించి మేటలు వేసిందని, ఈ కారణంగా దాదాపు భూమండలంలో అన్ని ప్రాంతాలలో కొంతకాలం పాటు సూర్య కిరణాలు నీలం రంగులో కనిపించాయని ఆ యూనివర్సిటీ సైంటిస్టులు తేల్చారు. అప్పట్లో అగ్ని పర్వతం బద్దలవడం వల్ల భూవాతావరణం చాలామేరకు చల్లబడిందని, ఇదే సమయంలో కొన్ని విచిత్రమైన మార్పులు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. దీని ప్రభావం వల్ల సూర్యుడి కాంతి భూవాసులకు నీలి రంగులో కొంత కాలం కనిపించిందని ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్ అనేజర్నల్‌లో ఒక అధ్యయనం ప్రచురితమయ్యింది. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఈ విషయాలను తమ పరిశోధనలో తేల్చారు. 1831 నాటి వాతావరణ రికార్డులను వారు విస్తృతంగా విశ్లేషించి ఈవిషయాలను ధృవీకరించారు. అగ్నిపర్వతంనుంచి, మంచు అంతర్భాగంనుంచి సేకరించిన బూడిదలను ల్యాబ్‌లో విశ్లేషించగా అసలువిషయం బయటపడిందని అధ్యయన రచయితలు చెబు తున్నారు.

అప్పట్లో పేలిన అగ్ని పర్వతం రష్యా, జపాన్ మధ్యవున్న వివాదాస్పద భూభాగంలో గల సిముషీర్ ద్వీపంలోని జవారీట్స్కి పేరిట వుందని కూడా వారు నిర్ధారించారు. దీనికి సంబంధించిన రాతపూర్వక వివరాలను ఇంత వరకు ఏనాడు నమోదు చేదయలేదని వారు తేల్చారు. అప్పట్లో పేలిన అగ్ని పర్వతం జవారీట్స్కి సిమురషీర్ ద్వీపంలో జనావాసం లేని ప్రాంతంలో వుండడం, ఆ ప్రాంతానికి చాలా దూరం వరకు జనసంచారం లేకపోవడంతో దీని గురించి అప్పట్లో ఎవరు పట్టించుకోలేదని సైంటిస్టులు తెలిపారు.

## నేను పోటీలో ఉంటే... ట్రంప్‌ను ఓడించేవాడినే!

### మీడియాతో బైడెన్ చిట్‌చాట్



**వాషింగ్టన్, జనవరి 11:** నేనుకానీ ఎన్నికల్లో పోటీచేసి ఉంటే ట్రంప్‌ను సులువుగా ఓడించేవాడినని ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తిరిగి పోటీచేయకూడదనే నిర్ణయంపై విచారిస్తున్నారా ఆ చర్య ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కావడానికి సహాయపడిందని అనుకుంటున్నారా అని మీడియా ప్రశ్నలకు బైడెన్ స్పందిస్తూ తాను అలా అనుకోవడం లేదన్నారు. తాను ఎన్నికల బరిలోఉంటే ట్రంప్‌ను కచ్చితంగా ఓడించేవాడినని విశ్వాసం వ్యక్తంచేసారు. కమలా హ్యారిస్ ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించగలదని తాను భావించానని అందుకనే ఆమెకు మద్దతిచ్చానని అన్నారు. అందుకు అనుగుణంగానే కమల కూడా తీవ్రస్థాయిలో కృషిచేసారన్నారు. ఆమె ట్రంప్‌ను ఓడిస్తుందన్న నమ్మకంతోనే తాను పోటీనుంచి వైదొలిగినట్లు చెప్పారు. తొలుత అధ్యక్ష ఎన్నికల రేసులో నిలబడిన జోబైడెన్‌కు సొంతపార్టీనేతలనుంచే వ్యతిరేకత వచ్చింది. ఆరోగ్యసమస్యలతో అధ్యక్ష ఎన్నికల రేసునుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. డెమొక్రటిక్‌పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్‌కు తన మద్దతును ప్రకటించారు. పదవులకంటే ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే కీలకమని అందుకే పదవినుంచి దిగిపోవాలన్న తన నిర్ణయాన్ని అప్పట్లో బైడెన్ సమర్థించుకున్నారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన ఉందని దానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

నియంత నిరంకుశులకంటే కూడా దేశం గొప్పదన్నారు. అమెరికాలో మెటా థర్డ్‌పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ కార్యక్రమాన్ని ఉపసంహరించుకోడాన్ని జోబైడెన్ తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య సిగ్గుచేటని అన్నారు. లాస్‌ఏంజెల్స్ ప్రస్తుతపరిస్థితి యుద్ధభూమిలా మారిందని బైడెన్ అన్నారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలంటూ ప్రశంసించారు. నవంబరు 5న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌చేతిలో కమాలా ఓడిన సంగతి తెలిసిందే.



## బిజెపి సిఎం అభ్యర్థి బిదూరీయే!

### - కేజ్రీవాల్ విమర్శ

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారంన రపకారం బిజెపి సిఎం అభ్యర్థి రమేశ్‌బిదూరి అని ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. అంతకుముందు ఢిల్లీ సిఎం అతిశికూడా ఇవే వ్యాఖ్యలుచేయడం గమనార్హం. మాకున్న సమాచారం మేరకు రమేష్ బిదూరీయే బిజెపి తన సిఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో ప్రకటన వస్తుందని, సిఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు.

దేశరాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. బిజెపి తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత ఢిల్లీ అభివృద్ధి ఇతర అంశాలపై సిఎం అభ్యర్థులు చర్చల్లో పాల్గొనాలని కేజ్రీవాల్‌సవాల్ విసిరారు. ఢిల్లీ సిఎం అతిశి లక్ష్యంగా బిదూరి ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. సిఎం అతిశి ఆమె తండ్రినే మార్చేసారని, గతంలో ఆమెకు ఒక ఇంటిపేరు ఉండగా ప్రస్తుతం మరోపేరు వినియోగిస్తున్నారని ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్‌గురుకు క్షమాభిక్ష ప్రసాదించాలని ఆమె తల్లితండ్రులు పిటిషన్‌కూడా దాఖలుచేసారంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక వాద్రాపైనా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని రోడ్లన్నీ ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతామని అన్నారు. దీనితో కాంగ్రెస్ నాయకులు మొత్తం ఆయనపై మండిపడ్డారు. తనపై చేసిన వ్యాఖ్యలకు ఢిల్లీ సీఎం అతిశి నిప్పులు చెరిగారు. ఓట్లకోసం ఎంతకైనా దిగజారుతారని ఆమె రమేష్‌ను విమర్శలతో చీల్చిచెండాడారు.

## భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ కొత్త వ్యూహం!

### సరిహద్దు వెంబడి యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు



**శ్రీనగర్, జనవరి 11:** యావత్ ప్రపంచం అభివృద్ధివైపు పరుగుతీస్తున్నా.. పాకిస్థాన్ ప్రవర్తనలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. అభివృద్ధిని పక్కనబెట్టి.. భారత్‌ను ఎలా దెబ్బ తీయాలా? అని అవకాశం కోసం ఎదురుచూస్తోంది. సమయం దొరికినప్పుడల్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించడమే పనిగా పెట్టుకున్న పాక్.. తాజాగా భారత్, పిఒకె సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) వెంబడి రక్షణ సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతోంది. కంచె వెంబడి పెద్దసంఖ్యలో యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు చేయడంతోపాటు స్పెషల్‌సర్వీస్ గ్రూప్ కమాండోలు, మాక్ ఫైరింగ్ యూనిట్లను సిద్ధం చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం.

**యాక్షన్‌లోకి మళ్లీ హిజ్బుల్!**

నియంత్రణ రేఖ వెంబడి ఓ పక్క సైనిక బలగాలను బలోపేతం చేసుకుంటున్న పాకిస్థాన్.. స్థానిక ఉగ్రవాద సంస్థలను కూడా యాక్టివేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో భారత సైనిక వాహనాలే లక్ష్యంగా జరిగిన దాడుల్లో హిజ్బుల్ ఉగ్రవాదుల ప్రమేయం ఉన్నట్లు భారత రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మందుపాతరలు పెట్టి సైనిక వాహనాలను పేల్చేయడం. వారు అప్రమత్తమయ్యేలోపే మాటువేసి వారిపై కాల్పులు జరపడం హిజ్బుల్ వ్యూహంలోభాగం. ఈతరహా ఘటనలు జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవలకాలంలో ఎక్కువవు తున్నాయి. దీన్నిబట్టి కొన్నాళ్లుగా స్తబ్దుగాఉన్న హిజ్బుల్ ముజాహిదీన్ తన కార్యకలాపాలను మళ్లీ ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని వెనక పాక్‌హస్తం ఉందన్నవిషయం బహిరంగ రహస్యం.

**వ్యూహం మార్చిన పాకిస్థాన్**

సైన్యంతో భారత్‌ను ఎదుర్కొనే సత్తాలేని పాకిస్థాన్.. దొంగదెబ్బ తీయాలని ప్రయత్నిస్తోంది. నేరుగా యుద్ధానికి దిగకుండా ఉగ్రవాదులను పావులుగా వాడుకుంటోంది. వారికి ఆశ్రయం కల్పిస్తూ మారణహోమాలకు పురిగొల్పుతోంది. ఒకవేళ భారత్ ఎదురు తిరిగితే.. పాకిస్థాన్‌పై దాడికి పాల్పడుతోందంటూ అంతర్జాతీయ వేదికలపై భారత్‌నుదోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే.. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, హిజ్బుల్ తదితర ఉగ్రనాగులకు పాలుపోసి పెంచుతోంది. కశ్మీర్ లోయలోఉండే స్థానిక ఉగ్రవాదులనే తమకు అనుకూలంగా మార్చుకుంటూ భారత్‌పై దాడులకు సిద్ధం చేస్తోంది.

## ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి



**లూథియానా,జనవరి 11:** పంజాబ్‌లోని లూదియానా వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే గురుప్రీత గోగీ(58) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాలప్రకారం ఎమ్మెల్యే గోగీకి శుక్రవారం అర్థరాత్రి బుల్లెట్ గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన తలలో రెండు బుల్లెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదవశాత్తూ తుపాకీ పేలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు డిసిపి కుల్దీప్‌సింగ్‌చాహల్‌పేర్కొన్నారు. 2022లో ఆప్ పార్టీలోచేరిన గోగీ లూథియానా నియోకవర్గం నుంచి రెండుసార్లు గెలిచారు. గోగీ మృతిపై కుటుంబసభ్యుల వివరాలు భిన్నంగా ఉన్నాయి. ఆయన కుటుంబసభ్యులు మాత్రం ఎవ్వరూ కాల్చలేదని, ఆటైమ్‌లో ఆయన గదిలో ఒంటరిగానే ఉన్నారని, అదిప్రనమాదవశాత్తూ జరిగిన సంఘటన కావచ్చని చెపుతున్నారు. తుపాకీని గురుప్రీత్ శుభ్రంచేస్తుండగా ప్రమాదవశాత్తూ పేలి బుల్లెట్ గాయం అయిందని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. శవపరీక్ష నివేదిక వచ్చాక ఘటనపై మరింత స్పష్టత రావొచ్చని అధికారులు చెపుతున్నారు. కాగా ఎన్నికల్లో లూదియానా వెస్ట్‌లో ఆయన మాజీ మంత్రి భరత్ భూషణ్ ఆషూని ఓడించారు.

# ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట'

## హష్‌మనీ కేసులో బేషరతు విడుదల అమలుపై ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 11:** హష్‌మనీ వ్యవహారంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యూయార్క్ జడ్జి బేషరతు విడుదలను అమలు చేస్తూ తీర్పు ఇచ్చిన విషయం విదితమే. తాజాగా ఈ తీర్పుపై ట్రంప్ స్పందించారు. ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట' అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్టు చేశారు. 'నాకు బేషరతు విడుదలను ఇచ్చారు. ఇలాంటి కేసు ముందెన్నడూ లేదని లీగల్ స్కాలర్లు, నిపుణులు చెబుతున్నారు. ఈ స్కామ్ మొత్తం కొట్టివేయడానికి అర్హమైనది. ఈ బూకటపు కేసుపై మేము అప్పీల్ చేస్తాం.

అంతేకాక, ఒకప్పటి మన గొప్ప న్యాయవ్యవస్థపై అమెరికన్లు పెట్టుకున్న నమ్మకాన్ని పునరుద్ధరిస్తాం' అని ట్రంప్ రాసుకొచ్చారు.

హష్‌మనీ కేసులో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలారు. అయితే.. గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు ఆయనకు శిక్ష ఖరారు చేయాల్సి ఉంది.

అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దాంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు తొలుత శిక్షను నిరవధి కంగా వాయిదా వేయగా.. అనంతరం రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చింది.

ఈ క్రమంలోనే శుక్రవారం న్యూయార్క్ జడ్జి తీర్పు వెలువరించారు. దోషిగానే నిర్ధారిస్తూ ఎలాంటి శిక్ష, జరిమానా లేకుండా బేషరతు విడుదలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో దోషిగా నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు. జనవరి 20న ఆయన నూతన అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించనున్న విషయం తెలిసిందే.

**ఏమిటీ హష్‌మనీ కేసు..?**

శృంగార తార స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారన్నది ఆరోపణ. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచే ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని, అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారన్నది ప్రధాన అభియోగం.

ఇలా మొత్తం 34 అంశాల్లో ఆయనపై నేరారోపణలు నమోదయ్యాయి. ఆరు వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడా ధర్మాసనం ఏకాభిప్రాయంతో ఆ మధ్య తీర్పు వెలువరించింది.

ట్రంప్‌తో ఏకాంతంగా గడిపిన మాట వాస్తవమేనని స్టార్మీ డానియల్స్ స్వయంగా కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెతో సహా మొత్తం 22 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం.. శిక్షను వెలువరించింది.

## తమిళనాడు అభివృద్ధిపై ఓర్వలేని గవర్నర్

### సిఎం స్టాలిన్ రుసరుసలు



**చెన్నై, జనవరి 11:** డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య దూరం పెరుగుతోంది. మరోసారి గవర్నర్‌పై ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధినిచూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. గవర్నర్ అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారు. ఆయన తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరిగా ఉందని రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలు నిర్వర్తించలేక పోయారని తమిళనాడు అభివృద్ధిని చూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని సిఎం తీవ్ర విమర్శలుచేసారు. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆరోపిస్తూ గవర్నర్ ఆర్ఎన్‌రవి ప్రసంగం చేయకుండానే వెళ్లిపోయారు. రాజ్యాంగం జాతీయ గీతానికి మరోసారి అవమానం జరిగిందని, జాతీయ గీతాన్ని గౌరవించడం రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక విధి అని అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయంటూ ఇటీవలే ఎక్స్‌లో పోస్టుకూడాచేసారు. ఈ పరిణామాలతో అధికార డిఎంకె ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రప్రజలను ప్రభుత్వాన్ని ఆయన ఎప్పుడూ అవమానిస్తు న్నారని ఆరోపించిన సిఎం స్టాలిన్ గవర్నర్ చర్యపై మరోసారి విమర్శలుచేసారు.

12-1Pg6exHMNWJQE.qxd:12-1Pg6exHMNWJQE.qxd 01/01/01 8:29 AM Page 1





## శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు: వస్త్ర దుకాణాలు కిట కిట

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిరుపేదల జీవితాల్లో సంక్రాంతిని సంతరిస్తుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెంచిన పెన్షన్ నిరుపేదలకు పండగ సంబరాలకు ఊతం ఇస్తోంది. దాంతో నిరుపేదల్లో కొనుగోలు శక్తిని పెంచుతుంది. ఈ ఏడాది సంక్రాంతి వ్యాపారాలు శనివారం వరకు వెల వెల బోయినా మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా పట్టణంలోని రెండు మాల్స్ ఆఫర్స్ తో అదుర్స్ కల్గిస్తుంది. దాంతో వందలాది బట్టల షాపుల్లో గతంలో ఇసుకేస్తేరాలనంత రద్దీ ఉండేది. అయితే ఈ యేడాది మాల్ ఏర్పాటుతో దుకాణాలు వెల వెలబోతున్నాయి. పట్టణంలో రోజు రోజుకు బట్టల షాపుల సంఖ్య పెరుగుతుంది. అయినా రద్దీ తగ్గటం లేదు.

శనివారం పట్టణంలోని నె హ్రూవీధి, పాత నెల్లూరు బస్టాండు, ఆర్‌టిసి సర్కిల్ వద్ద జనం గుంపులు, గుంపులుగా కనబడ్డారు. అయితే కిరాణ షాపులు మాత్రం సాదాసీదాగా కనబడింది.



స్వామి అమ్మవార్లకు పూజాదికాలు నిర్వహిస్తున్న దృశ్యం

## వేదోక్తంగా ప్రారంభమైన ఆర్ద్రోత్సవాలు

### నేడు శివకామసుందరి, నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం, రేపు ఉత్తర ద్వార దర్శనం

**ఇంద్రకీలాద్రి, జనవరి 11, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో శనివారం వేదోక్తంగా ఆర్ద్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ జరిపారు. అనంతరం శివకామ సుందరి సమేత నటరా జ స్వామివార్లకు మంగళస్నానాలు నిర్వహించి, నూతన వధూవరులుగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు, వేదపండితులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 13వ తేదీ వరకు ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహాన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు.

రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్సవం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన జరిగే కళ్యాణోత్సవంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చన్నారు.

## సంస్కృతాంధ్ర పండితుడు కాశీవిశ్వేశ్వర శర్మ శివైక్యం

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగు సంస్కృత భాషల్లో పండితుడైన డాక్టర్ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శనివారం శివైక్యం చెందారు. అనంతపురంలోని కెఎస్ఎస్‌ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో సంస్కృత భాష అతిథి ఉపన్యాసకులుగా ఆయన పని చేస్తున్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 1967 ఫిబ్రవరి 2న శర్మ జన్మించారు. ఎంఏ (తెలుగు), ఎంఏ (సంస్కృతం) పూర్తి చేశారు. సుందరకాండ అనే అంశంపై తెలుగులో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి పురాణం ప్రాజెక్టుతో ఆయనకు అనుబంధం ఉంది. అష్టాదశ పురాణాల తెలుగు అనువాద కార్యక్రమంలో కీలక భూమిక పోషించారు. ఇందులో భాగంగా బ్రహ్మాండ పురాణం, స్కంద పురాణం, శివపురాణంలో 3200 శ్లోకాలను సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించారు. అనంతపురంలోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో, సాయి విజ్ఞాన్ జూనియర్ కాలేజీ, పాఠశాలలో సంస్కృతం బోధిస్తున్నారు. దూర విద్య ద్వారా సంస్కృత తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణదేవరాయ ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ, ఎస్‌వి డిగ్రీ కాలేజీలలో సంస్కృత ఉపన్యాసకులుగా పని చేశారు. సంస్కృత భారతి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, పత్రాలను సంస్కృత శిక్షకులుగా వ్యవహరించారు. బిఎస్‌సి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంస్కృతం చంద్రమా, సంస్కృత ప్రశ్నోత్తర రూపకర్తగా వ్యవహరించారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం నవ సంస్కృత అధ్యయన కేంద్రంలో కేంద్రాధికారిగా పనిచేశారు. డాక్టర్ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శివైక్యం చెందడం పట్ల తెలుగు భాషా వికాస ఉద్యమం జిల్లా సంయోజకులు, ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యత డాక్టర్ జాగర్లపూడి శ్యాంసుందర శాస్త్రి సంతాపం వ్యక్తం చేశారు.



వరదలకు ధ్వంసమైన హైదరాబాద్-విజయవాడ హైవే పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునఃప్రారంభిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకల పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** గత యేడాది సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా ధ్వంసమైన హైదరాబాద్-విజయవాడ హైవే (ఎన్‌హెచ్-65) గరికపాడు పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు పాలేటి బ్రిడ్జిలు రెండింటిలో ఒకటి వరద తాకిడికి గురై ధ్వంసం కాగా కొన్ని నెలల కాలంగా హైవే అథార్టీ జిఎంఆర్ సంస్థ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎట్టకేలకు పూర్తిచేసింది. దీంతో జగ్గయ్యపేట ఎంఎల్ఏ, ఏపి పిఏసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునఃప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను చాలా ఆలస్యంగా నిర్వహించటం వలన ఈప్రాంతంలో ప్రతి వారంలో ఒక ప్రమాదం సంభవించటం, ప్రయాణీకులు మృతి చెందుతుండటంతో ఈప్రాంతవాసులు మీడియాతోపాటు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు చేయటంతో యుద్ధప్రాతిపదికన బ్రిడ్జి మరమ్మతు పనులు పూర్తిచేశారు. సంక్రాంతి పండుగకు ముందే ఈ రహదారిని పునరుద్ధరించటంతో ఈ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు వెసులుబాటు కలిగింది.

## వైభవంగా ముక్కోటి కొరాయి వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం 24 ఏకాదశులు వస్తుండగా సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అని వ్యవహరిస్తారనే విషయం పాఠకులకు విదితమే. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణ వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. శ్రీమహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని హైందవ సంస్కృతిలోని ఒక పెద్ద పండుగ కావటం విశేషం. జగ్గయ్యపేట ప్రాంతంలోని బంగారం కొట్ల కూడలిలో పలు దేవాలయాల నుండి పలు రథాలపై బయలు దేరిన ఉత్సవ మూర్తులు కొరాయి ఉత్సవంలో భాగంగా భక్తులకు దివ్యదర్శనమిస్తారు. ఈ కార్యక్రమం ప్రతి ఏడాది జగ్గయ్యపేట పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈవేడుకలో జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్లు శ్రీరాం బదరినారాయణ, శ్రీరాం సుబ్బారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరంగనాయస్వామి, శ్రీవరదరాజస్వామి, ధనశైల శ్రీరామాలయం, స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి, సీతారామపురం శేషాచల శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానాలతోపాటు జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో కూడా శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు కల్చరల్-ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధులు వేడుకలను నిర్వహించారు.

# నిస్తేజమైన మనసుకు పుస్తకంతో ఉపశమనం

### విజయవాడ బుక్‌ఫెయిర్‌లో పుస్తకాలు కొనుగోలు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** పుస్తకం మనస్సు నిస్తేజంగా మారిన తరుణంలో ఉపశమనంగా నిలుస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పుస్తకాన్ని చదవడం, విషయ సారంశంపై ఆలోచన చేయడం మంచి మనస్సు మంచి వ్యాయమాన్ని అందిస్తాయన్నారు. ఒకానొక క్షణంలో పుస్తకం ఇచ్చే సమాచారం సామాజిక జాగృతి దిశలో నడిపిస్తుందన్నారు. పవన్ కల్యాణ్‌కి పుస్తకాలంటే అమితమైన ప్రేమ. పుస్తక ప్రియులైన పవన్ కల్యాణ్ విజయవాడ బుక్ ఫెయిర్ ను శనివారం ఉదయం సందర్శించారు. దాదాపు రెండున్నర గంటలపాటు పలు పుస్తక కేంద్రాలకు వెళ్ళి పుస్తకాలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాలక్షలో పుస్తకాలను పరిశీలించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలు పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల వరకూ పలువురి రచనలను కొనుగోలు చేశారు. అదే విధంగా ప్రాచీన సాహిత్యంపై వెలువరించిన విశ్లేషణలు, పరిశీలన పుస్తకాలను ఎంచు కున్నారు. వీటితో అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు , ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. ఈసందర్భంగా తనకు ఎంతో నచ్చిన మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్ పుస్తకం చూసి ఎంతో సంతోషించారు. డా. విక్టర్ ఈ ఫ్రాంకిల్ రాసిన ఈ పుస్తకం చదివితే నిరాశానిస్పృహలు అధిగమించి ఆశావాద భావన కలుగుతుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ద కాలంలో నాజీల నిర్బంధాల్లో ఉన్న ఫ్రాంకిల్ ఎలా భవిష్యత్ జీవితాన్ని నిలుపుకున్నాడో ఆ రచన తెలుపుతుందని చెబుతూ బహుమతిగా ఇవ్వడానికి ఉంటాయని ఎక్కువ సంఖ్యల్లో ఈ పుస్తకాలు కొనుగోలు చేశారు. అదే విధంగా భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ , పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలపై ప్రత్యేక ఆసక్తి చేపారు. ఉప ముఖ్యమంత్రి వెంట విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్‌బాబు, బుక్ ఫెయిర్ నిర్వాహకులు ఎమెస్కో విజయ్‌కుమార్ టి. మనోహరనాయుడు, లక్ష్మయ్య, బాబ్జీ. జి. విజయకుమార్ తదితరులు ఉన్నారు.

## గ్రామవార్డు సచివాలయాలను రేషనలైజ్ చేసిన సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 15004 గ్రామ వార్డు సచివాలయాలుండగా, 1,27,175మంది ఉద్యోగులున్నారని, వారికి గత ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రొబిషన్ తరువాత రెగ్యులర్ చేస్తామని , ప్రొహిబిషన్ తరువాత రెగ్యులర్ పేస్కేల్ కల్పిస్తామని చెప్పి, 9నెలలు ఆలస్యంగా ప్రొబిషన్ చేసి రావాల్సిన ఎరియర్స్ ఇవ్వకుండా మోసగించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆరోపించారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామ వార్డు సచివాలయాలను రేషనలైజ్ చేయాలన్న ఆలోచన గ్రామ వార్డు సచివాలయాలకు ఒక తీపి కబురని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పక్షాన ఉన్నారన్నారు. సంఘ రాష్ట్రాధ్యక్షులు గునిపె రాజేష్ ప్రసంగిస్తూ గ్రామవార్డు సచివాలయ వ్యవస్థలో మొత్తం 22 డిపార్టుమెంట్లున్నాయని, ఉద్యోగంలో చేరి ఐదు సంవత్స రాలు పూర్తయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పదోన్నతులు పొందలేదని, వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదరి శ్రీరామ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, కూటమి ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు మెరుగైన భవిష్యత్తు వుంటుందని కోరు కుంటున్నామన్నారు. రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ పాండురంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు, లైన్‌డిపార్ట్‌మెంట్ విధులు ఒకే సమయంలో నిర్వహించడంతో సచివాలయ ఉద్యోగులు మానసిక వత్తిడికి గురవుతున్నారని, అందువల్ల సింగిల్‌లైన్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కడల బాలాజి, అసోసియేటివ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయగాంధి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులనుద్దేశించి ప్రసంగిస్తున్న డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్

# మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన

## గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్మాణాత్మక మార్పులు

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకుని వస్తున్నట్లు ఏపీ చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పని చేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పని చేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



శనివారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. జనవరి 20, 2025 నాటికి గృహాలన్నీ జియోట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పషమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. పిల్లలందరికీ ఆధార్ జారీ ప్రక్రియ ఫిబ్ర వరి 15, 2025 నాటికి పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వ్యక్తుల గురించి సర్వే చేయాలని సూచించారు.

# అల్లు అర్జున్‌కు భారీ ఊరట

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన
### ఆదివారం పోలీసుస్టేషన్‌కు హాజరుపై అర్జున్‌కు మినహాయింపు
### విదేశాలకు వెళ్లేందుకు అనుమతి



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సంధ్య థియే టర్ తొక్కిసలాట ఘటనలో నిందితుడుగా వున్న టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు నా ంపల్లి కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన అల్లు అర్జున్ ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు హాజరు కావడంతో పాటు సంతక చేయాలని ఇంతకు ముందు నాంపల్లి కోర్టు ఆదేశించడం తెలిసిందే. కాగా ఈ ఆదేశాల నుంచి అల్లు అర్జున్‌కు శనివారం నాడు కోర్టు మినహాయింపునిచ్చింది. ప్ర తీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు హాజరు కావడం భద్రతా కారణాల రీత్యా కష్టంగా వుందని, ఇదే సమయంలో షూటింగ్ నిమిత్తం విదేశాకు వెళ్లాల్సి వుందని, ఇందుకు కూడా అనుమతించాలని అల్లు అర్జున్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. దీనిపై విచారించిన నాంపల్లి కోర్టు ఇకముందు ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని, కేవలం భద్రతా కారణాలతోనే అల్లు అర్జున్‌కు ఆదివారం నాడు పోలీసు స్టేషన్‌కు వెళ్లే విషయంలో మినహాయింపు ఇచ్చినట్లు కోర్టు పేర్కొంది. అయితే పోలీసుల విచారణకు సహ కరించాలని, ఆయ నను ఎప్పుడైనా విచారించాలని పోలీ సులు భావిస్తే ముందుగా నోటీ సులు ఇచ్చి విచారణ జరపవచ్చుని పోలీ సులకు నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో అల్లు అర్జున్ విదేశాలకు వెళ్లేందుకు ఇప్పటి వరకు వున్న ఆంక్షలను రద్దు చేసిన నాంపల్లి కోర్టు ఆయన షూటింగ్‌ల కోసం విదేశాలకు వెళ్లేందుకు అనుమతిచ్చింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఇప్పటి వరకు నాలుగుసార్లు పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో మొత్తం 18 మంది నిందితులను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇందులో అల్లు అర్జున్ ఎ11 గా వుండడం తెలిసిందే. నిందితుల్లో అల్లు అర్జున్ సహా పది మందిని పోలీసులు అరెస్టు చేయగా మిగతా వారు అజ్ఞాతంలో వుండి ముందస్తు బెయిల్ పొందారు. ఇక అరెస్టయిన వారు కూడా బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షుల విచారణను పూర్తి చేసిన పోలీసులు కేసు దర్యాప్తును కూడా దాదాపు పూర్తి చేశారు. దీనిపై త్వరలో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు.

## తెలంగాణలో ఉజాల పథకం కింద 28.75లక్షల ఎల్ఇడి బల్బుల పంపిణీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉజాల పథకం కింద 28.75లక్షల ఎల్ఈడి బల్బులను పంపిణీ చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉజాల పథకం కింద 28.75లక్షల పంపిణీతో 3.75 లక్షల మెగావాట్ల విద్యుత్ ఆదా అయిందన్నారు. అదేవిధంగా రూ.149కోట్లరూపాయలు ఆదాఅయిందని, అదేవిదంగా 3,02, 436టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ తగ్గిందన్నారు. అదేవిధంగా తెలంగాణలో గ్రీనరీతో పాటు మరింత ఇంధన ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడనుందన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో 11.90లక్షల ఎల్ఈడి బల్బులను అందించినట్లు తెలిపారు.

## తెలంగాణలో త్వరలో ఐఎఎస్‌ల బదలీ!

### ముఖ్య శాఖల అధికారుల మార్పు
### రెండు రోజుల్లో ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీస్థాయిలో ఐఎఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నదని సచివాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కసరత్తు తుది దశకు చేరినట్టు తెలిపాయి. ముఖ్యశాఖల ఉన్నతాధికారులను సైతం మార్చే యోచనలో ప్రభుత్వం ఉన్నదని, ఆశించిన స్థాయిలో పనితీరు లేకపోవడంతోనే పలువురుని బదిలీ చేయడం ద్వారా మార్పునకు సిద్ధమైట్టు సమాచారం. కొన్ని జిల్లాల కలెక్టర్లు సహా సీనియర్ అధికారులను బదిలీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి గతంలోనే పలుమార్లు ఐఎఎస్ అధికారుల బదిలీ జరిగింది.



ఆదివాసి, గిరిజన ప్రజాప్రతినిధుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ఆదివాసుల శిక్షణ తరగతుల ఆఖరిరోజు కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త, జనవరి 11:** హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వారంరోజులుగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రాజెక్టు హౌస్ లో ఏర్పాటుచేసిన ఆదివాసి, గిరిజన ప్రజాప్రతినిధుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూమిలేని నిరుపేదలకు జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబోతున్నాం. ఒక్కో దఫా 6000 చొప్పున సంవత్సరంలో రెండు దఫాలుగా 12,000 భూమిలేని పేదల ఖాతాల్లో జమ చేస్తాం కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి. గిరిజనుల కోసం తెచ్చిన పీసా, అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తాం. అటవీ సంపదలో గిరిజనులకు హక్కులు అన్ని ఇందిరమ్మ రాజ్యంలో వస్తాయి. ఐటీడీఏలకు పునర్జీవం కల్పిస్తాం. కావలసిన బడ్జెట్ కేటాయిస్తాం, నిరుద్యోగులకు శిక్షణ ఇస్తాం, స్వయం ఉపాధిని కల్పిస్తాం. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, సామాన్యుల హక్కులను కాల రాయాలని పెద్ద కుట్ర జరుగుతుందని,రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది రాహుల్ గాంధీ ఈ మార్గంలో వేగంగా నడుస్తున్నారన్నారని అంతే వేగంగా కాంగ్రెస్ శ్రేణులు నడవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటాను, వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కి సంబంధించి తాను చీఫ్ విప్‌గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరామని ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటంతోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతున్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు.

రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100 సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని అన్నారు. తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామన్నారు. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు.

## డీజిల్ ఖర్చుల నిర్వహణ కోసమే టికెట్ ధరల పెంపు

### స్పెషల్‌బస్‌ల రేట్లపై వివరణ ఇచ్చిన టిజిఎస్‌ఆర్‌టిసి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** స్పెషల్ బస్సుల్లో రేట్ల పెంపుపై టీజీఎస్ఆర్‌టీసీ స్పష్టత ఇచ్చింది. ఎందుకోసం ఎక్కువ రేట్లను వసూలు చేయాలని ప్రయాణీకులకి ఆర్‌టీసీ యాజమాన్యం వివరణ ఇచ్చింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిపే స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను సవరించినట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. తిరుగు ప్రయాణంలో ప్రత్యేక బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు .. ఖాళీ బస్సులను త్వరత గతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుందని ప్రకటించింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తున్నట్టు తెలిపింది. పండుగుల, ఇతర స్పెషల్ అకేషన్స్ సందర్భంగా .. స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించినట్టు ప్రకటించింది. ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు ఆర్‌టీసీ యాజమాన్యం సూచిస్తోంది. తమ సిబ్బంది ఎంతో అనుభవజ్ఞులని, సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారు ఆర్‌టీసీ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించింది.

## 24 నుంచి ఒయు పిహెచ్‌డి అడ్మిషన్లకు దరఖాస్తులు

### ఫిబ్రవరి 23 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

### షెడ్యూల్‌ను ప్రకటించిన ఒయు అడ్మిషన్స్ డైరెక్టర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వందేళ్లకిపైగా చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీలో కేటగిరీ-2లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ)-2025 అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నెల 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఓయూ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫిబ్రవరి 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. అపరాధ రుసుం రూ. 2000తో మార్చి 5 వరకు స్వీకరించడానికి అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు. అర్హత గల అభ్యర్థులు వివిధ ఫ్యాకల్టీల, వివిధ సబ్జెక్టులలో కేటగిరీ-2 పీహెచ్‌డీ-2025 ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 24 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించనున్నారు.

# సరస్వతి అంతర్వాహిని పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశీ, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతినది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్లను సమీక్షించేందుకు శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందించాలని శ్రీధర్ బాబు సూచించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, శానిటేషన్ పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి ప్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేశారు. స్నాన ఘట్టాలను ఆధునీకరించాలి. రోడ్ల పునర్నిర్మాణం, విస్తరించడం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన పనులను వేగం పూర్తి చేయాలి. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి సిద్ధం చేయాలి. ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా ఎక్కడ రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలి. పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుంది. దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవెన్యూ, టూరిజం, ట్రాన్స్‌కో, ఆర్టీసి అధికారులంతా కలిసి ఎక్కడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో పాలు పంచుకోవాలి. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన నూతన బస్ స్టేషన్‌ను నిర్మించాలి. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలి. వీటి కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. కొత్త జనరేటర్ సెట్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలి. ఫిబ్రవరి 7 నుంచి 19 వరకు నిర్వహించనున్న కుంభాభిషేకం పనులను కూడా ఎక్కడా లోపం లేకుండా చేపట్టాలి. సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషన్ రామకృష్ణారావు, ఎస్. ఈ, దుర్గాప్రసాద్, టూరిజం ఎండి ప్రకాశ్, ట్రాన్స్‌కో ఎస్ఈ మల్సూర్ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్‌టిసి డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా కాళేశ్వరం ముక్తీశ్వరాలయం వార్షిక క్యాలండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు. ఫోటోలో దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషన్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## భువనగిరిలో బిఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి

### ఫర్నిచర్ ధ్వంసం.. నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయింపు

### నిరసనకారులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



**భువనగిరి రూరల్, జనవరి 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి నేపథ్యంలో భువనగిరిలో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహించిన కాంగ్రెస్ శ్రేణులు జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంపై దాడిచేసి కెసిఆర్, కేటీఆర్ ఫోటోలతోపాటు కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. కెసిఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని నిరసనకారులను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడికి నిరసనగా బిఆర్ఎస్ నాయకులు పట్టణ కేంద్రంలోని రైతు బజార్ ముందు ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తీవ్ర ఉద్రిక్తమైన సంఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బిఆర్‌ఎస్ కార్యాలయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంపై దాడి చేసి కార్యా లయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన కాంగ్రెస్ శ్రేణులను కఠినంగా శిక్షించాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి భునగిరి ఎమ్మెల్యే కొమ్మ అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. డిసిపి స్థాయిలో రివ్యూ నిర్వహించుకుని శాంతిభద్రతలను కాపాడాలని పోలీసులను కోరారు. దాడులు ఇలానే కొనసాగితే చూస్తూ ఊరుకునేది లేదని, దాడికి ప్రతి దాడులు ఉంటాయని హెచ్చరించారు.

## కుంభమేళా వేళ సైబర్ నేరగాళ్ల కొత్త తరహా మోసాలు

### వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో హోటళ్ల బుకింగ్‌పై జాగ్రత్తగా ఉండాలి: పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** యుపిలోని ప్రయోగరాజ్‌లో జరగనున్న మహా కుంభమేళ పురస్కరించుకుని ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు కొ త్త ఎత్తుగడలను ఎంచుకున్నట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) గుర్తించింది. వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో హోటళ్లలో బుకింగ్‌లు చేస్తామని ప్రజలను నమ్మించే కొన్ని గోల్‌మాల్ సంస్థలను సైబర్ నేరగాళ్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించిన టిజిసిఎస్‌బి ఈ విషయంలో కుంభమేళాకు వెళ్లే అందరు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించింది. ఇందులో ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా క్షణాల వ్యవధిలో బ్యాంకు లోని నగదు ఖాళీ అవడం ఖాయమని టిజిసిఎస్‌బి అధికారులు పేర్కొన్నారు. కుంభ మేళకు వెళ్లేవారు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారిక వెబ్‌సైట్లనే వాడాలని, సోషల్ మీడియాలో వచ్చే వెబ్‌సైట్లను పట్టించుకోవద్దని, ఆకర్షణీయమైన ప్రకటనలతో కనిపించే వాటిని నమ్మవద్దని అధికారులు కోరారు. సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారు వెంటనే 1930కు ఫిర్యాదు చేస్తే చాలావరకు మేలు జరుగుతుందని వారు తెలిపారు. సైబర్ నేరగాళ్ల మోసాలబారిన పడకుండా వుండాలంటే నిరంతరం అప్రమత్తంగా వుండడమే మేలని టిజిసిఎస్‌బి అధికారులు తెలిపారు.



తెలుగు బుక్ ఆఫ్ రికార్డులను అందించిన దృశ్యం

## షేక్ దస్తగిరిబాషాకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో సత్కారం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కావలి ప్రాంతానికి చెందిన షేక్ దస్తగిరి భాషాకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డుతో సత్కరించే కార్యక్రమం శనివారం నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగింది. 75 సంవత్సరాల వయస్సులో కూడా ఐదు భాషలలో మిర్రర్ ఇమేజ్‌లో ప్రతిభ కనబర్చినందుకుగాను ఈ పురస్కారంతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర ఏసీపీ(క్రైమ్స్) కెఎం. కిరణ్‌కుమార్, అదనపు కలెక్టర్ ఇ.వెంకటాచారి, ఈస్‌జోన్ అదనపు డీసీపీ రామ్‌దాస్ తేజావత్ హాజరై షేక్ దస్తగిరి భాషాను సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహక సంస్థ అధినేత డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్, డాక్టర్ వి.శ్రీనాథాచారి, సంఘసేవకుడు దాసరి దయానంద్‌రెడ్డి, వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ పేరడీ గురుస్వామి,మెమోరీ ఛాంపియన్ డాక్టర కె.నరేందర్‌రెడ్డి, డాక్టర్ టి.వి.అశోక్‌కుమార్, డాక్టర్ సంఘిశెట్టి సత్యనారాయణ, డాక్టర్ చింతపట్ల సాయిబాబా, డాక్టర్ అక్షరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక దేశం, ఒకే ఎన్నికతో దేశంలో నియంత పాలన

### సెప్టెంబరు 21 నుంచి 24 వరకు జాతీయ మహాసభలు

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం ద్వారా దేశంలో నియంత పాలనను తీసుకువచ్చేందుకు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ప్రభుత్వం ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సంసిద్ధం కావాలని సీపీఐ శ్రేణులకు పిలుపు నిచ్చారు. హైదరాబాద్ బండ్లగూడలోని గిరి ప్రసాద్ భవన్‌లో శుక్రవారం సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో సీపీఐ శతాబ్ది వేడుకలు, జాతీయ మహాసభలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజా సమస్యలు, ఉద్యమాలు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్టు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ప్రకటించారు.

ఇటీవల దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచేందుకు బీజేపీ ధనబలంతో పాటు, ఇండియా కూటమి అనైక్యత కూడ తోడైందని అజీజ్ పాష తెలిపారు. దీంతో బీజేపీ విజయం సులభమైందన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతుల ఉద్యమం ఢిల్లీ వేదికగా నేటికీ కొనసాగుతోంద.., ఈ ఉద్యమానికీ సంఘీభావంగా రాష్ట్రంలో సైతం పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వర్తించాలని సూచించారు.

## బ్రిటిష్ సామ్రాజ్యానికి వెన్నులో వణుకు వడ్డె ఓబన్న

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

### ఘనంగా తొలితరం స్వాతంత్ర్య సమరయోధుని 218వ జయంత్యుత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 11, ప్రభాతవార్త :** బ్రిటిష్ సామ్రాజ్యానికి వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు వడ్డే ఓబన్న అన్న టీపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ బాల్యమిత్రుడు ఉయ్యాలవా నరసింహారెడ్డితో కలిసి వారిపై వీరోచిత పోరాటంచేసి చరిత్రపుటల్లో నిలిచిపోయిన తొలితరం భారత స్వాతంత్ర్య సమరయోధుడు, చిరస్మరణీయుడని కొని యాడారు.

తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తర గతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం ఉద యం రవీంద్రభారతి ప్రధాన మందిరం వైభవంగా జరిగిన భారతదేశ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేష్‌కుమార్‌గౌడ్ విశిష్ట అతిథులు సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితర నాయకులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించి మాట్లాడారు. తెల్లదొరపై సైన్యాధ్య క్షుడుగా అలుపెరగని పోరాటం చేసి 39 యేళ్ల యువప్రాయంలో వీరమరణం పొందారని జోహార్లు అర్పించారు.

బిసిలు కులాలను పక్కనపెట్టి ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, బిసిలకు మరెవ్వరూ సాటికాదని గుర్తుంచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే కేవలం రాహుల్‌గాంధీ చలవేనన్నారు. బిసిల పాత్ర ఎనలేనిది మరువలేదని స్పష్టం చేశారు. వడ్డెర కులస్తులు కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులతోనే సరిపెట్టుకోవద్దని, ఎమ్మెల్యేలుగా పోటీచేసి ఎన్నికయ్యేస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ బిసిలపై కపటప్రేమ చూపించిందని, వారు ఎదగకుండా గుదిబండగా నిలిచిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎల్లవేళలా బిసిల అభున్నతికి కట్టుబడి ఉందని భరోసానిచ్చారు. భవిష్యత్తులోనూ వడ్డెర కులానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. బిసిలంతా ఐక్యంగా ఉండి హక్కులను తమ హక్కులను కాపాడుకోవాలని సూచిస్తూ వడ్డె ఓబన్న దేశానికి చేసిన సేవలను మననం చేసుకొని ఘననివాళులర్పించారు. అనంతరం జాజుల శ్రీనివాస్‌గౌడ్, మిగతా అతిథులు ప్రసంగించారు.




సభలో ప్రసంగిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

భారత్‌జోడో యాత్రాసమయంలో ప్రజల ఆక్రందనలు అర్థంచేసుకుని కులగణన చేపట్టాలని ఆయన నిర్ణయించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో 95 శాతానికిపైగా కుల సర్వే పూర్త యిందని, ఆ రిపోర్టు ఆధారంగా బిసిలకు హక్కులు అడిగే ఆస్కారం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి

## ఇక బయోమెట్రిక్‌తోనే ఎస్సీ స్కాలర్‌షిప్‌లు

### ఎస్సీ సంక్షేమ శాఖ కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఇకపై పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు పొందాలంటే బయోమెట్రిక్ తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ సైతం ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 2024-25 విద్యాసంవత్సానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఈ పాస్ వెబ్‌సైట్ ద్వారా తొలుత ఆధార్‌కార్డులో, ఎస్సెస్సీ మెమోలో పేరు ఒకేలా ఉండేలా చూసుకోవాలి. లేకుంటే సరి చేసుకోవాల్సి ఉంటుందని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అలాగే ఈ పాస్‌లో నిర్ధారించుకున్న తదుపరి మీ సేవ కేంద్రాల్లో సదరు విద్యార్థులు బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పకుండా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ అథెంటికేషన్ పూర్తయ్యాక ఈ పాస్ వెబ్‌సైట్‌లో స్కాలర్‌షిప్ దరఖాస్తు రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేసుకోవాలని తెలిపింది.

విద్యాసంస్థల యాజమాన్యాలు తప్పకుండా డిజిటల్ కీని కొనుగోలు చేసుకుని, ఈపాస్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొంది. డిజిటల్ కీ ఆధారంగా కాలేజీ యాజమాన్యాలే ఆన్‌లైన్‌లో విద్యార్థుల అప్లికేషన్లను పరిశీలించి, స్కాలర్‌షిప్‌ల మంజూరుకు అధికారులకు పంపించాలని కొత్త మార్గదర్శకాల్లో వెల్లడించింది.

# ఆ కుటుంబాల్లో తీరని విషాదం

### కొండపోచమ్మ రిజర్వాయర్‌లో ఐదుగురు యువకుల గల్లంతుతో

### శోకసంద్రంగా మారిన హైదరాబాద్‌లోని ముషీరాబాద్, ఖైరతాబాద్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 11, ప్రభాతవార్త:** సరదాగా స్నేహితులందరూ కలసి ఈత కోసం సిద్దిపేట కొండపోచమ్మ రిజర్వాయర్‌కు వెళ్లటం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్‌కు చెందిన నర్సింగ్‌రావు జయశ్రీ దంపతులకు ధనుష్(20), లోహిత్(19) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ధనుష్ తండ్రికి ఫొటోగ్రఫీలో సహాయపడుతూ పనిచేస్తుండగా, లోహిత్ మీర్‌పేటలోని తీగల కృష్ణారెడ్డి కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవలు కావటంతో ముషీరాబాద్‌లోని మార్టినేట్ హైస్కూల్‌లో కలసి చదువుకున్న స్నేహితులతో కలసి విహారయాత్రకు వెళ్లాలని ప్లాన్ చేసుకుని, అందులో భాగంగా కొండపోచమ్మ రిజర్వాయర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

శనివారం ఉదయం 9గంటల ప్రాంతంలో వారి ఇంటికి బాల్య స్నేహితులైన బన్సీలాల్ పేటకు చెందిన దినేశ్వర్(17), ఖైరతాబాద్‌కు చెందిన జతిన్(17), అత్తాపూర్‌కు చెందిన సాహిల్(19), రాంనగర్‌కు చెందిన మురుగన్(20), ముషీరాబాద్‌కు చెందిన ఇబ్రహీం(20)లు వచ్చారు.

అందరూ ద్విచక్ర వాహనాలపై ఇంట్లో వారికి చెప్పి ఎంతో ఆనందంగా బయల్దేరి వెళ్లారు. స్నేహితులందరూ సరదాగా నీటిలో ఆడుతూ ఫొటోలు దిగుతూ ఉండగా ఒక్కసారిగా ఐదుగురు నీటిలో గల్లంతయ్యారు. ఇది గమనించిన వెంటనే ఇబ్రహీం, మురుగన్‌లు సురక్షితంగా బయటకు వచ్చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందటంతో నర్సింగ్‌రావు కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. సరదాగా స్నేహితులతో విహారయాత్రకు వెళ్లి మృత్యువాత పడటంతో ముషీరాబాద్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ఎమ్మెల్యే ముఠా గోపాల్ దిగ్భ్రాంతి**

యువకులు సరదాగా రిజర్వాయర్‌కు వెళ్లి ప్రమాదవ శాత్తు మృతి చెందటం పట్ల ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చిన్న వయసులో యువకులు మృతి చెందటం చాలా విచారకరమని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డు అందుకుంది. 3వ జాతీయ పవర్ జనరేషన్ వాటర్ మేనేజ్మెంట్ అవార్డ్స్-2025లో భాగంగా న్యూఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో అవార్డును ఎస్టీపీపీ డీజీఎం (ఈ అండ్ ఎం) డి. పంతులు అందుకున్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డ్ రావడంపై సంస్థ సింఎడి ఎన్ బలరాం హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేటు విద్యుత్ కేంద్రాల కంటే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

12-01pg10exHMNWJQEB.qxd:12-01pg10exHMNWJQEB.qxd 01/01/01 7:25 AM Page 1



# సెమీస్‌లోకి దూసుకెళ్లిన సాత్విక్, చిరాగ్ జోడీ



**ఢిల్లీ:** కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనే లక్ష్యం దిశగా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఒక అడుగు ముందుకు వేసింది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్-చిరాగ్ ద్వయం సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట 26-24, 21-15తో మలేషియాకు చెందిన యెసిన్ ఒంగ్-ఈ యి టియో జోడీపై గెలిచింది. 49 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారా ష్ట్ర ప్లేయర్ చిరాగ్ తొలి గేమ్‌లో నాలుగు గేమ్ పాయింట్లు కాపాడు కోవడం విశేషం. రెండో గేమ్‌నూ భారత్ జోడీకి గట్టి పోటీ లభించింది. ఒకదశలో సాత్విక్-చిరాగ్ 8-11తో వెనుకబడ్డారు. కానీ భారత జంట ఇదే స్కోరు వద్ద వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 12-11తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత స్కోరు 12-12తో సమమైంది. ఈ దశలో సాత్విక్-చిరాగ్ వరుసగా మూడు పాయింట్లు నెగ్గి 15-12తో ముందంజ వేశారు. అదే జోరులో గేమ్‌ను సొంతం చేసుకున్న సాత్విక్-చిరాగ్ వరుసగా రెండో ఏడాది ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరుకున్నారు.




# ప్రపంచ ఉత్తమ జావెలిన్‌గా నీరజ్

ఢిల్లీ: భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా 2024 సంవత్సరానికి గానూ ప్రపంచ ఉత్తమ జావెలిన్ త్రోయర్‌గా ఎంపికయ్యాడు. అమెరికాకు చెందిన ప్రముఖ మేగజైన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ ప్రకటించిన ర్యాంకింగ్స్ జాబితాలో నీరజ్‌కు అస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన 27 ఏళ్ల నీరజ్ ఈ అత్యుతన్నత పురస్కారానికి ఎంపిక కావడం విశేషం. 78 ఏళ్ల చరిత్ర కలిగిన ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ మేగజైన్ ప్రపంచ ఉత్తమ ప్లేయర్లకు పురష్కారానికి ఎంపిక చేస్తుంది. ఇక 2024లో డైమండ్ లీగ్‌లో ఒక్క విజయం కూడా సాధించని నీరజ్, దోహా, లుసానే, బ్రస్సెల్స్ ఈవెంట్లలో రెండోస్థానంలో నిలిచాడు. ఫిన్లాండ్‌లో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో నీరజ్ టైటిల్ సాధించాడు. రెండు సార్లు గ్రెనెడాకు చెందిన ప్రపంచ చాంపియన్ అండర్సన్ పీటర్స్‌తో పోటీపడి నీరజ్ ఈ జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గిన పీటర్స్, గత ఏడాది డైమండ్ లీగ్ మూడు ఈవెంట్లలో విజేతగా నిలిచాడు. 2023లోనూ నీరజ్ ఈ జాబితాలో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. అగ్రస్థానం కోసం నీరజ్ చోప్రా, పీటర్స్ మధ్య గట్టి పోటీ సాగింది. గత ఏడాది నీరజ్ డైమండ్ లీగ్ టైటిల్ నెగ్గకపోయినా 3-2తో పీటర్స్పైఆధిక్యంలో నిలిచాడు. ఒలింపిక్ చాంపియన్, పాకిస్తాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఐదోస్థానం దక్కిం చుకున్నాడు.



## మూడో వన్డేలో న్యూజిలాండ్ చిత్తు
### వైట్ వాష్ నుండి బయటపడిన శ్రీలంక

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 140 పరుగుల తేడాతో శ్రీలంక ఘన విజయం సాధించింది. అక్లాండ్ వేదికగా 2-0తో సిరీస్‌ను కైవసం చేస్తున్న న్యూజిలాండ్‌పై శనివారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో శ్రీలంక పగ తీర్చుకుంది. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ వైట్ వాష్ నుంచి లంక తప్పించు కుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 290 పరుగుల భారీ స్కోర్ సాధించింది. శ్రీలంక బ్యాటర్లలో నిస్సాంక (66) టాప్ స్కోరర్‌గా నిలవగా, కుశాల్ మెండిస్ (54), లియాంగే (53), కమిందు మెండిస్ (46) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ 4 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ శాంట్నర్ రెండు, నాథన్ స్మిత్, బ్రెస్వెల్ తలా వికెట్ సాధించారు. అనంతరం 291 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌ను లంక బౌలర్లు ఆదిలోనే దెబ్బకొట్టారు. అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ దాటికి న్యూజిలాండ్ కేవలం 22 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో మార్క్ చాప్మన్ న్యూజిలాండ్‌ను అదుకునే ప్రయత్నం చేశాడు. ఓ వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికీ, చాప్మన్ మాత్రం బౌండరీలు బాదుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. లంకేయులపై కౌంటర్ ఎటాక్ దిగిన చాప్మన్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో లక్ష్య చేధనలో బ్లాక్ క్యాప్స్ 150 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో చాప్మన్ (81 బంతు ల్లో 81 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫమయ్యారు. లంక బౌర్లలో అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ తలా 3 వికెట్లు సాధించారు. కాగా తొలి రెండు వన్డేల్లో విజయం సాధించిన న్యూజిలాండ్ సిరీస్‌ను 2-1 తేడాతో సొంతం చేసుకుంది.



# స్టార్‌లకు టెస్ట్

### రోహిత్, కోహ్లీకి లాస్ట్ ఛాన్స్.. షమీపై కొనసాగుతున్న సస్పెన్స్
### రిషబ్, రాహుల్ మధ్య రసవత్తర పోరు
### ఛాంపియన్స్ ట్రోఫీపై టీమిండియా సెలెక్టర్ల దృష్టి

**ఢిల్లీ:** అనూహ్య పరిణామాల నడుమ తీవ్ర వేదనను మిగిల్చిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న భారత క్రికెట్ జట్టు ఎదుట మరో కఠిన పరీక్ష ఎదురవుతోంది. త్వరలో పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగాల్సి ఉన్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం జట్టును ప్రకటించాల్సి ఉంది. అంతకంటే ముందే స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్‌తో పాటు, చాంపియన్స్ ట్రోఫీకీ నేడో రేపో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలనేది సెలక్టర్లు ఇప్పుడు ప్లేయర్లకు కఠిన పరీక్ష పెడుతున్నారు. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని కొనసాగించడం, వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ ఫిట్‌నెస్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరు, సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా వంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండేండ్ల క్రితం భారత్‌లో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదిరిపోయే ఫామ్‌తో ఆకట్టుకుని, గతేడాది టీ20 ప్రపంచకప్‌లోనూ రాణించిన భారత స్టార్ బ్యాటర్లు రోహిత్, కోహ్లి ఆ తర్వాత దారుణంగా విఫలమవుతున్నారు. ఇటీవల ముగిసిన ఆసీస్ సిరీస్ వారి వైఫల్యానికి పరాకాష్ట. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతూ సిడ్నీ టెస్టులో తనంత తానుగా తుది జట్టు నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి రోహిత్‌కు వచ్చింది. ఇందుకు కోహ్లి కూడా మినహాయింపు కాదు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించాలని డిమాండ్లు వెల్లువెత్తినా, బీసీసీఐ మాత్రం ఈ ఇద్దరికీ ఆఖరి అవకాశం ఇచ్చేందుకు మొగ్గుచూపినట్లు సమాచారం. వన్డే ఫార్మాట్‌లో ఈ ద్వయానికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా వారిపై చర్యలేమీ ఉండబోవని, ఈ ఇద్దరూ చాంపియన్స్ ట్రోఫీలో కొనసాగనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

ఇక సీనియర్ ఆటగాళ్లైన రాహుల్, షమీ, జడేజా, రిషభ్, అక్షర్‌లో ఎవరిని తుది జట్టులో ఆడిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వన్డే వరల్డ్ కప్‌లో రాహుల్, షమీ అంచనాలకు మించి రాణించారు. కానీ ఆ తర్వాత భారత్ ఆడిన ఆరు వన్డేలకూ షమీ దూరమయ్యాడు. ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అయినా ఆడతాడనుకుంటే మోకాలి వాపు తిరగబెట్టడంతో అతడు మళ్లీ ఎన్‌సీఏకు వెళ్లాడు. అయితే ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న అతడి ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షి స్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో షమీని ఆడించనున్నట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అంచనాలను అందుకోలేకపోయినా రాహుల్ మరీ చెత్త ప్రదర్శనలైతే నమోదు చేయలేదు. అయితే వికెట్ కీపర్ కోటాలో రాహుల్‌కు పంత్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మరోవైపు పంత్ కూడా గొప్పగా రాణించింది లేదు. బ్యాటర్ కోటాలో అయితే రాహుల్‌కు అవకాశం లేకపోయినప్పటికీ వికెట్ కీపర్ కోటాలో మాత్రం అతడు పోటీలో ఉన్నాడు. ఈ ఇద్దరిలో సెలెక్టర్ల మొగ్గు ఎవరి వైపు అన్నది త్వరలో తేలనుంది. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేలలో అంత గొప్పగా ఏం లేదు. అతడి స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు తలుపులు తెరుచుకున్నట్టే. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన నితీశ్‌కుమార్ వైపు సెలెక్టర్లు మొగ్గు చూపుతున్నట్టు బోర్డు వర్గాల సమాచారం.



### దక్షిణాఫ్రికా టీ20: ఉత్కంఠ పోరులో
## సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్స్

**ఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో డర్బన్ సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. కింగ్స్ మీడ్ వేదికగా ప్రిటోరియా క్యాపిటల్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రెండు పరుగుల తేడాతో డర్బన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డర్బన్ సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోర్ సాధించింది. డర్బన్ బ్యాటర్లలో కేన్ విలియమ్సన్ (40 బంతుల్లో 60 పరుగులు, 3 ఫోర్లు , 2 సిక్సు) టాప్ స్కోరర్గా నిలవగా, ఓపెనర్ బ్రైస్ పార్సన్స్ (28 బంతుల్లో 47), ఫినిషర్ వియాన్ మల్దర్ (19 బంతుల్లో 45 నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. విధ్వంసకర ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ మాత్రం తీవ్ర నిరాశపరిచాడు. క్లాసెన్ ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. ప్రిటోరియా బౌలర్లలో ముత్తుసామి 3 వికెట్లు పడగొట్టగా, లివింగ్‌స్టోన్ ఒక్క వికెట్ సాధించాడు. అనంతరం 210 పరుగుల భారీ లక్ష ్యంతో బరిలోకి దిగిన ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ఓపెనర్లు రెహ్మానుల్లా గుర్బాజ్, విల్ జాక్స్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 12 ఓవర్లలోనే 154 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. గుర్బాజ్ (43 బంతుల్లో 89 పరుగులు, 4 ఫోర్లు, 7 సిక్సు) తొలి వికెట్గా వెనుదిరిగాడు. ఆ తర్వాత సెటిల్ అయిన విల్ జాక్స్ (35 బంతుల్లో 64 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్సు) కూడా పెవిలియన్ చేరాడు. దీంతో మ్యాచ్ డర్బన్ వైపు మలుపు తిరిగ పరుగులకు పరిమితమైంది. డర్బన్ బౌలర్లలో నూర్ అహ్మద్, క్రిస్ వోక్స్ తలా 2 వికెట్లు పడగొట్టగా, మహరాజ్, నవీన్ ఉల్‌హాక్ చెరో వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌తోనే న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో అరంగేట్రం చేశాడు. కేన్ మామ డర్బన్ సూపర్ జెయింట్స్ తరపున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీతో మెరిశాడు. అయితే ఈ కివీ స్టార్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. రూ. 2 కోట్ల కనీస ధరతో వచ్చిన విలియమ్స్‌ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేసేందుకు ఆసక్తిచూపకపోవడం విశేషం.

# బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ఇదే..

**న్యూఢిల్లీ, జనవరి 11:** కొత్త సంవత్సరం మొదటి నెల అంటే జనవరి నుండి రోజులు వేగంగా గడుస్తున్నాయి. దీంతో పాటు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న దేశ బడ్జెట్‌పై కూడా ఉత్కంఠ పెరుగుతోంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్లో ఏం ప్రతి పాద నలు ఉంచారో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు. అయితే ఈసారి ఆదాయపు పన్నులో మినహాయింపు ఉంటుందా, ద్రవ్యో ల్బణం తగ్గింపు దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఇవి ఎక్కువగా చర్చించబడుతున్న కొన్ని ప్రశ్నలు. ఇలా సంప్ర దాయంగా మారింది ప్రతి సంవత్సరం దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు ప్రభుత్వం ఆర్థిక సర్వేను పార్ల మెంట్‌లో ప్రవేశపెడుతుంది. దేశంలో ఆర్థిక సర్వే మొదటిసారిగా 1950-51లో ప్రవేశపెట్టారు, అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ సంప్రదాయం కొనసాకుతూనే ఉంది. ఆర్థిక సర్వే అంటే ఏమిటి, అది ఎందుకు ముఖ్యం అంటే, మీరు ఈ ఆర్థిక సర్వేను ప్రభుత్వ నివేదికగా పరిగణిం చవచ్చు. ఇందులో గత ఆర్థిక సంవత్సరం పనితీరును సమీక్షి ంచడంతో పాటు, భవిష్యత్తులో వృద్ధి అవకాశాలపై అధికారిక రివ్యూ ఇస్తుంది. దీని ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ తాజా స్థితి గురించి ప్రభుత్వం చెబు తుంది. ఆర్థికసర్వేలో ఏరంగం నుంచి ఎంత ఆదాయం వచ్చిందో, సవాళ్లు ఏంటో తెలుపుతుంది. ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగించే అంశాలు ఏమిటి ఇంకా వాటిని ఎలా తొలగించవచ్చు, ఆర్థిక వ్యవస్థ పూర్తి వేగంతోనడవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈసర్వే హైలైట్ చేస్తుంది. ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ప్రధాన ఆధారం అని కూడా అంటా రు. సామాన్యుల దృష్టినుంచి మాట్లా డితే, ఆర్థికసర్వే అనేది ద్రవ్యోల్బణం ఇంకా నిరుద్యోగం వంటి ముఖ్యమైన గణాంకాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పెట్టుబడి, పొదుపు, ఖర్చుల గురించి కూడా మీకు ఒక ఆలోచన వస్తుంది. పెట్టుబడిదారులకు ఆసక్తి కలిగించే విషయం పెట్టుబడిదారుల దృష్టిలో ఈ సర్వే చాలా ప్రయోజనకరంగా ఉంది. ఏయే ప్రాంతాల్లో మంచి పెట్టుబడి అవకాశాలు ఉన్నాయో అర్థం చేసుకోవడానికి ఇది వారికి సహాయపడుతుంది.




వాణిజ్యం

## 18% పెరుగుతున్న ఆపిల్ సిఇఒ వేతనం

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రముఖ టెక్ కంపెనీ ఆపిల్ (టిమ్ కుక్) సీఈఓ టిమ్ కుక్ వార్షిక వేతనాన్ని 18 శాతం పెంచుతూ కంపెనీ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆయనకు 74.6 మిలియన్ డాలర్ల వేతనం ప్రకటించింది బ్లూంబర్గ్ తన నివేదికలో ఈఏడాది ఫిబ్రవరి 25న జరగబోయే కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు యాపిల్ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సమావేశంలో కుక్ జీతంతో సహా పలు ప్రతిపాదనలను వాటాదారుల ముందుంచనుంది. అక్కడ వాటాదారులకు ఓటింగ్ నిర్వహించి పెంపును అమలు చేయనున్నారు. 2024 సంవత్సరానికిగానూ టిమ్‌కుక్ వేతనం స్టాక్ అవార్డ్స్‌తో పాటు 74.6 మిలియన్ డాలర్లు (రూ.643 కోట్లు) అందించిన యాపిల్ నిర్ణయించింది. అంతకుముందు ఏడాదిలో 63.2 మిలియన్ డాలర్లు (రూ.544 కోట్లు)తో ఈ మొత్తం 18 శాతం ఎక్కువ. కుక్ మొత్తం జీతంలో 3 మిలియన్ డాలర్ల బేసిక్ పే, 58.1 మిలియన్ డాలర్ల స్టాక్ అవార్డులు, దాదాపు 13.5 మిలియన్ డాలర్ల అదనపు పరిహారం అందుకోనున్నారు. కుక్ వేతనం 2023 కంటే పెరిగినప్పటికీ 202లో అందుకున్న మొత్తం పరిహారంతో ఈసారి చాలా తక్కువ ఉద్యోగులు, వాటాదారుల వేతనాలకు సంబంధించి సంస్థగత వాటాదారుల నుంచి 2023లో యాపిలక్కు తీవ్ర ఒత్తిడి ఎదురైంది. దీనితో తన వేతనాన్ని తగ్గించాలని టిమ్కుక్ స్వయంగా కోరడంతో ఆ ఏడాదిలో వేతనాన్ని తగ్గించిన విషయం తెలిసిందే.



## బడ్జెట్‌లో మహిళలకు మరింత ప్రాధాన్యం !

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యం లోని ఎన్ డీఏ మూడోసారి కేంద్రంలో అధి కారం చేపట్టింది. ఇటీవల జరిగిన ఎన్నికలో ఆ కూటమి విజయం సాధించడానికి మహిళా ఓట్లు ఎంతో కీలకంగా మారాయి. మునుపటి బడ్జెట్లలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు అత్యధికంగా నిధులు కేటాయించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మహి ళల ఓట్లు గణనీయంగా పెరిగి, 2024లో ఎన్‌డీఏ విజయానికి పునాదిగా నిలిచాయి. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్‌లో కూడా మహిళలకు ప్రాధాన్యం ఇస్తారని భావిస్తున్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో పోల్చితే 18 మిలి యన్ల మంది మహిళలు ఓటింగ్ లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఆదాయ బదిలీ పథకాలు, అక్షరాస్యత కార్యక్రమాలు, ముద్ర యోజన రుణాలు, పారిశుధ్య కార్యక్రమాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఇంటి యాజమాన్యం వంటి మహిళా ప్రాధాన్య కార్యక్రమాల వల్ల ఎన్ డీఏ ప్రభుత్వంపై మహిళలకు నమ్మకం ఏర్పడింది.

## యుఎస్ కోర్టుకు ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రస్తుతం భారతదేశంలోని ఐటీ కంపెనీల వ్యాపారం తిరిగి గాడిన పడుతోంది. ఈ క్రమంలో టెక్ దిగ్గజాల మధ్య యుద్ధం కూడా జరుగుతోంది. టాప్ టెక్ కంపెనీలుగా ఉన్న ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ మధ్య ప్రస్తుతం మ్యాటర్ సీరియస్ అయ్యింది. అవును దేశంలోని రెండవ అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పై ఆరోపణలు చేస్తూ కౌంటర్ లా సూట్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ తన హెల్త్ కేర్ ఫ్లాట్ ఫారమ్ హెలిక్స్ లాంట్ ఆలస్యం కావటానికి రవికుమార్ కారణంగా పేర్కొంది. టెక్సాల్ లోని యూఎస్ ఫెడరల్ కోర్టులో ఈమేరకు జనవరి 9న కంపెనీ కేసు ఫైల్ చేసింది. ఇందులో రవి కుమార్ వ్యాపార రహస్యాలను కావాలనే దుర్వినియోగం చేశారని, సీనియర్ ఎగ్జిక్యూటివి స్థాయిలో ఉన్నప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా కీలక ప్రాజెక్టులను వాయిదా వేసినట్లు పేర్కొంది. ఇన్ఫోసిస్‌లో మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవి కుమార్.. ఇన్ఫోసిస్‌లో తన పదవీకాలంలో కాగ్నిజెంట్‌కు మారడానికి చర్చలు జరుపుతున్నప్పుడు హెల్త్ కేర్ ప్రాజెక్టుకు వనరులను నిలిపివేయడం ద్వారా హెలిక్స్ అభివృద్ధిని అడ్డుకున్నాడంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దీనివల్ల ప్రాజెక్టు దాదాపు 18 నెలలు ఆలస్యం అయిందని పేర్కొంది. ఇన్ఫోసిస్ హెలిక్స్ ప్రారంభాన్ని ఆపడానికి కాగ్నిజెంట్ పోటీ వ్యతిరేక పథకంలో ఇన్ఫోసిస్ హెలిక్స్‌కు బాధ్యత వహించే కీలక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నియమించుకున్నట్లు టెక్ దిగ్గజం తన దావాలో పేర్కొంది. వాస్తవానికి తాజా కౌటర్ ఆగస్టు 2022లో కాగ్నిజెంట్ తన ట్రైజెట్టో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌తో ముడిపడి ఉన్న వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ ఇన్ఫోసిస్‌పై దావా వేసిన తర్వాత వచ్చింది. అయితే ఈ ఆరోపణలను అప్పట్లో ఇన్ఫోసిస్ కంపెనీ ఖండించిన సంగతి తెలిసిందే. అలాగే కాగ్నిజెంట్ ప్రవర్తన హెల్త్‌కేర్ ఐటీ సేవల కొనుగోలుదారులకు ఎంపికలను పరిమితం చేయడం ద్వారా పోటీని అణచివేసిందని భారతీయ టెక్ దిగ్గజం వాదిస్తోంది. వాస్తవానికి కాగ్నిజెంట్ భారతీయ టెక్ కంపెనీల్లోని ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్ లను నియమించుకోవటం చాలా ఆరోపణలకు దారితీసిన సంగతి తెలిసిందే.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps